# నేను దేవిని కాను!

(దీపావళి ప్రత్యేక కానుక)

పి.వి.ఎస్
అచ్యుతవల్లి



నారాయణకి నలభై అయిదేళ్ళుంటాయి. వరండాలో ఈజీ చైర్‌లో జేరబడి అప్పుడే వరండామీదకి గిరాటు పెట్టబడ్డ ఆరోజు పేపరుతీసి చూస్తున్నాడు. మొదటి పేజీలో "రంగాపురం"లో పదేళ్ళ క్రితం వెలసి ఈ పది సంవత్సరాలుగా తన అపార మహిమవల్ల అనేకమంది భక్తుల దీర్ఘరోగాలనూ, మనఃక్లేశాలనూ, పోగొట్టి సకల జనుల కోరికలన్నీ తీరుస్తున్న "శ్రీదేవి" జన్మదినోత్సవాలు మూడు రోజులు అవిరామంగా జరుపబడుటకు శ్రీదేవీ నిలయం కమిటీవారు నిర్ణయించినట్లు వార్త ప్రచురింపబడింది. 'మహిషాసురమర్దని" విగ్రహంముందు చిన్న నాలుగుకాళ్ళ పీటమీద పద్మాసనంవేసుకుని అర్ధనిమీలితయై వున్న 'శ్రీదేవి' ఫొటోకూడా ప్రచురించారు.

"అమ్మా అమ్మా!' ఆ వార్త చదువుతూనే లోపలికి చూస్తూ. తల్లిని పిలిచాడు నారాయణ. శారదమ్మ బయటికి వచ్చింది. పొడుగ్గా బక్కగా వుంటుంది. కళ్ళజోడుపెట్టుకుంది, నెరిసిన జుట్టుని వదులుగా మెడమీదికి జారేలా ముడి వేసుకుంది.

"ఎందుకురా అబ్బాయి!"

"ఇది చూడమ్మా! ఈ పేపర్లో!" పేపరు అందించాడు. 'శ్రీదేవి' ఫోటో చూసింది సవిత.

"రంగాపురం! మన వూరేరా అబ్బాయ్! సంబరంతో ఆమె ముఖం విచ్చిన పూవులా అయ్యింది. తల్లి కళ్ళలో ఆనందపు తళుకు చూసేడు అందుకనేనమ్మా నీకు చూపించాను ఈ వార్త:"

"ఎప్పుడు వెలిసిందో ఈ దేవి! తప్పక మహిమ కలదయి వుంటుంది. అంటే దేవీ నవరాత్రులలో వెలసిన దేవికి ఆ దేవి అంశ వుండి తీరుతుందిరా అబ్బాయ్! శారదమ్మ అరవయి సంవత్సరాలు కష్టం కాయకష్టంచేసిన మనిషి కనుక అన్ని సంవత్సరాలున్నట్లు కనబడదు. నడివయస్సులో మనిషిలానే వుంటుంది.

"పదేళ్ళయిందిటమ్మా ఈ దేవి వెలసి! మనం ఆ ఊరు వదిలి ఇరవయి సంవత్సరాలు అయింది. మనకేం తెలుస్తుంది ఆ దేవి ఎవరో!" అన్నాడు నారాయణ.

"ఏమిటోరా నారాయణా: వున్న వూరూ కన్నతల్లి అన్నారు. జబ్బుజబ్బు అంటూ అన్ని వూళ్ళు తిరిగాము. చివరికి ఇక్కడ సెటిలయ్యాము. నా ప్రాణం అంతా అక్కడే కొట్టుకుంటోంది" అంది శారదమ్మ నిట్టూరుస్తూ.

"అల్లా అనకు అమ్మా! ఇక్కడ గాలి నీరు నీకు వంటికి సరిపోయేయి. ఎక్కడా నయంకాని నీ జబ్బు ఇక్కడ నయమయింది. గ్రాడ్యుయేషన్ అయి అయిదారేళ్ళు నిరుద్యోగిగావున్న నాకు ఇక్కడ ఫాక్టరీలో ఉద్యోగం దొరికింది. మన జీవనం ఏలోటూ లేకుండా జరిగిపోతోంది"

"ఎంతలోటు లేకుండా జరిగినా కన్నతల్లిని వున్నవూరిని మరువగలమురా అబ్బాయి! ఆ వూరిలో పుట్టి పెరిగాను, పెళ్ళి చేసుకుని సంసారం సాగించాను. అక్కడే! ఆరేళ్ళ [illegible] [illegible] ఆదరించి [illegible] అన్నంపెట్టినది ఆ నేలే! నిన్ను ఈపాటి మనిషిగా చేయగలిగిందంటే ఆ భూదేవి చలవ వల్లనే కదరా అబ్బాయి!" అంది శారదమ్మ. కళ్ళజోడు చీర చెంగుతో తుడిచి మళ్ళీ కళ్ళకు తగిలించుకుని ఆ శ్రీదేవి ఫొటోని తదేకంగా చూసింది.

"అయిదారు వందల గడపలకన్నా ఎక్కువలేవు. ఆ వూళ్ళో! చిన్న రామభజన మందిరమన్నా లేదు. అనుకునేవాళ్ళం నేనూ కోటీనూ. అన్నట్లు అమ్మా! కోటి ఆ వూళ్ళోనే సెటిలయ్యాడుట. వ్యవసాయం చూసుకుంటున్నాడుట. వాడికి వ్రాస్తాను. ఈ దేవి ఎక్కడ ఎప్పుడు వెలిసిందో డీటెయిల్స్ వ్రాయమంటాను."

"ఎవరికో వ్రాసి కనుక్కోవటమెందుకురా అబ్బాయ్! ఇరవయి సంవత్సరాలయి వూరుని వదులుకున్నాము. నాన్నగారి ధర్మమా అని అరఎకరామడిచెక్కా, రెండు పాడి గేదెలూ, ఓ ఇల్లు అమ్ముకున్నాము. పదిహేనేళ్లాయె నీకు పెళ్ళయి. [illegible] నలుసు కలుగకపోయింది. మనకోసమే ఈ వార్త పేపర్లో ప్రచురించారా అనిపిస్తోంది. కోడల్ని తీసుకుని వెళ్దాము. మన వూరు ఇంత పుణ్యక్షేత్రమయిందంటే! నాకు వళ్లు పులకరించిపోతోంది!"

"మనముండే రోజుల్లో గట్టిగా శనివారాలయినా పూజ చేసుకునే కుటుంబం ఒక్కటీ వుండేదికాదు, బ్రాహ్మణ కుటుంబం సావిత్రి వాళ్ళదే వుండేది. అదయినా వూరికి దూరంగా "చింతా"వారి తోటలో చిన్న తాటాకు ఇంట్లో వుండేవారు. వాళ్లు ఇంతంత పెద్ద ఎత్తుల్లో కోవెలలు నిర్వహించి పూజా పునస్కారాలూ చేయగల స్తోమత వాళ్ళకు ఎక్కడిది! నెలకి ఇరవయి రోజులు వండుకుందుకు ఏమీ వుండేదికాదు. వాళ్ళకి! "అప్పుడురా! పాపం. సావిత్రి ఆకలికి ఆగలేకపోయేది. ఎన్నిసార్లో మీ ఇంట్లో భోజనం పెట్టెయి శారదమ్మా! ఇవ్వాళ మా ఇంట్లో వంట వండలేదు అనేది."

"సావిత్రి మనం ఊరు వదలి వచ్చేప్పుడు మన సామాను వేసిన రెండెడ్ల బండి వెనకాతలే నడిచివచ్చింది. మండాడి సెలయేరు చివరివరకూ" అన్నాడు నారాయణ. అతని కళ్ళల్లో పన్నెండేళ్ళ పిల్లనవనవలాడుతూ పచ్చగా ఏపుగా పసిమిబంగారు




కొత్త
అనాసిన్
దీన్లో
బాధనివారణశక్తి
ఎక్కువగా ఉంది

కొత్త అనాసిన్‌లో, ప్రపంచమంతటా డాక్టర్లు ఎక్కువగా సిఫార్సు చేసే బాధ నివారణ ఔషధాలు మరింత ఎక్కువగా ఉన్నాయి.
తలనొప్పి, జలుబూ, పడిశెం, ఫ్లూ, నడుంనొప్పి, కండరాల నొప్పి, పంటి నొప్పి, పీరియడ్ల సమయంలో నొప్పి — దేనికైనా వెంటనే, ఎంతో బాగా పనిచేస్తుంది. కేవలం అనాసిన్‌పైనే విశ్వాసం ఉంచండి.
ఇప్పుడు సురక్షితమైన కొత్త ప్యాకింగ్‌లో దొరుకుతోంది




GM-1-82 TL

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పినివారించే ఔషధం

* ట్రేడ్ మార్క్ యొక్క లైసెన్సు పొందిన వాడకం దారులు:
జెఫ్రీ మేనర్సు & కం. లి.

ఛాయలో మెరిసిపోయే అపరంజి బొమ్మ కదలాడింది. అతను అప్పుడు పాతిక సంవత్సరాల యువకుడు."

"ఏమిటి ఉదయాన్నే కబుర్లకు దిగారు? ఇంక కాఫీ ఫలహారాలు అక్కర్లేదా?" అంటూ వచ్చింది శ్యామల. కొంచెం వళ్లుగావున్నా కలకల్లాడుతూ వుంటుంది. ముప్ఫయ్ అయిదేళ్లు వుంటాయి ఆమెకి.

"రండి లోపలికి ఫలహారం రెడీ అయ్యింది" అంది మళ్ళీ. తల్లి కొడుకూ లోపలికివచ్చి డైనింగ్ టేబుల్‌వద్ద కూర్చున్నారు. శ్యామల ఇడ్లీ ప్లేటు తల్లీ కొడుకులకి ఇచ్చి తను ఒక ప్లేటు తీసుకుని కూర్చుంది.

"ఏమిటి విశేషాలు?" అంది.

"మా వూరిలో ఒక దేవి వెలిసిందిట. ఆమె మహిమవల్ల ఎంతెంతటి రోగాలన్నా మటుమాయం అవుతున్నాయిట. ఎంతమందో పెద్దపెద్ద ఉద్యోగస్థులు ఆమెకు భక్తులైపోయారుట." అన్నాడు నారాయణ.

"మీకు తెలీదా!" అంది శ్యామల.

"మేము వున్నప్పుడు మా వూరిలో చిన్న శివాలయంకాని చివరికి రామభజన మందిరమన్నా వుండేదికాదు. పిల్లలమంతా కూడి పట్నానికి వెళ్ళి ఒక పెద్ద ఇత్తడి దీపపు సెమ్మె చందాలు వేసుకుని కొనుక్కొచ్చాము. శనివారాలు, ఏకాదశులు, కార్తీక మాఘ వైశాఖ పూర్ణిమలు వచ్చినప్పుడు వూరికి రావి చెట్టువద్ద వున్న రచ్చబండమీద ఆ సెమ్మెను పెట్టుకుని రాత్రి పది పదకొండు గంటలవరకూ దానిచుట్టూ తిరుగుతూ పాడుకునే వారం. అదే మా భక్తి ప్రదర్శన ఆ రోజుల్లో"

"అయితే ఈ దేవి ఎవరో మీకు తెలిదన్నమాట." అంది శ్యామల.

"మేము వూరు వదలి ఇరవయి సంవత్సరాలు అవుతోంది. దేవి వెలసి పది సంవత్సరాలే అయ్యింది. మాకెల్లా తెలుస్తుంది ఆమె ఎవరో." అన్నాడు నారాయణ.

"అందుకనే ఒక్కసారి వెళ్దామంటున్నానే. అమ్మాయి నీకూ స్కూల్‌కి దసరా శలవలు ఇచ్చేసారుకదా. చూసి దర్శనం చేసుకుని వచ్చేద్దాము. ఏమో, ఏ పుట్టలో ఏపాము వుందో. ఎవరికి తెలుసు. మందాకినీ నీరు మళ్ళీ ఇరవయి సంవత్సరాలకి నాకు త్రాగే ప్రాప్తివుంది కాబోలు." అంది శారదమ్మ.

శ్యామల ఫలహారం చేయటం పూర్తిచేసింది. చేయి కడుక్కుని కాఫీ పాట్‌లోని కాఫీని కప్పుల్లోకి వంచి తల్లికీ కొడుక్కీ ఇచ్చి తానొక కాఫీ కప్పు తీసికుని కాఫీ సిప్ చేస్తూ.

"అంతా మీ చాదస్తం అత్తయ్యా. ఇదివరకు ఎన్ని వ్రతాలు పూజలు చేయించారు, ఎన్ని ఉపవాసాలు చేసాను. నా

నమ్మకం లేదత్తయ్యా. వీళ్ల మహిమలు కలిగున్నారు అనీ మన కోరికలు తీరుస్తారు అనుకోవటం మన బలహీనత. కూటి కోసం కోటి వేషాలు. ఇదికూడా అల్లాంటిదే అయ్యుంటుంది"

"రామరామ. ఊరుకోవూరుకో. పెడవాదం మాట్లాడకు. నీతో వచ్చిన చిక్కే ఇది. మనసు పెట్టుకుని పూజలు చేయవు. చదువుకొని ఉద్యోగాలు చేస్తోన్నంత మాత్రాన్న మన హిందూ ధర్మం అంతా అబద్ధమైపోతుందా? ఎదురింటి డాక్టరమ్మగారు చూడు- ఎంత నిష్ఠగా సత్యనారాయణ వ్రతం చేస్తుందో." అంది శారదమ్మ.

"డాక్టర్లకి భక్తి వున్నా లేకపోయినా బిల్లులు ఇవ్వని పేషెంట్లు ఏకాస్తయినా కానుకలు చదివించకపోయరా అని సత్యనారాయణ వ్రతాలు చేస్తారుట. మా అన్నయ్య చెప్పాడు. అతని బావమరిది డాక్టరే కదా. సంవత్సరానికి రెండుసార్లు తొలి ఏకాదశీ, వైకుంఠ ఏకాదశీ రోజున సత్యనారాయణ వ్రతాలుచేసి తెలుసున్న వాళ్ళనీ తెలియని వాళ్ళనీకూడా పిలిచి భోజనాలు పెట్టుతారట."

"చాలుచాల్లే. అంతన ఒకడు, చెప్పేవి నాస్తిక కబుర్లు. పిల్లలికి కాస్త జలుబుచేస్తే చాలు, తిరుపతి వెళ్ళి గుండు కొట్టించి తీసుకువస్తాడు. భార్య మంగళవారం ఆంజనేయస్వామికీ, లక్ష్మీవారం సత్యసాయిబాబాకీ, శనివారం ఏడుకొండలవాడికి ముడుపులు కడుతూవుంటుంది. కుక్కతోక పట్టుకుని గోదావరి ఈదినట్లు మీ అన్నయ్య మాట పట్టించుకుంటే అయినట్లే. ఏమిరా అబ్బాయ్ నీవు సెలవు చీటీవ్రాసి పడెయ్యరా." అంది శారదమ్మ.

"నేనుకూడా ఎందుకమ్మ. మీరిద్దరూ వెళ్ళిరండి. రానూ పోనూ రైలు ఖర్చులే రెండుమూడువందలు అయిపోతాయి."

అల్లాంటి పవిత్ర స్థలానికి దంపతులిద్దరూ వెళ్లాలిరా. ఇంక నేనంటావా- పుట్టి పెరిగి కాపరంచేసిన వూరు. ఈ అవసానకాలంలో ఆఖరుసారిగా చూసుకుంటాను. మళ్ళీ మా తల్లి మందాకినీ ఏరు నీళ్లు కడుపునిండా త్రాగుతాను. మనమెంత పుణ్యం చేసుకున్నామో-ఆ దేవి వెలసిన వూరిలో పుట్టి పెరిగాము, మన జన్మ చరితార్థమైంది. ఈ ఒక్కసారికీ ఖర్చుకి వెనుకాడకురా అబ్బాయ్. ఒక్కసారి వెళ్ళి అందర్నీ చూసివద్దాము. నామాట విను" అంది శారదమ్మ ఆమె లోపలికి వెళ్ళగా చూసి భర్తతో.

"ఉదయాన్నే ఈ చదువంతా ఎక్కడిదంటే వచ్చిందండీ ఇంక ప్రయాణం అయిందాకా ఊదరకొడతారు మీ అమ్మ. ఒకవంక నేను మూడువందల స్లిప్ టెస్టు పుస్తకాలు దిద్దాలి. మాకో టీచర్లు ఇద్దరు మెటర్నిటీ లీవులో వున్నారు. వాళ్ళ వర్కుకూడా నేనే చూడాల్సివస్తూంది" అంది శ్యామల.

టి.వి.యస్. మూర్తి




# ఆటిన

ఆల్ఫబెట్స్ నేర్చుకొనే కొత్తపద్ధతి

"ఏదో పెద్దావిడ, ఆవిడకు వదలివచ్చిన వూరు చూడాలని వుండివుంటుంది. ఈ వంక దొరికింది. మనసులోని మాట చెప్పింది."

"మనస్తోమత మటుకు చూడరా. మనకేం మడి మాన్యాలున్నాయిని పిల్లలకోసం పుత్ర కామేష్టి యాగాలు చేయటానికి? నేనా ఎలిమెంటరీ స్కూల్ టీచర్ని, బతకలేని బడిపంతులమ్మని! మీరా ఫాక్టరీ వర్కర్స్! ఇంక మనసంసారానికి బండెడు పిల్లలు ఒక్కటే తక్కువా? నిజం ఆలోచిస్తే మనం ఇంత సౌకర్యంగా జీవిస్తున్నామంటే పిల్లలు లేకుండా వున్నందువల్లే! మనకే నలుగురు పిల్లలుంటే మీ అమ్మగారిని మందులు, టానిక్కులు, పళ్ళు ఫలాలతో ఇన్ని రోజులు భరించగలమా చెప్పండి!" అంది శ్యామల.

"నువ్వు చెప్పినది భరించలేని కఠినసత్యం! శ్యామా! ఆర్థిక వేసులుబాటు కోసం సంతానం వద్దనుకుంటాము! గంజికడుగు పోసి పెంచుకుంటాము. మన సౌకర్యాలు, మనం ఇద్దరం కలిసి ఈ లోకంలోకి తీసుకువచ్చిన ఒక బుల్లిప్రాణికోసం వదులు కొవటంలో ఎంత ఆనందం తృప్తి వుంటాయో నీకేం తెలుసు!" అన్నాడు. నారాయణ-

"మీకంత సంతానం మీద మమకారం వుంటే మరు ఇంకొక త్రోవ తొక్కలేక పోయేరా! నాకీ ఉపవాసాలూ పూజలూ తప్పేవి! పాపం!" అంది శ్యామల నవ్వుతూ..

"శ్యామా! సంతానం కోసం ఒకర్ని, సంసారం కోసం ఒకర్ని ధనం కోసం ఒకర్నికట్టుకుని పోషించ గలిగే వాడిది. వుంటే నీవల్లే సంతానం వుండాలి. లేకపోతేలేదు. అమ్మ మనస్సు కష్టపడటం నేను సహించలేను. కనీసం ఆమె తృప్తి కోసం అయినా నీవు ఈ ప్రయాణంచేయాలి, తప్పదు శ్యామా!"




""మనసులో మీకు ఆవూరికి పరుగెట్టాలని గొంతులాకు వుండి వుంటుంది. అమ్మగారిని అడ్డు వేసుకుంటున్నారు. నాకేం సైంం వేస్తు అనిపించుతోంది."

"నీకు మటుకు నీ అత్త వారి వూరు ఎల్లావుండేదో చూడా అని లేదా! చెప్పు!" అంది శారదమ్మ వస్తూనే.

"మనకేంవుంది అక్కడ! ఇల్లా వాకిలా! పొలమా పుట్రా! పోనీ బంధుబలగమన్నా వున్నారా! దేనికి మనం అంపు దుంపలు చేసుకుని వెళ్లాలి చెప్పండి! బాదస్తం కాకపోతే! మీరిద్దరూ పట్టుబడితే నేను ప్రయాణం చేస్తాను లెండి! ఇన్ని రోజులు ఇన్ని సంవత్సరాలు గడిచాక దేనికని ఆ వూరు వెళ్లడం!" అంది శ్యామ.

ఫ్లాష్‌బ్యాక్ - 2

నారాయణ పెరట్లో గాలివానకు పడి పోయిన అరటి చెట్లని నిలబెట్టున్నాడు. అప్పుడే వానవెలిసింది. శారదమ్మ ఖంగు ఖంగులుమని దగ్గుకుంటూ పెరట్లో ఇంకొక వెంపు గేదె కా కి బంధాలు వేస్తోంది. చిట్టూతవుడు కలిసివున్న బాల్చీని మోయ మోయలేక ఈడుస్తూ పన్నెండేళ్ల అమ్మాయి గేదె వద్దకు తీసు వచ్చింది. గేదె ఆ పిల్లని చూసి కొమ్ము విసిరింది. భయంతో ఆ పిల్ల వెనక్కి తగ్గినడవ బోయి కాలు బెణికి "అమ్మా" అంటూ పడి పోయింది.

"ఒరే నారాయణా! ఆ పిల్లని లేవదీయరా! నేను గుల్లో చేయి పెట్టానూ!" అని కేకవేసింది శారదమ్మ. నారాయణ చేతిలో పని ఆపి ఆపిల్లకేసి వచ్చేడు. అప్పటికే ఆ పిల్ల కుంటూకుంటూ బావి గట్టుమీదకు వెళ్లి నూతిలో చేద వేసింది. కట్టుకున్న పరికిణీ జాకెట్టూ పాత చీర గుడ్డవోణీ, మెడలో తాడుకి వెండి ఆంజనేయ బిళ్లా, నుదుట గుండ్రని పావలా కాసంత అగరు బొట్టూ. కళ్లకి చింతాకంత వెడల్పు కాటుకా, శరీరమూ! ఇదంతా పరిశీలనగా చూస్తూనే, ఆమె వేసిన చేదని పైకి తీసాడు. ఆ పిల్ల మాట్లాడ కుండా మొచేతికీ మొకాలికీ అంటిన బురదని కడుగు కుంటోంది. పరికిణీ కాలి పిక్కలకి పైన తీసినప్పుడు ఆ పిక్కలు అరటి దూటలకు మల్లె కన్పించాయి నారాయణ కళ్లకి. అప్రయత్నంగా అతను ఆపిల్ల మోకాలికి అంటిన మట్టిని నీటితో కడిగాడు. ఆపిల్లకళ్లు పెద్దవిచేసి చూసింది. చెంపకు చారెడు కళ్లూ! ఆ పిల్లవి!

''ఎందుకల్లా గుడ్లురుముతావు?" అన్నాడు.

''నేనా?'' అంది. ఆశ్చర్యంగా.

"అవును నువ్వే, పోనీ కదా అని కాలుకడిగాను, గుడ్లురిమి టకరిస్తావు ఏమిటి?''

బలేవాడివే. ఎందుకనా కయ్యానికి కాలు దువ్వుతావు మళ్లీ పెద్ద చదువు చదివాడటనా పెద్ద గొప్ప."

"నా చదువు కాలి కెందుకు, పెద్ద కబుర్లు."

"నాకాలి జోలి నీ కెందుకు - పెద్దదయ వున్నట్టు"

"మట్టి అంటిందని కసిగాను పోనీ పాపం అనీ."

"నేను కడుగు కుంటున్నాను కదా- పాపం అని జాలి ఎందుకు?"

వీళ్ల వాదులాటలోనే శారదమ్మ పాలు పితికటం పూర్తి చేసింది. చిన్న వత్తు గ్లాసు నిండుకూ పాలు పోసి ఇస్తూ.

"రామ్మా. సావిత్రి" అంది-

"ఈ పాలు ఇంకి పట్టుకు పోతా శారదమ్మా. మా త్రిపుర కివ్వాలి జ్వరంగా వుంది?" అంది సావిత్రి

"అల్లాగా? మీ త్రిపురకి ఇంకా గ్లాసుపాలు ఇస్తాలే. ఇవి నువ్వు తాగెయ్యి."

"వద్దులే శారదమ్మ నాకు పాలు త్రాగినా కడుపు నిండదు. త్రిపుర అయితే చిన్నది. జ్వరంతోవుంది. దానికీ పాలు చాలు"

"పోనీ భోజనం చేసెయ్యి." అన్నాడు నారాయణ

"అల్లాగే చేస్తాను. పెట్టు శారదమ్మా- భోజనం పెట్టు" అంది సావిత్రి.

"అమ్మో." గుండెల మీద చేతులు వేసుకుంది శారదమ్మ

"ఆకలికి కులభేదాలు లేవు శారదమ్మా. అందరికీ ఒకే ఆకలి వేస్తుంది."

"వద్దులేమ్మా! బ్రాహ్మలకి భోజనం పెట్టి పాపం మూట కట్టుకోలేను. ఏ జన్మలో చేసుకున్న పాపమో ఈ జన్మలో తీసు కుంటున్నాను." అంది శారదమ్మ. ఆ పిల్ల పాలగ్లాసు తీసుకుని వెళ్లిపోయింది.


సాయంకాలం ఏమీ తోచలేదు నారాయణకు. కోటేశ్వ రావు ఇంటికేసి వెళ్లాడు. అతనికి కొత్తగా పెళ్లయింది. భార్యపేరు వెంకటమ్మ. ముద్దుగా ముద్ద బంతి పూవులా వుంటుంది.

"కోటీ, కోటీ." అంటూ వాకిట్లో నించుని పిలిచాడు.

"ఎవరదీ?" అంటూ బయటికి వచ్చింది. వెంకటమ్మ వెనకాల సావిత్రి కూడా వచ్చింది.

"నువ్వు ఇక్కడున్నావేమిటి" అన్నాడు. నారాయణ సావిత్రిని చూసి·

పిండొడియాలు పెడుతున్నాను. సాయంత్రమన్నాను. వచ్చింది." అంది వెంకటమ్మ. పట్టు అంచువున్న పరికిణీ, జార్జెట్ వోణీ, నడుముకు వడ్డాణం పై చేతులకి అరవంకీలు, మెడలో రాళ్ల అడ్డిగ, నెత్తి మీద నాగరం,. జడగంటలతో జడ.




## బార్

ముమ్మూర్తులా తెలుగింటిఆడపిల్ల సింగారంతో వుంటుంది. కోటేశ్వ రావు పొట్టిగా సన్నగా వుంటాడు.

"ఏమిట్రా ఇల్లావచ్చేవు?" అన్నాడు బయటనించి సైకిలు మీద వచ్చేడు ఎక్కడికో వెళ్లి.

"తోచటం లేదురా. అల్లా ఏటిగట్టుదాకా పోయివద్దామా. అన్నాడు నారాయణ.

"రావచ్చి కూర్చో. కాఫీ త్రాగి పోదాం. వెంకటా కాఫీ పెట్టు" అన్నాడు. కోటేశ్వరావు ఇద్దరూ వచ్చి హాలులో కూరు న్నారు. వేడి వేడి ఉప్మా ప్లేట్లతో వచ్చింది. సావిత్రి వెంకటమ్మ కాఫీగ్లాసులతో వచ్చింది.

"ఇప్పుడు మళ్లీ ఫలహారం ఎందుకు చేసావు చెల్లెమ్మా." అన్నాడు. నారాయణ వెంకటమ్మని చనువుగా చెల్లెమ్మ అని పిలుస్తాడు.

"సావిత్రి ఉదయం నుంచి మా ఇంటనే వుండి పోయింది ఒడియాలు పెడుతూనూ. తను ఏమీ తినలేదు కదా అని ఉప్మా చేయమన్నాను. ఆ అమ్మయే చేసింది. ఎల్లా వుంది ఉప్మా?" అంది వెంకటమ్మ.

"బోలెడునెయ్యి జీడి పప్పు వేయించావు, బాగుండక ఏం చేస్తుంది?" అన్నాడు కోటేశ్వరావు.

జీడి పప్పు వేయిక పోతే ఉప్మాకి రుచిరాదు అన్నయ్య గార్యూ." అంది. సావిత్రి

"కడుపు నిండా తినేయి. ఉదయంనించీ అభోజనం కాబోల్ను" అన్నాడు నారాయణ. కళ్లు పెద్దవి చేసి చూసింది. మర్నాడు ఉదయం గేదె దగ్గిర నారాయణ కూర్చున్నాడు. ఆ అమ్మాయి చిట్టు బాల్చి తేచ్చి గేదె దగ్గిర పెట్టింది. ఆ రోజు శారదమ్మకు ఉష్ణం వచ్చింది. లేవ లేదు. గొంతు వరకు శాలువా

తప్పుకుని పెరటి వెంపు వసారాలో పంచం మీద పడుక్కుంది. రెండుపాల చెంబుల నిండా పాలు ...తికి అరుగు మీద పెట్టాడు.

"అమ్మ సావిత్రి," అంది. శారదమ్మ మూలుగుతూ సత్తు గ్లాసు ఇంకో చిన్న ఇత్తడి చెంబు తీసుకువచ్చింది. "అమ్మ ఏవరి ఎవరికి ఇవ్వాలో తెలుగా?" అంది. శారదమ్మ తెలుసు న్నట్లు తలఊగించి పాల చెంబులు పట్టుకు వెళ్లింది.

"ఎక్కడకమ్మా పాలు ...న్ని పట్టుకు పోతోంది." అన్నాడు.

"నాలుగిళ్ల వాడుకలున్నాయి. ఇచ్చివస్తుంది పాపం ఈ పిల్లే. ఏదో చేతికి సాయంగా వుంటోంది. ఒకగ్లాసుడు పాలు ఇస్తాను. రెండు పూటలానూ ఆ పాల చుక్కల కోసం ఇల్లు పట్టుకుని ప్రాకులాడుతుంది."

"ఎవరి పిల్లమ్మా! నేను చిన్నప్పుడు మనూళ్లో చూసిన జ్ఞాపకం లేదు."

చింతావారి తోటలో చిన్న తాటాకు ఇల్లు వేసుకొని వుంటున్నారు. ఏదీ ఈ అమ్మాయికి మొన్ననే పదమూడో సంవత్సరం వచ్చింది. ఈ సంవత్సరమే వోణీలు వేసుకుంటోంది. నువ్వు నాలుగు సంవత్సరాల బట్టి వూళ్లో వుండటం లేదుకదా. అందుకని జ్ఞాపకం వుండి వుండదు" అంది. శారదమ్మ

"ఓహ్హో- శ్రీరామ దీక్షితులుగారి అమ్మయా? ఆయన ఆయ వారానికి రోజు పొరుగూరు వెళ్లుతారు ఏమిటి? మన వూళ్లో అడగ కూడదా?"

"అక్కడ బ్రహ్మణులు ఎక్కువ మంది వున్నారు. వాళ్ల ఇళ్లల్లు అడుగుతారు. మన వూళ్లో బ్రాహ్మణుయి లేరు కదా. అందుకని ఇక్కడ ఇళ్లమ్మట రారు."

"సీతారామాఖ్యాంనమః అనే దానికి కూడా కులాల అంతరాలువున్నాయా"

"ఎవరికులం వాళ్లు వదులుకోరు. తరతరాల సంప్రదాయం అది. ఇక్కడ ఇతర కులం వారిని దేహి అని చేయి చాచి అడగటం ఆయన మనస్సుకి కించిగా తోచి వుంటుంది,"

"అయినా మనవాళ్లు తలోక బస్తా ధాన్యమూ ఆ బ్రాహ్మణుడికి ఇస్తే తప్పేముంది. మన వూరిలో వుంటూ పొరుగూరికి యాయవారం వెళ్తున్నాడు అంటే మనవాళ్లందరికీ తలవంపులు కాదా?"

"నిజమే పాపం. కొడుకులిద్దరూ కూడా స్మార్తం నేర్చుకున్నారట. కాని ఈ రోజుల్లో పూజలూ వ్రతాలూ చేసి, బ్రాహ్మడుకింత సంభావన ముట్టచెప్పే దాత లేరే?"

"రేపే నేను కోటితో మాట్లాడుతాను" అన్నాడు.నారాయణ

"ఏమని"

"మనం వున్నవాళ్లం, ధాన్యం ఇంటికి వచ్చే రోజుల్లో అందరం తల ఒక బస్తా ధాన్యం గింజలు ఆయన కిమ్మని చేబ్తాను. వూరిలో ఒక తిధి వారానక్షత్రాలు చెప్పేందుకు ఆచార వ్యవహారాలు పెళ్లిళ్లు పేరంటాలు చేయించేందుకు ఒక బ్రాహ్మణ కుటుంబం వుండటం మంచిదీ."

"కరణం వెంకట్రామయ్యకు మామూలు ఇస్తున్నాం కదా మళ్లీ ఈ బాపనాయనకూ మామూ లివ్వాలంటే ఎట్లా అంటారేమో రా."

"కరణం వెంకట్రామయ్యకు తిధి వారాలు చెప్పటం రాదుకదా. అమావాస్యనాడు బుర్రగొరిగించుకుని మాఇంటి ముండ చెప్పింది అంటాడు. వూరిలో కొట్లాటలూ అవీ జరగకుండా చూసిందానికి కాని ఆయన మంచీ చెడ్డా ఏంచెబ్తున్నాడు?" అన్నాడు. నారాయణ సావిత్రి వాడుక ఇళ్లకు పాలు ఇచ్చి ఖాళీ చెంబులు తీసుకుని వచ్చింది.

"కాఫీ పెట్టేదా శారదమ్మా!" అంది ఆరిందలాగ.

"పెట్టుతల్లీ!" అంది శారదమ్మ.

"నీకు కాఫీపొడి పంచదార చూపించుతాను. వుండు." అన్నాడు నారాయణ. సావిత్రి నవ్వింది.

"నాకు తెలుసును" అంది వంటింటికి వెళ్లుతూ. వెనకాతలే వెళ్లాడు నారాయణ. మట్టిపొయ్యి వెలిగించి అల్యూమినియం గిన్నెతో నీళ్లు పడేసింది.

"ఉప్మా చేస్తావా? బాగా ఆకలేస్తోంది" అన్నాడు.

"నిజంగానా!" అంది.

"ఆకలికి అబద్ధం, నిజం వుంటాయా?"

"శారదమ్మని అడిగిరా చేయమంటే చేస్తాను"

"మా అమ్మ వయసులో పెద్దది. శారదమ్మ శారదమ్మ అంటూ బొడ్డుకోసి నువ్వే పేరు పెట్టినట్టు పిలుస్తావేమిటి! ఏమన్నా బంధుత్వం వరసలుపెట్టి పిలవాలికాని"

"ఏమిటో అలా అలవాటు అయిపోయింది నారాయణా. చిన్నప్పటినుంచి మా అమ్మ శారదమ్మని అది పట్టుకురా, ఇది పట్టుకురా అంటూ చెప్పి పంపేది. దానితో నాకూ శారదమ్మా శారదమ్మా అని పిలవటం అలవాటు అయిపోయింది. ఏమీ అనుకోకు నారాయణా!"

"చ అనుకునేందుకేముంది! సరదాకు అన్నాను. ఉప్మా చేయి. నిన్న బాగా చేశావు. ఇంకా ఇంకా తినాలనిపించింది. నువ్వే చేస్తావు కనుక నువ్వుకూడా తినొచ్చును ఫరవా లేదు"

"నాకు అలాంటి పట్టింపులేమీ లేవు నారాయణా! ఆకలేస్తే ఎవరేది పెడితే అది తినేస్తాను."

"మీ అమ్మగారు కేకలేయరా!"

"కూడుపెట్టి ప్రతిఘటించలేని కులం ఎందుకు అంటారు. ఈ పస్తుల వల్లే మా అమ్మగారికి రక్తహీనత వచ్చింది. కాళ్లు రెండూ పట్లు పట్టేస్తాయి మంచంలోంచి కదలలేదు. ఎలాగో లేవదీసి వింపోబెడితే కాస్త అటూ ఇటూ మసులుతుంది" అంది సావిత్రి. కాఫీ డికాక్షన్ తీసి కాఫీ కలిపింది. ఒక గ్లాసు నారాయణకిచ్చి, ఒకగ్లాసు శారదమ్మకిచ్చింది పట్టుకువెళ్ళి. శారదమ్మ మంచం పడుంగాలేచి కూర్చుంది. కాఫీ ఊదుకుని త్రాగుతూ "అమృతంలా వుందితల్లి ఏనాటి ఋణమో ఈనాడు ఇలాచేసి తీర్చుకుంటున్నావు. పిచ్చిపిల్లా నువ్వుకూడా త్రాగు. పాలుకొంచెం మీ చెల్లికి పట్టుకువెళ్లవుగాలే" అంది శారదమ్మ.

"నారాయణ ఉప్మా చేయించుకుంటున్నాడు," అంది సావిత్రి. "చేయిచల్లి ఇవాళ వంటచేసిపెట్టే ఓపిక లేదు. అది నా తింటారు చేయమ్మా" అంది.

"వంటచేసేదా శారదమ్మా" అంది సావిత్రి.

"చిన్నపిల్లవు నీవు నేమవుతుంది"

"మా ఇంట్లో నేనే చేస్తాను పనంతా. నాకు వంటచేయటం వచ్చును"

"వదులే ఉప్మాచేసి చాలు" అన్నాడు నారాయణ ఆ పిల్ల లోపలికి వెళ్లింది.

"అమ్మా సావిత్రి యెంత శుభ్రంగా చేస్తుందో చూడు అంత చిన్నపిల్ల అయినా ఎక్కడా ఏమీ తొణక్కుండా చేస్తుంది"

"అమ్మా పోనీ పాపం సావిత్రిని నేను పెళ్లాడేయనా మనకి చేయిసాయంగా వుంటుంది."


"ఛ ఛ తప్పు తప్పు పాపం - కళ్లుపోతాయి., అలాంటి తలంపు మనసులో పెట్టుకోకు" సావిత్రి ఉప్మా ప్లేటుతో వస్తూ నారాయణ మాట వింది. నారాయణ కొక ప్లేటు శారదామ్మకొకప్లేటు ఇచ్చింది.

"నువ్వూ తెచ్చుకోవమ్మా" అంది శారదమ్మ అభిమానంగా.

"వూఁ....." అంటూ లోపలికి వెళ్ళింది. ఉప్మా గిన్నె లోంచి తనూ ఒక చిన్న అరిటాకుముక్కలోకి కొంచెం ఉప్మా పెట్టుకుంది. అక్కడ్నే ఒక చిన్న పీటమీద కూర్చుని తింటూ వుంది. నారాయణ వచ్చాడు "ఇంకా వుందా ఉప్మా"

"వూ.... చాలా చేశాను" అంది సావిత్రి.

"కడుపునిండా తిను సావిత్రీ" అన్నాడు సావిత్రి నవ్వింది.



"నేనన్న మాట విన్నావా" అన్నాడు. కళ్ళు పెద్దవిచేసి చూసింది.

"అలా చూడకు భయమేస్తుంది.

"భయమెందుకు నారాయణా" అంది సావిత్రి.

"తెలిసీ తెలియక ఏదో వాగాను. నీవు అట్లా కోపంగా చూస్తే అది నాకు శాపం అవుతుంది. మా అమ్మకు అసలే వంట్లో బాగోలేదు." నారాయణకళ్లు నీటితో నిండాయి.

"ఛ ఛ అదేంలేదు నారాయణా. నా కళ్ళే అంత. నేను కోపంగా చూడలేదు. మనసులో బాధపడుతున్నావా-నిజంగానువ్వు చేసుకుంటానంటే నాకు.... నాకిష్టమే నారాయణా- నిన్ను పెళ్ళి చేసుకోవటం." అంది సావిత్రి.

"సావిత్రీ" అన్నాడు కళ్ళు తుడుచుకుని. ముతకచీరలో నుదుట నల్లని గుండ్రని బొట్టుతో వున్న ఆ పిల్ల నారాయణ హృదయ తంత్రుల్ని బలంగా మీటి అనురాగ గీతాన్ని ఆలపించింది. సావిత్రి చేతులు మెత్తగా తామర పూవుల్లా ఉన్నాయి. ఆ రెండు అరచేతులూ తన కళ్ళకు అదుకున్నాడు నారాయణ.

o o o o

"వందే వందారు మందార - మిందార నందకందలం - అమందా నంద సందోహ బంధురం సింధురాననం—

అంగం హరేపలక భూషణ మా శ్రయంతే
భృంగాంగ నేవముకుళా భరణం తమాలం
అంగీకృతాఖిల విభూతి రపాంగలీలా
మాంగళ్యదాస్తు. మను మంగళదేవతాయాః"

వూరికి చివరగా మందాకినీ సెలయేరు ఎప్పుడూ గలగలలాడుతూ ప్రవహిస్తూంటుంది. సెలయేరు గట్టు పొడుగుతా పెద్ద

పెద్ద మామిడి తోటలున్నాయి. ఒక్క మామిడితోటలే కాదు. జీడిమామిడి, సపోటా, కొబ్బరి, నారింజ, బత్తాయి మొదలైన ఫల వృక్షాలు కూడా ఉన్నాయి. టేకు, సరుగుడు మొదలయిన పొడుగాటి చెట్లుకూడా వున్నాయి. చింతావారి మామిడితోట అందరితోట కన్నా పెద్దది. అన్ని ఫల వృక్షాలూ ఉన్నాయి. చింతా వేంకట లక్ష్మీనృసింహనాయకుగారు పట్నంలో ఉంటారు, వారికి లెక్కలేనన్ని భూములూ, తోటలూ ఉన్నాయి, ఏనాడో వారి తాతలనాటి సంపద రంగాపురంలోని ఈ మామిడితోట. తోటలోని కాయ కసరు పూరువాళ్లు కొల్లగొట్టకుండా చూడటానికి తోటలోని మోటబావికి కొస్తదగ్గర చిన్న తాటాకు ఇల్లువేయించి శ్రీరామదీక్షితులవారికి వుండమన్నారు. పట్నంలో పెద్ద ఫ్యాక్టరీకి యజమాని నృసింహ రాయుడుగారు పిల్లలకి పెళ్ళిళ్లు పేరంటాళ్లు అయితే దీక్షితులవారికీ కబురంపుత ఉంటారు. శ్రీరామదీక్షితుల వారు లక్ష్మీదేవి పటంముందు కూర్చున్నారు. దీపారాధన వెలిగించారు. కనకధారా స్తవం ఉచ్చ స్వరంతో చదువుచున్నారు. ఆయనభార్య దేవులమ్మ స్నానంచేసి మడిబట్టలు కట్టుకుని కాస్త దూరంగా పీట వేసుకుని కూర్చుంది. పెద్దకొడుకు అవధానికి ఇరవయ్యి సంవత్సరాలుంటాయి. బక్కగా తెల్లగా ఉంటాడు, నుదుట విభూది పిండి కొట్టు ఉంటుంది. నడుంకు గావంచ చుట్టుకుంటాడు, రెండో కొడుకు శాస్త్రికి పదిహేడేళ్లుంటాయి. అతనూ బక్కగానే ఉంటాడు. తెల్లగా వుంటాడు, అతనూ పట్టుపంచె కట్టుకుంటాడు. తర్వాతది సావిత్రి ఆ పిల్ల తర్వాత బాల. పది సంవత్సరాలుంటాయి. తెల్లగా ముద్దుగా వుంటుంది. తోటలో రక రకాల పూలమొక్కలు వేస్తూ వుంటుంది. బాల ఆఖరి ఆడపిల్ల. త్రిపుర యేడేళ్ళది బక్కగ వున్నా కళకళలాడే ముఖం. తండ్రి లక్ష్మీదేవిపటంముందు కూర్చుని కనకధారా స్తవం చదువుతుంటే పిల్లలు తల్లీకూడా బాసినపట్టు వేసుకొని నిశ్శబ్దంగా కళ్లు మూసుకుని చేతులుజోడించి వింటూ వుంటారు. సూర్యోదయ సమయం. తోటకావల సెలయేరులోంచి అరుణారుణసూర్య బింబం శ్రీరామ దీక్షితులవారి శ్లోక పఠనానికి కొంచెం కొంచెంగా పైకి వస్తూ వుంటుంది.

శ్రుత్యై నమోస్తు శుభకర్మఫలప్రసూత్యై
రత్యై నమోస్తు రమణీయగుణార్ణవాయై
శక్త్యై నమోస్తు శతపత్రనికేతనాయై
పుష్ట్యై నమోస్తు పురుషోత్తమ వల్లభాయై
సువర్ణధారాస్తోత్రం యచ్ఛంకరాచార్య నిర్మితమ్.
త్రిసంధ్యం యః పఠేన్నిత్యం సకుబేర సమోభవేత్॥

అంటూ చేతులు జోడించి అగరు వత్తులు ఒక్కసారి లక్ష్మీదేవి పటంచుట్టూ తిప్పి అరటిపండు గుచ్చి పిల్లలవేపు చూశాడు.

"ఈ స్తోత్రం యెంత మధురంగా వుంటుంది నాన్నగారూ వింటూవుంటే" అన్నాడు అవధాని.

"లక్ష్మీదేవి స్తవమురా అబ్బాయి అది. అది చదువుతుంటేనే అకలి దారిద్ర్యం తెలియదు. సరసిజనయనే సరోజహస్తే ధవళ తమాంశుక గంధమాల్య శోభే భగవతి హరివల్లభే మనోజ్ఞే త్రిభువన భూతికరి ప్రసీదమహ్యమ్" శంకరాచార్యులవారు మన లాంటి పేద వాళ్లింటికి భిక్షకు వెళ్లినారుట. ఆ ఇల్లాలుకు ఒకటే చీర వున్నాదిట. శుక్రవారం ఇల్లు అలికి ముగ్గు పెట్టుకుని భర్త యాయవారానికి వెళితే చీర వుతికి ఆరవేసుకుని తలుపు వోరవాకిలిగా వేసుకుని కూర్చున్నదట. శంకర భగవత్పాదులవారు భవతి భిక్షాందేహి అన్నారుట. ఆ ఇల్లాలుకి ఇచ్చేందు ఏమీలేవు ఇంట్లో. కూరల బుట్టలో వొక్కటంటే వొక్కటి పెద్ద వుసిరి కాయవున్నదట, అది తలుపు సందులోంచి జోలెలో వేసినదిట. ఆయనకు ఆ అమ్మపరిస్థితి తెలిసినదట అక్కడనే ఆ గుమ్మం ముందు నిలబడి అలాగే గొంతువిప్పి-

వందే వందారు మందార మిందారానంద కందలం

కనకధారా స్తవం అంతా వుచ్చ స్వరంతో చదివారట. స్తవం అయేసరికి ఆమె ఇంటినిండా బంగారు వుసిరికాయలు వర్షించాయట. ఆయన రాకతో ఆకుటుంబానికి దారిద్ర్య బాధతప్పిందట." అన్నారు నాయన.

"మనం ఇన్నాళ్లుగా చదువుతున్నాం. మనకి దారిద్ర్య బాధ తప్పటం లేదేం నాన్నగారూ" అన్నాడు శాస్త్రి.

"దేనికయినా కాలం కలిసిరావాలినాయనా. కాలం కలిసివస్తే లక్ష్మీదేవి నడచివస్తుంది. భగదాజ్ఞననుసరించే సర్వ ప్రాణులూ తమతమ జీవధర్మాల్ని పాటిస్తున్నాయి" అన్నారు ఆయన.

"ఇవ్వాళ చిలకడి దుంపలు ఒక్కటే వున్నాయి ఇంటిలో అవే వుడకబెట్టాను నాన్నగారూ" అంది సావిత్రి.

"పరమేశ్వరార్పణం ఏదివుంటే అదేచాలున్నతల్లి" అన్నారు ఆయన. అవధానీ, శాస్త్రి తోటలలో మోటబావి వద్దకు వెళ్లారు. ఆ బావి చుట్టూ రక రకాల కూరగాయల పాదులు పెట్టారు. వాళ్లు వాటికి నీరుతోడి పోస్తారు. అన్నలు నీళ్లుతోడుతుంటే బాల తాటాకు బాల్చితో నీళ్ళు పట్టుకువెళ్ళి తనపూలమొక్కలకి పోస్తూ వుంటుంది."

"రేపు వచ్చేవారంలో మా నాయనగారి ఆబ్దీకంవుంది. ఎలా జరుపుతామో ఏమో" అన్నాడు దీక్షితులు.

"ఆ తల్లిదయ ఏలావుందో" అన్నదిదేవులమ్మ. త్రిపురకి ఆకలేస్తోందిబాగా.

"అక్కయ్యా.... అక్కయ్యా పాలు తేలేదా ఇంకా" అంది. "ఇంకా బయటకి వెళ్ళలేదునేను. తెస్తాను కొంచెం సేపు ఆగు." అంది సావిత్రి.

"అమ్మా సావిత్రీ...." అన్నారు దీక్షితులు.

"ఏమిటి నాన్నగారూ"

"మా అమ్మ సావిత్రి విస్తరి ముందు కూర్చున్నాక అమ్మా మాదాకవళం అని యెవరయినా కేక వేశారంటే ఆ విస్తరివట్టుకు వాడి జోలిలో పడేస తను మంచనీళ్ళ త్రాగి గుట్టుగా పడుకుండేది. ఆ సావిత్రమ్మ మనుమరాలువి ఈ ఇంటిలో పుట్టి పెరుగుతున్న దేవీమూర్తివి. మా ఆకలిబాధని చూస్తున్నావు. నీవు ఎల్లా పెరుగుతున్నావో, ఏమి తింటున్నావో అని నాకు బెంగగా వుంటుంది. కాని అశక్తుణ్ణి. నన్ను మనస్సులో నయినా అసహ్యంచుకోకు తల్లీ!" సావిత్రి దిగాలుగా చూసింది తండ్రి పెంపు - ఆ పిల్లకు తండ్రి ఆవేదన అర్థమైంది. ఇంట్లో పనులు చూసి మందాకినీ సెలయేరు వైపు వెళ్లింది. గలగలా జలజలా పారుతున్న ఏరుని చూసి తమ పేదరికాన్ని మర్చిపోయింది. "ఇంత చల్లని ఏరూ, ఇన్ని పచ్చని చెట్లూ ఇంత చక్కని ఆకాశం, వెన్నెలరాజూ, వెచ్చని సూరీడూ నేనెంత అదృష్టవంతురాలిని! నీలాలనింగిలో మెరిసే చుక్కల్నిచూస్తూ, మా మందాకినీ సెలయేటి నీటిని త్రాగి ఈ మెత్తని ఇసుకలో పవ్వళిస్తే. ఏరే అమ్మజోల ఎందుకూ? ఆకాశంలో తారకలే సంగీతాన్నిపాడతాయి. పచ్చనిచెట్ల ఒత్తయిన రెమ్మలు సున్నితంగా విసురుతాయి. శరీరం సేదతీరిపోయి బంగారు కలలుకనే కళ్లు అరమూతలు పడుతాయి. ముత్యాలపల్లకి లోని రాజకుమారుడు దిగివచ్చి నా చేయి పుచ్చుకుని మేఘాల దారిలో ప్రయాణించుతారు." ఆ భావం వచ్చేపాట హాయిగా తీయగా గొంతెత్తి స్వేచ్ఛగా పాడుతుంటోంది. చెట్లమీద పిట్టలన్నీ కిచకిచమంటూ ఆకాశంలో పల్లకీలు కొట్టున్నాయి. పాట పూర్తయ్యేసరికి చెట్లసందుల్లోంచి తెల్లటి షరాయీ లాల్చీ వేసుకున్న పొడుగాటి వ్యక్తిని చూసింది సావిత్రి. అదురుపాటుగా ఒక పెద్ద బండరాతివైపు వెళ్లి దాక్కుంది. "నాతోనా దాగుడు మూతలు సావిత్రీ?" నవ్వుతూ వచ్చేడు నారాయణ.

"నువ్వా ఇంకా ఎవ్వరో అనుకున్నాను. పూరివాళ్లలో ఎవ్వరో అనుకున్నాను" అంది. గుండెలమీద చేతులుంచుకుని బండ చాటునుంచి ఇవతలికి వచ్చింది.

"నేనంటే భయంలేదా సావిత్రి" అన్నాడు నారాయణ ఆ బండమీద కూర్చుంటూ.

"భయంలేదు. ఎవరన్నా భయంలేదు. పూరిలో అయితే. అంతా చనువయినవాళ్ళు. మన్నల్ని గౌరవంతో జాలితో చూస్తారు. కాని ఇలాంటి ఏకాంత ప్రదేశాల్లోమటుకు ఒంటరిగా మసలకూడదు".

"నిజమే నీవింకా చిన్నదానవు. పురుగుపుట్రా చేరుతూ వుంటాయి. దూరంగా ఆ ఏటిమలుపు వుందిచూడు. అక్కడ ఒక్కసారి చిరుతపులి నీళ్ళు త్రాగుతూంటె చూసేను."

"అమ్మో! నిజం. అయినా మనుష్యుల్లో మటుకు పురుగులూ, పులులూలేరా. నారాయణా? ఒక్కొప్పుడు మనుష్యుల కన్నా మృగాలే, పురుగులే జాలిగా ప్రవర్తిస్తాయి. ఆండ్రోకల్స్ అండ్ ది లైన్ కథ నీకు తెలుసుకదా."

"అబ్బో. నీకు చాలా విషయాలు తెలుసునే. సావిత్రీ, నీవెక్కడ చదివావు ఆ కథ."

"మునసబుగారి రాధాబాయివద్ద వున్నాయి పుస్తకాలు. ఆ అమ్మాయే నాకు ఇంగ్లీషు అక్షరాలు నేర్పింది. అవన్ని చదువుకుంటూ వుంటాను."

"నీకు చదువంటే అంత ఇష్టమా సావిత్రీ."

"నాకిష్టంకానిదేముంది నారాయణా. చదువుకోవటంఇష్టం. పాటలు పాడటం ఇష్టం. ఆటలు ఆడటం ఇష్టం, వంటపనిఇష్టం. ఇంటిపని ఇష్టం. తోటపని ఇష్టం. ఇలా ఇక్కడ హాయిగా కూర్చుని.... నీతో........" చప్పున తలవంచేసుకుంది.

"నాతో....," అన్నాడు నారాయణ. సావిత్రి మాట్లాడ లేదు.

"చెప్పు సావీ, నాతో...." అన్నాడు. ఆ పిల్లగడ్డం పట్టుకుని తనవైపు త్రిప్పుకున్నాడు ముఖాన్ని. కళ్లు పెద్దవి చేసి చూసింది.

"నువ్వల్లా చూసినా భయమేయటంలేదులే. చెప్పు. నాతో ఏమిటి."

"ఇలా కూర్చుని కబుర్లాడుకోవటం........"

"అంతేనా" అన్నాడు ఆ పిల్ల భుజాలు పుచ్చుకుని దగ్గరకు లాక్కుంటూ.

"అంతే," అంది లాల్చీకున్న బొత్తాము విప్పుతూ.

"సావిత్రి, నీ చేతులు ఎంత మృదువుగా పూలరేకుల్లా వున్నాయి. నీ చేతుల్ని కళ్ళకద్దుకోవాలనిపిస్తున్నది. నీ కళ్ళలోని దయా ప్రేమా నన్ను ఎక్కడికో ఎక్కడికో దూరతీరాలకు తీసుకుపోతున్నాయి. అక్కడంతా ఎంతో ప్రశాంతి. ఆకలిదప్పులు లేే మధురస్వప్నం. తెల్లవారితే కళ్లు విప్పిచూస్తే నా చుట్టూరా ఎన్నెన్నో సమస్యలు చుట్టుముట్టి ఊపిరి ఆడనియ్యవు. నిన్ను చూస్తుంటే నాకేదో పూరట. నా మనస్సెందుకో హాయిగా చల్లని నీటిఒడ్డున కూర్చుని తీరినట్లు తృప్తిగా వుంటుంది." అన్నాడు నారాయణ.

"నీకు సమస్యలా నారాయణా" అంది అతని మోకాళ్ల చుట్టూ చేతులువేస్తూ, అతని మొఖంలోకి సూటిగా చూసింది.



# డైవోర్స్

"సమస్యలు లేంది ఎవరికి సావిత్రి. అమ్మకు వంట్లో అనారోగ్యం. నాలుగు దేళ్ళవుస్తుంది డిగ్రీ తీసుకుని. ఉద్యోగం రాలేదు. ఉద్యోగంవంన అవూళ్లూ ఈవూళ్లూ తిరుగుతూ అమ్మ కష్టార్జితాన్ని ఊర్జితం చేసేను. అమ్మకు వరయిన వైద్యం జరగాలంటే గుంటూరుకాని కాకినాడకాని విశాఖపట్టణంకాని తీసుకు వెళ్లాలి. అమ్మలేకుండా నన్ను నేను ఊహించుకోలేను. వున్న అమ్మనయినా దక్కించుకోవటం ఎల్లాగాఅని నేను మధనపడుతున్నాను. నాన్నగారి వద్దుమురిపాలతో పెరిగే యోగ్యత నాకు లేనేలేదు." అన్నాడు ఆవేదనగా. సావిత్రి అతని మోకాళ్ళ మీద ముఖం ఆనించింది.

"నీకు ఇంత బెంగ వుంటుందని నేను అనుకోలేదు నారాయణా. నాకు తెలిసింది మనిషికి అన్నిబాధలకన్నా భయంకరమైనదీ తట్టుకోలేనిదీ, ఆకలిబాధ అనేది. ఇప్పుడు మా ఇంట్లో ఇద్దరన్నయ్యలు, ఇద్దరు చెల్లెళ్లు నేను అమ్మ. మా నాన్నగారు తెచ్చే యాయవారంతో గడుపుకోవాలి. అన్నయ్యలు అయిదో తరగతికన్నా ఎక్కువ చదువుకొందుకు అవకాశంలేక నాన్నవద్ద స్మార్తం నేర్చుకున్నారు. అది జీవనోపాధికి ఎందుకూ పనికి రావట్లేదు. ఎదుటివాళ్ల దయాధర్మము మీద ఆధారపడి మా కుటుంబం గడుపుకువస్తున్నాము. మొన్న మా అన్నయ్యలు కూలిపనేనా చేద్దామని నిన్నం బస్సుస్టాండ్ కి వెళ్లారట. ఎవరో ఒకాయన రెండు మూటలు ఇచ్చేడుట. బస్సుస్టాండులో వున్న కూలివాళ్లుచూసి-

"అబ్బా నాకారం బాపనోడివి నీవుకూడా మా కూలి పనులకే ఎగబడ్డావా? పోపో, ఇక్కడ మాకు నలగురు వాటాదార్లున్నారు. వాళ్ళకే తగ్గ కూలి రావడంలేదు. మీరుకూడా ఇక్కడకే తగలబడితే మేమెట్లా బతుక్కేది," అంటూ చేతిలోని మూటలు లాక్కుని తరిమేసారుట. మా అన్నయ్యలు చేసేదిలేక యాతోట యజమానులు చింతావారి ఇంటికి వెళ్లారుట. వాళ్ళ ఇంట్లో ఆరోజు సత్యనారాయణ వ్రతం చేసుకుంటున్నారుట. ముసుపు వాళ్ల ఇంట్లో వ్రతము మా నాన్నగారే దగ్గిరుండి చేయించేవారు ఇప్పుడు వాళ్ళ పెద్దబ్బాయి అమెరికానుంచి అదేదో మిషన్ తీసుకువచ్చేడుట. దాంట్లో వ్రతము చేయించే విధానము వ్రతకథ అన్నివున్నాయట. రేడియోలా దాంట్లోంచి అన్ని వినిపిస్తుంటె చింతావారి కొడుకులూ కోడళ్ళూ కూతుళ్ళూ అల్లుళ్ళూ వరసగ్గా కూర్చుని వ్రతం చేసేసుకుంటున్నారుట. మా అన్నయ్యలిద్దరికీ పిసరంత ప్రసాదము చేతిలో పెట్టి ఒక్కొక్క అరటిపండు తాములపాకు ఒక్కొక్క రూపాయి సంభావనఇచ్చి పంపేరుట. ముసుపు కంచెడు బియ్యము, గోలెడురకాల కూరగాయలు గోదుమ రవ్వ పంచదార జీడిపప్పు స్వయంపాకం ఇచ్చేవారు. సంవత్సరానికి అయిదారు ఏకాదశులు, సత్యనారాయణ వ్రతాలు చేసేవారు. ముసుపు మీ నాన్నగారికి వారంరోజులు ముందుగా కబురు చేసేవారు, పిల్లలం మేముకూడా వెళ్ళేవాళ్ళం. మాకుకూడా కొబ్బరిచిప్పలు అరటిపళ్ళు వండిన ప్రసాదము ఇచ్చేవారు. ఇప్పుడు వ్రతాలుకూడా వాళ్ళంతట వాళ్ళే చేసుకుంటున్నారు. మా నాన్నగారు ఎంతో బాధపడ్డారు. కొన్ని రోజులు పోతే తద్దినం మంత్రాలుకూడా వాళ్ళంతవాళ్ళే చేసుకుంటారు, స్మార్తమ్ ఆధారంగా బ్రతికే మాలాంటి పేద బ్రాహ్మణ కుటుంబం ఏంకావాలి. మాకు కూలినాలి దొరకదు. వేరే ఉపాధి దొరికే అవకాశమే లేదు. కూడుపెట్టి బ్రతికించని ఈ కులాలెందుకు నారాయణా కి" అంది సావిత్రి. సావిత్రి మాటలకు ముగ్ధుడై ఆమెకేసి చూస్తుండిపోయాడు నారాయణ. ఆకలి వయస్సుకు మించిన వివేకము నేర్పుతుంది. ఇంత చిన్నతనంలో ఆకుచాటు పిందెలాగ తల్లితండ్రుల ఆదరణతో ఎదగవలసిన జీవితాలు తమ బ్రతుకుతెరువేమిటి? అనే ఆలోచనలతో మధనపడవలసి రావటం ఎంత దురదృష్టకరము? తనకు తండ్రి లేకపోయినా తక్కువకులం అయినా తల్లి సంకోచపడకుండా గేదెల్ని పోషించి పాలు పిడకలు అమ్మి వున్న అర ఎకరం మడి చెక్కమీద వచ్చే గింజలనూ జాగ్రత్తగా వాడుకుంటూ తనని గ్రాడ్యుఏట్ చేసింది. ఈనాడు తనవద్ద ఎప్పటికీ ఎవ్వరూ తక్కురించలేనిదీ, ఏనాటికీ తరగనిదీ అయిన విద్యా ధనం వున్నది. ఉన్నత కులం అయివుండి తల్లితండ్రులుండీ సావిత్రి తనని గూర్చి తనవాళ్ళనిగూర్చి ఆలోచించాల్సిన అవసరం ఏర్పడింది. తోటి కులస్థులు వాళ్ళకెందుకు సాయంచేయరు. ఉన్న తమలాం

వారు నిమ్న కులాలవారిని అణగ ద్రొక్కారనే జనఘోష తాను సర్వత్రా వింటున్నాడు. మరి ఈ ఉన్నత వేదపాండితీ ప్రకర్ష గల కుటుంబాన్ని ఎవరు అణగ తొక్కుతున్నారు. ఇల్లాంటి ఆలోచనతో నారాయణకు సావిత్రిమీద ఎనలేని జాలి కలిగింది. ఈ పిల్లలకు తాను చేయగలిగిన సహాయం చేయాలి. అనుకున్నాడు.

"నీకు ఏది కావాల్సివచ్చినా నావద్ద సంకోచపడకు సావిత్రి. మా అమ్మనడిగి నీకేది కావాలంటె అది తీసుకో. పిచ్చిపిల్లా." అన్నాడు ప్రేమగా. సావిత్రి తలమీద చేయివేసి. "నారాయణా." అంటూ అతని ఒడిలో ముఖం దాచుకుంది సావిత్రి.

# 4

నారాయణకి ఎక్కడా ఉద్యోగము రావటం లేదు. కోటీశ్వర్రావు పుదయాన్నే వచ్చేడు.

"నేను స్వంత వ్యవసాయం మొదలు పెట్టున్నాను. నీవుకూడా ఎవరిదో ఒకరిది నాలుగెకరాల పల్లం తీసుకుని పూడ్చుకోకూడదురా. ఎన్నాళ్ళని ప్రన్నదికరగబెట్టుకుని తినగలం అన్నాడు కోటీశ్వర్రావు.

"నేను ఎనిమిదో తరగతిలో నే ఊడుపు పనులకి వెళ్ళటం మానేసాను. ఆ సంవత్సరం వానలకి నాకు టైఫాయిడ్ జ్వరం వచ్చేసింది. అప్పట్నించీ మట్టి పనులకి నేను పనికిరాను అని నిర్ధారించేసింది మా అమ్మ ఇంక ఇప్పుడు నేను వ్యవసాయం ఏమి చేయగలనురా." అన్నాడు నారాయణ.

"మనకి వ్యవసాయమే అచ్చివస్తుందిరా. వున్నదాంట్లో గడుపుకోగలిగితే వ్యవసాయమే సుఖమనిపిస్తోంది. అధికాహారోత్పత్తి మాట దేముడెరుగును ఎవరి కుటుంబావసరాలకి వాళ్లు కొన్నిరకాల పంటలు పండించుకోగలిగినా ఈ కరువు వుండకపోను. పూర్వంలా వస్తు మార్పిడి విధానమే వచ్చేస్తే ఈ ధరలు అదుపులో వుండునేమో"

"ఏం ధరలో ఏమోరా. అమ్మబోతే అడివి. కొనబోతే కొరివిలాగా ఎకరాకి పన్నెండువేల కన్నా ఎక్కువధర ఇవ్వమంటున్నాడు మునసబు. మాకు వున్న అర ఎకరాకు ఎనిమిదివేలు ఇప్పించమని బ్రతిమాలుతున్నాను అమ్మని కాకినాడకో విశాకకో తీసుకువెళ్లాలి. ఆరోగ్యం అస్సలు బాగులేదు. పాడి గేదెల్లు రెండింటిలోనూ ఒకటి చచ్చిపోయింది. రెండోదానికి నాళ్లు తగిలాయి.

ఈ ఎనిమిదివేలూ ఖర్చు అయ్యేలోపున నాకు ఉద్యోగం దొరకాలి. అమ్మకు జబ్బు నయంకావాలి. ఎల్లాగో నాకు అర్థం అవటంలేదు."

"మొన్న కాకినాడ తీసుకు వెళ్లావుకదా."

"ఒక్క కాకినాడ ఏమిటి? గుంటూరు, విశాకపట్నం కూటా తీసుకు వెళ్లాను. నెలేసి రోజులు వున్నాము. ఏం జబ్బు లేదని పంపేస్తున్నారు. వచ్చిన వారం పదిరోజులకి మళ్ళీ వ్యాధి తిరగబెట్టేస్తోంది. ఏరా అబ్బాయ్ అంటూ అమ్మ పిలిచే పిలుపు వినలేనివాడుగా నా బ్రతుకే వ్యర్థం అనుకుంటానురా కోటీ." అన్నాడు కన్నీళ్ళతో.

"అంత దీలా పడిపోకురా. వూరు మారిన వేళావిశేషం కూడా వుంటుంది. నువ్వు చదువుకు వెళ్ళి నాలుగు సంవత్సరాలు ఆమె ఒంటరితనంతో బాధపడింది. ఎంతో దిగులుతో రోజులు గడిపింది. దానివల్ల ఆమె ఆరోగ్యం పాడయిపోయింది. నువ్వు రాయవేలూరు తీసుకువెళ్లు. అక్కడ తప్పక నయమవుతుందని నేను అనుకుంటున్నాను. ఫైనల్‌గా ఇది ఒక్కటి ట్రైచేసి చూడు." అన్నాడు కోటి,

"వెళ్ళటం పెద్ద ప్రోబ్లెంకాదు. ఈ డబ్బు కరిగేలోపున ఆమె జబ్బు నయంకావాలి. నేను ఉద్యోగస్థుణ్ణి కావాలి."

"ఉద్యోగానికేంలేరా. ఆర్జన ముఖ్యమనుకుంటె రోజూ గడ్డి కోసుకునయినా రెండూమూడూ సంపాదించవచ్చును మిధ్యాడంబరాలని వదలగలగాలి అంతే." అన్నాడు కోటీశ్వర్రావు వెళ్ళటానికి లేస్తూ. సావిత్రి గబగబా పరుగెట్టుకొని వచ్చింది. "నారాయణా నారాయణా. మీఅమ్మ ముఖం తిరిగి పడిపోయింది. నువ్వు లోపలికి వెళ్లు. నేను డాక్టరుగారిని తీసుకుని వస్తాను." అంటూ మెరుపులా దూసుకుపోయింది.

"ఏది" అంటూ కోటీశ్వర్రావు కూడా లోపలికి వచ్చేడు. డాక్టరుగారు వచ్చేరు శారదమ్మను పరీక్షించి.

"ఈమె ఎక్కువ శ్రమ పడకూడదు. కంప్లీట్ బెడ్‌రెస్ట్ ఉండాలి. ఈమందులు వాడండి. పళ్లు గ్లూకోజ్ వీలయినంత ఎక్కువ తీసుకునేలా చూడండి." ప్రిస్క్రిప్షన్ వ్రాసి వెళ్లాడు. వొక న్యూరోబియా ఇంజక్షన్ ఇచ్చేడు. "ఇంట్లో మరో ఆడతోడు లేదు. నాకు బెడ్‌రెస్ట్ అంటే ఎల్లా కుదురుతుందిరా అబ్బాయ్. కప్పు కాఫీనీళ్ళు కాచిఇచ్చే వాళ్లులేరు. పెళ్లి చేసుకోరా అంటే ఉద్యోగం రానీయి అంటాడు. ఇల్లా రోగమువచ్చి మంచముమీద పడ్డాను. ఏమి చేయాలి చెప్పు కోటీ" అంటూ కళ్ళ వెంబడి నీళ్లు కార్చసాగింది శారదమ్మ. "దిగులు పడకు శారదమ్మ, నీకు ఏమి కావాలన్న నాతో చెప్పు నేను

చేయకపోతే అడుగు. నీ ఇంట్లో పిల్లనే అనుకో " అంది. అరిందాలా సావిత్రి.

అయినింటి బ్రాహ్మణ పిల్లవు. నిన్ను మాఇంట్లో అయిన పనికీ కానిపనికీ ఎల్లా వుపయోగించుకుంటాను తల్లీ. అవసరము ఉసికొల్పినా మనస్సు వెనక్కు తీస్తుందిగా తల్లీ-ఇప్పటికే ఎంతో సాయం చేస్తున్నావు ఇంకా ఋణభారం ఎందుకు తల్లీ." అంది శారదమ్మ.

"మనలో మనకా ఋణాలేమిటి శారదమ్మ. అవసరానికి మించిన దేముంటుంది. అవసరం ఎవరికయినా వస్తుంది. మీరు ఏ విధంగానయినా నా ఋణం తీర్చివేసుకోగలరు." అంది సావిత్రి.

"అమ్మా అనవసరం బెంగలు పెట్టుకుని మనస్సులో దిగులు పెంచుకోకు. నాకు ఏదో సౌకర్యము కలగుటంలేదని బాధపడకు. మగవాడిని చిన్నవాడిని ఏదో విధంగా నడుపుకోగలను. అయిదారు రోజులలో పొలం రిజిస్ట్రేషను అయిపోతుంది. విమ్మ రాయి వెల్లూరు తీసుకు వెళ్లతాను. అక్కడ తప్పక బాగవతుంది. నీకు సావిత్రి మనపిల్లే అనుకో. ఏమన్నా కావాలంటే చేసిపెడుతుంది. నువ్వు ఏమీ కించ పెట్టుకోకు" అన్నాడు తల్లి మంచంమీద కూర్చుని తల్లికి దుప్పటి కప్పుతూనూ.

"అయ్యో చూస్తూ చూస్తూ బ్రాహ్మణుల పిల్లనేమి బాధ పెడుతానురా. పదో ఇరవయ్యో ఇస్తామని చెప్పి చిన్న పనిపిల్లను పెట్టు అబ్బాయి " అంది శారదమ్మ.

"ఎవరయినా దొరికితే అల్లాగే పెడుతానమ్మా. కోటీశాస్త్రి మీఆవిడతో చెప్పు. ఈ నాలుగు రోజులూ ఇంటిలోవుండి నాలుగు పనులూ చూసిపెడితే ఋణమో పణమో ఇచ్చుకుంటాను" అన్నాడు.

"అల్లాగే మాఇంట్లో పనిచేసే అమ్మాయిని పంపుతాను. పని శుభ్రంగా వుంటుంది. ఓర్గ్గా చేస్తుంది ఏపని చెప్పినా" అన్నాడు కోటీ అతను వెళ్లేయేక సావిత్రి కాఫీ కలుపుకుని వచ్చి ఒక గ్లాసు శారదమ్మకిచ్చి ఒకటి నారాయణ కిచ్చింది.

"అ ఇచ్చే పదో ఇరవయ్యో నాకే ఇవ్వకూడదా శారదమ్మా మా ఇంట్లో పూట గడవటం కష్టంగావుంది. అయిదేళ్ల పిల్లప్పట్నుంచీ మీ ఇంట్లో మసలుతూ వున్నాను. మనమధ్య అరమరిక లేమిటి శారదమ్మా " అంది.

"చిన్నదానివి నిన్నెలా కష్టపెట్టను తల్లీ " అంది శారదమ్మ.

"మా ఇంటో పనిపాటలు చేసుకోనా? ఇక్కడ అలాగే చేస్తాను. నీకు ఒక ఆడపిల వుంటే చిన్నదాన్ని అంటూ కూర్చుంటుందా? ఇంటో తిరుగుతూ నాకు చేయిసాంగాగా వుండదా చెప్పు?" అంది సావిత్రి.

E



ఎక్స్‌పాట్

"పిచ్చి తలివమ్మా నీవు" అంది శారదమ్మ.

అప్పటినుంచి శారదమ్మ ఇంటిలో వంటపని, పైపనీ సావిత్రి చూస్తుంది. తెలవారి లేస్తూనే రావటం గేదెల దగ్గిర పేడ తీసి, కుప్పవేయటం చిట్టూ తవుడూ పెట్టి పాలు పితికేక వాడుక వాళ్ళకు పోసిరావటం. గేదెల దగ్గెర శుభ్రంగా తుడిచి పేడ కళ్లాపుచల్లి ముగ్గుపెట్టి సాంబ్రాణి ధూపం వేయటం, ఇంట్లో వంటా వార్పు చూడటం చేస్తోంది.

"వంట అయి అవ్వగానే నువ్వు భోజనంచెయ్యి సావిత్రి తర్వాత నేను తింటాను. మీకు అంటు ఎక్కువ " అన్నాడు.

"అల్లాగ ఎందుకులే మనిద్దరం కూర్చుని తినేద్దాము." అంది సావిత్రి.

"తప్పు సావిత్రి నేను నీకుపదార్థాలు మిగిలించకూడదు. మీరు అంటుచేస్తే మాకు పనికి వస్తుంది. మేము అంటు చేసినవి మీకు ఇయ్యకూడదు."

"మేమేమన్న దైవాంశ సంభూతులం అనుకుంటున్నావా మేమూ మీలాంటి మనుష్యులమే నారాయణా మాకు అల్లాంటి పట్టింపులేమీ లేవు. అందులో మీదగ్గర అస్సలు వుండదు."

"మీ దగ్గర అనటంలో ప్రత్యేకత ఏమిటి."

"నీకూ తెలియదు, నారాయణా నువ్వెప్పుడూ ఇంటిలో సరిగ్గా వుండవు. నేను చిన్నప్పట్నించీ మీఇంటిలో పాలుత్రాగి

పెరిగాను. ఎన్నిసార్లో ఆకలేస్తుందంటే శారదమ్మ పెరుగు అన్నం కలిపిపెట్టేది."

"నీకు పట్టింపు లేకపోతే మటుకు మేము కలిపేసు కుంటామా? ఎవరి ఆచార వ్యవహారాలు వాళ్లు పాటించటమే మంచిది " అన్నాడు నారాయణ

"ఇంకెవరికయినా చెప్పు నాకుమటుకు చెప్పకు." అంది సావిత్రి.

ఒకరోజు అందరి భోజనాలు అయినాయి. సావిత్రి వంటిల్లు కడిగివేసి శుభ్రంగా ముగ్గులు పెట్టింది.

"సావిత్రి నీవు భోజనం చేయవేం" అన్నాడు నారాయణ.

"ఇంట్లో బాల,త్రిపుర నిన్నటినించీ తినడానికేంలేక వాడి పోయేరు. నా అన్నం వాళ్లకి పట్టుకువెళ్లతాను." అంది దీనంగా....

"నువ్వు భోజనం చేసెయ్య సావిత్రి. వాళ్ళకు వేరేగా వండి క్యారేజిలో పెట్టి తీసుకువెళ్లు. లేకపోతే బియ్యం కూర గాయలు తీసుకువెళ్లు. మన ఇంటిలో నీకు అడ్డేమిటి సావిత్రి" అన్నాడు నారాయణా.

"బియ్యం కూరలు పట్టుకువెళ్లినా వండటానికి కట్టెలు లేవు నారాయణా" అంది.

"మీ తోటలో ఒక వారంపాటు తాటికమ్మలున్నాయి కదా: అవి వంటకు ఉపయోగించుకోండి."

"అవి మావికావు. తోట చివర ఒక కట్టవలా తాటిచెట్లు న్నాయి. ఆ కమ్మలన్ని గీయించి ఎండపెట్టి వుంచుతే చింతావారి రైతు బండికి కట్టుకువచ్చి అవి మోసుకువెళ్లతాడు."

"వాళ్లకెందుకవి."

"నీళ్లకాగు క్రిందకట.'

"మరి మీరు ఎలా వండుకుంటారు?"

"డబ్బులున్నప్పుడు కమ్మలు, కొబ్బరి డొక్కలు కొను క్కుంటాము. అవి లేనప్పుడు తోటలో చెట్లకున్న ఎండురెమ్మలు విరిచి ఎండుటాకులు పోగుచేసి వంట వండుకుంటాము. ఎండు టాకులుఅయితే వుండుండే ఆరి పోయి బూడిద ఇల్లంతా ఎగురుతు వుంటుంది. మా అన్నయ్యలకు చిరాకు. ఆకులతో వండటం కాస్తా తప్పదు."

"ఆ కమ్మలేనా మీకు ఇవ్వకూడదా. వాళ్లకు కట్టుకుపోయి నంత భాగ్యం వుంది. కమ్మ దగ్గర్నించీ దాచుకుంటారా."

"వున్నవాళ్లకే వున్నంత పిచ్చి. అని మామిడి పిందెల దగ్గర్నించీ పట్టుకుపోతాడు. బండితో బండెడు మామిడి కాయలు కోయించుకుని ఒక్క రెండుకాయలు ఇస్తారు దయగా. పప్పులో వేసుకొమ్మని. ఒక్క కొబ్బరికాయ ఇస్తారు దేముడికి కొట్టుకో మని. వుండటానికి జాగాఇచ్చేరు. అదే చాల్ను మాకు."

"మీరు వుండబట్టే కాయకు నీరూ నిలుస్తున్నాయి. మను ష్యులు తిరుగుతూండబట్టే ఎవరూ దొంగతనానికి రావటానికి సాహసించరు. కొంచెం ఏదో సాయంచేస్తే వాళ్ల మొఖాసాలకి తరుగురాదు కదా."

"తరుగు రాకపోయినా ఇవ్వబుద్ధి పుట్టదు కొంత మందికి. ఒకొక్కళ్ల ముఖారవిందం. ఏం చేస్తాం" అంది సావిత్రి. బియ్యం, నాలుగు అరటికాయలు, ఇంత మజ్జిగాపట్టుకువెళ్లింది. దేవులమ్మ చిన్న నులకమంచంలో మునగతీసుకునిపడుకొంది. బాల త్రిపురలు సావిత్రి రాగానే అక్కొచ్చింది, అక్కొచ్చింది. అంటూ ఎదురు వెళ్లారు. సావిత్రికి కళ్ళమ్మట నీళ్లూరాయి. ఆ చెల్లాయిల ఉత్సాహం చూసేసరికి వాళ్లెంతసేపట్నించీ ఆక లితో వున్నారో అర్థం అయింది. "వేగం వంట చేసేస్తాను" అంటూ పెరట్లో బావివద్దకు వెళ్లి చేదుడునీళ్లు తోడుకుని స్నానం చేసి, అన్నంవండి, అరటికాయలు కూరవండింది. అన్నయ్యలు ఇద్దరూ చెరివక చాపమీదా పడుక్కున్నారు. వాళ్లిద్దర్ని లేపి వేడి వేడి అన్నం పెట్టింది. నలుగురూ భోజనాలుచేసేక తల్లిని లేపింది. భోజనం చేయమ్మా అంటూ కూతురు అంటుంటే విభ్రమంగా చూసింది.

"అన్నం ఎక్కడిదే" అంది దేవులమ్మ.

"శారదమ్మ ఇంటి నుండి బియ్యం తెచ్చాను." అంది సావిత్రి తలవంచుకుని.

"రోజూ ఇస్తున్నారేమిటే. ఎందుకు ఇస్తున్నారు"తీవ్రంగా చూస్తూ అడిగింది.

"శారదమ్మకు వంట్లో బాగుండటం లేదు. డాక్టర్‌గారు మంచం కదలద్దన్నారుట. నాలుగడుగులు వేస్తే మనిషి ఎండుటా కులా రెపరెపలాడిపోతున్నది. అంచేతా.........."

"అంచేత?"

"కొంచెం సాయం చేస్తున్నాను."

"సాయం అంటే."

"వంటా అదీను......." దేవులమ్మ మౌనంగా వుండి పోయింది. ఆమె కళ్లమ్మట నీళ్లు అవిరళంగా ధారలుగా ప్రవహి స్తున్నాయి. ఒక్కగా బలహీనంగా వున్న ఆమెశరీరం ఆ దుఃఖపు ఉద్వేగానికి తట్టుకోలేకపోతుంది. రెండు చేతులతోనూ ముసుం కప్పుకుని వెక్కివెక్కిపడుతున్న తల్లి ఒడిలో ముఖం దాచుకుంది సావిత్రి.

"అమ్మా. నేను తప్పుచేసినా నన్ను క్షమించు. కాని నువ్వు భోజనం చేయమ్మా. నీకు అసలే ఆరోగ్యం సరిలేదు. •

వస్తులతో నీవు మరీ నీరసం అయిపోతున్నావు. బాల, త్రిపుర చిన్నపిల్లలు. అమ్మా వాళ్ల కోసమైనా నన్ను క్షమించు అమ్మా.

"సారీ. అమ్మా." అంటూ ఆపిల్లని గుండెలకు అదుముకుని బావురుమంది దేవులమ్మ. సావిత్రి భయపడిపోయింది. "ఎందుకమ్మా ఎందుకమ్మా" అంటూ గుండెలమీదకు వాలిపోతూ "నిన్ను మేము క్షమించటమేమిటమ్మా. కడుపునిండా తిండీ వంటినిండా బట్ట ఇచ్చి మిమ్మల్ని పోషించలేని మమ్మల్ని మీరే క్షమించాలి. పెద్దదానివయి వుండీ ఏ ఇంటిలోనయినా వంటా వార్పు చేసి ఇంత సంపాదించవలసివుండీ దరిద్రపుదానినవటంనుంచీ మూల కూర్చున్నాము. చెల్లెళ్ల ఆకలి తీర్చటానికి చిన్నదానివయి కూడా తోచిన పనేదోచేసి కుటుంబానికి సాయపడదామని చూస్తున్నావు. నిన్ను నేమ క్షమించటం కాదమ్మా. నువ్వే మమ్మల్ని క్షమించాలి." అవతాలి, శాస్త్రి వచ్చి తల్లివద్ద కూర్చున్నారు.

"అమ్మా మేము మూటలు మోయడానికి కూడా సిద్ధపడ్డాం బాపనోడివి నీవల్లకాదు అని గెంటేస్తారు. వూళ్ళలకి పోతలకి వెళ్లదామంటే వువ్వకూడా మా కూలిలో మన్నుకొడదామని వస్తున్నావా? అని తరిమేస్తున్నారు. ఏ చిన్న వ్రతం చేయవలసివచ్చినా మమ్మల్ని పిలిచేవాళ్ల వూళ్లోవాళ్లు. ప్రస్తుతింలో స్తోత్రాలు చదివేసుకుంటూ బ్రాహ్మడికి ఇవ్వవలసిన దక్షిణతాంబూలాలు స్వయంపాకాలు మిగుల్చుకుంటున్నారు. నాకు సంపాదించాలని వుంది. కుటుంబ బాధ్యత తీసుకోవాలని వుంది. కాని ఏమి చేయాలో తోచకుండా వుంది" అన్నారు బాధగా.


"ఏమి చేస్తాంరా అన్నయ్య కొన్ని రోజులు ఓపిక పట్టాలి" అంది సావిత్రి.

"సావిత్రి చిన్నదానివయినా అన్నిటికీ ఓరిమివహిస్తావు. ఎప్పుడూ మన కుటుంబం మంచి చెడ్డలు ఆలోచిస్తావు నీకు భగవంతుడు మేలు చేస్తాడు." అన్నారు అన్నలు. శ్రీరామ దీక్షితులు సాయంకాలం సూర్యాస్తమయ సమయానికి వచ్చేరు నాలుగు కుంచాల బియ్యం వప్పులు మూటకట్టుకు వచ్చేరు. పిల్లలికి నాలుగు అరటి పళ్లు ఇచ్చేరు. బాల త్రిపుర తోటలోనికి పరుగెత్తేరు.

"సావిత్రి వేగం స్నానం చేసి మడికట్టుకుని వండనియమ్మ. ఆకలి వేస్తోంది" అన్నారాయన.

"మీరు భోజనం చేయలేద నాన్నగారూ"

"లేదమ్మా వూళ్లో తిరిగి తిరిగి వచ్చేసరికి అపర్ణాహ్నం తిరిగి పోయింది. అంచేత పాపంలో ఎవరింటికీ వెళ్లలేదు." అన్నారాయన. సావిత్రి సామాన్ల అన్ని సర్ది వంట చేయటానికి లోపలికి వెళ్ళింది.




"సావిత్రి పెళ్లికి ఎదిగింది. ఎల్లాగో సావిత్రికి పెళ్లి చేయాలి, అందరూ చదువుతుంటున్నారు, చిన్నవో పెద్దవో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. దానితో రెండువేలూ మూడు వేలూ అంటూ వేలంపాట మొదలుపెడుతున్నారు. అప్పన్న దీక్షితులు అన్నగారి భార్యపోయిందట. నలుగురు పిల్లలున్నారనుకో. అతనూ పౌరోహిత్యం చేసినా బాగా నిలువలు వున్నాడు. ఇద్దరుమగ పిల్లలూ బి.ఇ.డి. ట్రయినింగ్ అయినారుట. ఆడ పిల్లలకు భార్య బ్రతికుండగానే పెళ్లిళ్లు చేసేసాడు. దీక్షితులు అన్నాడు. నిండా యాభయి ఏళ్లు కూడా వుండవు "మా అన్నయ్యకు అని. సావిత్రిని అడుగుదామా అని వుంది." అన్నారు. దేవులమ్మ ఏమీ అనలేదు. నలుగురు పిలల మీద ద్వితీయం అంటే చివరికి ఏమి మిగులుతుంది సావిత్రికి. పోనీ ఆయన కాకపోతే ఆయన కొడుకునకు చేసుకోకూడదా? "ఈ" ఊహ మనస్సులోనే పుట్టి పెరిగింది. కాని భర్తతో ఎలా అనగలదు.

ఆమె మనోగతాన్ని తెలుసుకున్నటుగా అన్నాడు.

"వాళ్ళ అబ్బాయిలకే చిన్నపిల మన సావిత్రి. వాళ్ళకే అడగవచ్చును. కాని అతని చూపు అంతా దాని వున్నాదిట, పది పదిహేనువేలు వడ్డీలకు తిప్పుకుంటున్నాడు. రెండిళ్లు వున్నాయి. అంచేత పిల్లలమీద కట్నాల ఆశ పెట్టుకున్నాడుట. మనం వాళ్ళని అడిగి లేదనిపించుకోవటమే" అన్నాడు. సావిత్రి గోరంచు చీర కట్టుకుని నూయి వద్ద నించి నీళ్ళబిందె ఎత్తుకు వస్తూంటే పిల్ల పెద్దదయిపోతోంది. ఏదోఒకటి చూసి పెళ్లి చేసెయ్యాలి అనుకున్నాడు, శ్రీరామ దీక్షితులు.

○ ○ ○ ○

# 5

నారాయణ శారదమ్మ వూళ్ళోలేరు. శారదమ్మని మెడికల్ చెకప్‌కి కాకినాడ తీసుకు వెళ్లేడు. సావిత్రి వుదయాన్నే శారదమ్మ ఇంటికి వచ్చి గేదెల దగ్గిర శుభ్రంచేసి వీధి గుమ్మం వూడ్చి కల్లాపు వేసి పాలు పితికి శారదమ్మ వాడుకగా ఇచ్చే పాలు వాళ్ళకి ఇచ్చివస్తూంది, ఒక రోజు ఉదయాన్నే సావిత్రి వచ్చే ఒక గేదె నురగలు కక్కుతూ చొంగలు కారుస్తూ పడివుంది. పరుగెత్తుకు వెళ్లి అన్నలను తీసుకువచ్చింది. వాళ్లిద్దరూ వూరి చివరవున్న సెట్టివాళ్లని పిలిచి పశువుల ఆస్పత్రికి తీసుకుని వెళ్ళే సరికి గేదె చనిపోయిందన్నారు. వాళ్లు దిక్కుముఖాలు వేసుకొని తిరిగివచ్చారు. వాళ్ళు.

"ఏమయిందన్నయ్యా" ఆత్రుతగా అడిగింది.

"పురుగు ముట్టిందట చనిపోయింది." అన్నరు వాళ్లు.

"ఎల్లాగ అన్నయ్యా. పూటకు రెండున్నర శేర్లు పాలు ఇచ్చేది. మూడు ఇళ్ళవాళ్ళు వాడుక పాలులేక బాధపడతారు ఎల్లాగ " అంది.

''గొల్ల కనకయ్య దగ్గిర చాలా గేదెలున్నాయి కదా వాళ్ళ దగ్గిర రెండున్నర శేర్లుకొని ఇచ్చెయి" అన్నారు అన్నలు. కనకయ్య వాళ్లు వూరికి దక్షిణంగా చిన్నతోటలో వున్నారు. అతని చాలా గేదెలు ఆవులు వున్నాయి పేడ పిడకలు చేసి అమ్ముకుంటారు. పాలు, పెరుగు- నేయి అమ్ముతారు. ఎక్కువ పాలు పిడతల్లో తోడుపెట్టి దగ్గరలో వున్న పాలెంకు తీసుకుపోయి అమ్ముకుంటారు. కనకయ్య భార్య రంగమ్మకు నోరు కొంచెం పెద్దది- భర్తకూడా ఆమె మాటకి దడుస్తాడు. సావిత్రి అక్కడకు వచ్చింది.

''ఏంపిల్లా ఇటు వెంపొచ్చావు " అంది రంగమ్మ.

"మాకు రోజూ రెండన్నర శేర్లు పాలు కావాలి రంగమ్మా" అంది. సావిత్రి. రంగమ్మ ఆశ్చర్యంతో కళ్లు పెద్దవి చేసింది.

"మీకు మీకు పాలు కావాలా ఏమిటేమిటి నిజంగా మీరు పాలు కొనుక్కొని తాగుతారా" అంది. సావిత్రి వున్న మాట చెబితే పాలు పోయదేమో అని భయం అంచేత.

"మా అమ్మకు వంట్లో బాగులేదు రంగమ్మా. మేము కొంటాము. ఏ రోజు డబ్బులు ఆరోజు తెచ్చిఇస్తాను. ఇవిగో రెండున్నర రూపాయిలూనూ, తీసుకుని పాలు ఇయ్యి."

"అయితే మీనాన్న బాగా సంపాదిస్తున్నాడన్నమాట. మీ అన్నయ్యలకేమన్న దొరుకుతూంది. పాపం కుటుంబం పెద్దది" అంది సానుభూతిగా.

"మా అన్నయ్య పడవమల్లయ్యకు జబ్బుగా వుందికదా. ఆ బల్లకట్టు నడుపుకుంటున్నాడు. మల్లయ్యకు ఎవ్వరూ లేరు. పాలెం ఆస్పత్రిలో వేసారు. అతన్ని అన్నయ్యే వెళ్లి చూసివస్తున్నాడు. వూరికి కాస్తదూరంలో మందాకిని ప్రవహిస్తోంది. ఏరు వెడల్పు చిన్నదేకాని వానాకాలంలో పొంగిపొంగి ప్రవహిస్తుంది, పక్కవూళ్లు వెళ్లటానికి చిన్నబల్లకట్టు వున్నది. మల్లయ్యకు ఆ బల్లకట్టు పాటపాడిన హక్కువుంది. సగంలో మల్లయ్య ఖాయిలా పడిపోవటంతో అవధాని వెళ్లి అడిగాడు. మల్లయ్య మాటలేకుండా పడిపోవటంతో అతనే వెళ్లి అతన్ని ఆస్పత్రిలో జేర్పించాడు. "ఇంకా మునసబుకి నాలుగొందలు రూపాయలు కట్టాలి. అప్పుతో చచ్చిపోవటం నాకిష్టం లేదు. బాపనయ్యా, అప్పు తీర్చెయ్యాలి" అంటూ గిలగిల్లాడాడు మల్లయ్య.

"నువ్వు బెంగతో ఇంగా జబ్బు పెంచేసుకుంటావు. నేను బల్లకట్టు నడుపుకుంటాను· డబ్బువస్తే మునసబుకి బాకీతీర్చేద్దువు కాని." అన్నాడు అవధాని.

"రోజుకి నాలుగయిదు రూపాయలు వొస్తాయి. నెలకి యాభయిరూపాయలు మునసబుకిస్తే సాల్నా: రోజువారీలో రెండు రూపాయలు తీసివుంచు బాపనయ్యా. నీవునడపకలవా బల్లకట్టుని? నడుపయను మల్లయ్యా. దిగులు పెట్టుకోకు" అన్నాడు అవధాని, రోజూ ఆరూ ఎనిమిదీ రూపాయలు వస్తున్నాయి. మునసబుకి కట్టాల్సిన బాకీ పోనూ. మల్లయ్యకు సగం ఇచ్చి తానుసగం తీసుకుంటున్నాడు· ఆ డబ్బులు రావటంతో కొంచెం హాయిగానే వుంది దీక్షితులుగారి కుటుంబానికి.

"అబ్బో బల్లకట్టు వేస్తున్నాడా, అయితే పరవాలేదు" అంటూ పాలుపోసింది రంగమ్మ. ఆ పాలు పట్టుకువెళ్ళి వాడుక ఇళ్లవాళ్లకు పోస్తూ వచ్చింది సావిత్రి.


"సావిత్రీ, మనం లేబరోళ్లు లేబరోళ్లు అంటూవుంటాం. కాని వాళ్లు తిండికి వెతుక్కోనక్కర్లేదు. కష్టం చేసినవాడికి కడుపు నిండాకుండా వుండదు. వాళ్లల్లో ఇంటిల్లిపాదీ కష్టపడతారు" అన్నాడు అవధాని.

"మన్నిమాత్రం ఎవరు కష్టపడవద్దు అన్నారన్నయ్యా" అంది సావిత్రి.

"కష్టపడదామన్నా బాపనోడివి,బాపనోడివి అంటూ తన్ని తగిలేస్తారు" అన్నాడు శాస్త్రి.

"మనం ఈ బ్రాహ్మణకులంలో పుట్టకపోతే కడుపునిండా తిండేగా దొరికేది" అన్నాడు అవధాని,

"కులం ఏందుకు చెప్పుకోవటం. మనం ఏ పని చేయగలిగితే ఆ పని చేయటమే. నీతి నిజాయితీకి లోబడి ఏ కాయ కష్టం చేసినా పరవాలేదు" అంది సావిత్రి·




"సావిత్రి చిన్నదానియినా మాకు మార్గదర్శివిగా వున్నావు. నువ్వు శారదమ్మ పిల్లింట్లో సాయంచేసి మమ్మల్ని ఎన్నిసార్లో ఆకలిబాధనించి తప్పించావు. అందుకనే నేను ధైర్యంగా బల్లకట్టు పని చేస్తున్నాను. అటూ దిక్కూ దివాణం లేని ముసలివాడికి సాయమూ అవుతోంది. మనకింత ఉపాధి కూడా దొరుకుతోంది. మనకు చేతన యిన సాయం చేయడంలో కులాల ప్రాతినిధ్యం వుండకూడదు" అన్నాడు అవధాని. "అవును" అన్నాడు శాస్త్రి. అన్నదమ్ములు చెల్లెళ్లూ కలిసి ఎన్నెన్నో కూరగాయల పాదులు పెట్టారు. వంగ, బీర, చిక్కుడు పొట్ల కాస్తున్నాయి. కొత్త ఇంటికి దూరంగా బూడిద గుమ్మడిపాదు మొలిచింది. అది తోటలో బారుగా అల్లుకుని నూరుకాయల దాకా కాసింది.

"సావిత్రీ మినపపప్పు తెస్తాను. వడియాలు పెట్టవే. వడియాలు తిని ఎన్ని రోజులో అయింది" అన్నాడు అవధాని.

"అల్లాగే, తే" అంది సావిత్రి.

"సావిత్రి, అన్నయ్య మినపపప్పు తెస్తే మినపరొట్టె వెయ్యవే, తినాలనుంది" అన్నాడు శాస్త్రి నోరు చప్పరిస్తూ.

"అక్కయ్యా గారెలు చేయవే" అన్నారు త్రిపుర-బాలాను.

"అన్ని రకాలు చేస్తాను. ముందు మినపపప్పు తేనీయండి అంది సావిత్రి నవ్వుతూనూ

వీళ్ల కబుర్లు వింటూంది దేవుళ్లమ్మ. సావిత్రిలో తన అత్తగారి అంశవుంది అనుకుంది ఇంటిబాధ్యత ఎక్కువ ఆమెకు అనుకుని "సావిత్రీ, నువ్వు మూడోపిల్లవు అయినావు కాని తొలసారిబిడ్డవు అయితే ఇంకా ఎంత బాగుండునో మాకు" అంది గురు పిల్లలు కూర్చున్నారు. "అమ్మా, సావిత్రి తొలిసారి ఆడపిల్ల అయితే ఈ సరికి నీకు నలుగురు మనుమలు వుందురు. మేము కనుక బ్రహ్మచారుల్లా మిగులున్నాము. ఆడపిల్లకు పెళ్లి చేయవద్దా" అన్నాడు అవధాని. దేవుళ్ళమ్మకు భర్తమాటలు జ్ఞాపకానికి వచ్చేయి. "ఒరేయి అబ్బాయి, పాలెంలో అప్పన్న దీక్షితులు లేర్లూ, వాళ్ల అన్నయ్యకు భార్య పోయినదిటరా. ద్వితీయం తలంపు వున్నదిట. మీ నాన్న చెప్పారు. సావిత్రిని చేస్తే సరిపోతుంది. ఏమంటారు" అంది కొడుకులకేసి సాభిప్రాయంగా చూస్తూ.

"అప్పన్న దీక్షితులకే మనుమలు కలిగారు. ఇంక వాళ్ళన్నయ్య అంటే ఇంకా పెద్దవాడు అయివుంటాడు. ద్వితీయం ఎందుకుట? పిల్లలు లేరా ఆయనకి" అన్నాడు శాస్త్రి.

"నలుగురు పిల్లలున్నారుట ఆయనకి. ఆడపిల్లలు ఇద్దరినీ కన్యాదానం చేసేసాడు. మగపిల్లలు బి.ఇడి. ట్రయినింగ్ అయి వున్నారుట. చాలా డబ్బు చేరవేసేడుట. అంచేత ద్వితీయానికి చూస్తున్నాడు."

"డబ్బు మూటకట్టితే మట్టుకు పిల్లలుండగా మళ్లీ రెండో పెళ్లాం ఎందుకమ్మా డబ్బుని చేసుకుంటారా, ఆయన్ని చేసుకుంటారా పెళ్లి? అంతగా ఆడది ఇంట్లో తిరగాలనుకుంటే కొడుక్కి పెళ్లిచేసి కోడల్ని తెచ్చుకోవచ్చును. లేకపోతే కూతుర్నే ఇంటిలో అట్టే పెట్టుకోవచ్చును. ఈ వయస్సులో ఆయనకి పెళ్లిముచ్చటలేమిటి?" అన్నాడు అవధాని.

ఏమోరా! అప్పన్న దీక్షితులు మీనాన్నతో చూచాయిగా అన్నాడుట. మనం తల ఊపటమే తరువాయి. ఆయన అన్నీ చూసుకుంటాడన్నట్లు మాట్లాడేరు మీనాన్న." అన్నది దేవుళ్ళమ్మ.

"పోనీ చేసుకుంటాను అమ్మ. నాన్నగారితో చెప్పు తప్పకుండా ఈసంబంధం అడగమని." అంది సావిత్రి.

"నీకేమన్నా మతిపోయిందా? పాతికేసి ఏళ్లు మీదపడి వచ్చిన మగపిల్లలున్న ఇంట్లో నువ్వేమి సుఖంగా బ్రతకగలవు తాళి కట్టిన మర్నాటినించీ అక్కడ కూర్చున్నావు, ఇక్కడ నించున్నావు, అంటూ ఆరళ్ళు పెడుతారు ఈ ముసలి వాళ్లు. పోనీ నిజంగా ఔదార్యం అంటూ వుంటే నీవంటి అందమైన పిల్లని, పనిమంతురాలిని గుణవంతురాలిని సొమ్ముతో ప్రమేయం లేకుండా కొడుకునకు చేసుకోవాలి. వాడికెందుకు పెళ్లాం. కాకి ముక్కున దొండపండులాగా." అన్నాడు అవధాని.

"నా సుఖంమాట దేవుడెరుగుడు. మీకు ఒకమ్మాయి పోషణభారమైనా తగ్గుతుంది కదా. ఆ మనిషి కానివాడు ...

"ఇప్పుడు నీపోషణ మాకు భారంగా వుందా? అందరూ తిన్ననాడు నీకూ తిండి వుంటుంది. లేనినాడు నీకూ వుండదు. మనకులం కాకపోయినా ఈడు జోడు కుదిరినవాడు చేసుకుంటా నంటే సంతోషంగా ఒప్పుకుంటాము. కాని [illegible]గురు పిల్లల తండ్రికి వంటలక్కగా వెళ్లటం అన్నదమ్ములం బతికుంటె సహించలేము తల్లీ." అన్నాడు అవధాని.

"కులం కానివాళ్ళని చేసుకోవచ్చా అన్నయ్యా?"

"ఏమి కులం- గోత్రకులం- కులం మనల్ని పోషిస్తుందా? ఈనాడు బెస్తవాడు చేసే పని చేస్తే నాలుగు డబ్బులు కళ్ళకు కన బడుతున్నాయి. సావిత్రి పూర్వం జీవనోపాధికోసం ఎవరికి నచ్చిన వృత్తులని వాళ్లు ఎన్నుకున్నారు.

క్రమంగా ఆవృత్తుల వారిని ఆపేర్లతో పిలవటం అలవాటు అయింది. అంతేకాని కులాలు అన్నవి వేరేగా లేవు. వర్తకం చేస్తే వైశ్యులు అనేవారు. జీవనోపాధి కీనాడు కాపులు కమ్మ వారూ కూడా బిజినెస్ చేస్తునే వున్నారు. ఇప్పుడు మనజాతిలో రెండు రెండు కులాలున్నాయి. ఆకలి కులం, ఆకలిలేని కులం, రెండే రెండు వర్గాలున్నాయి. ధనికవర్గం, శ్రామికవర్గం. సావిత్రి నువ్వేదో పెద్దపెద్ద ఆలోచనలని పెట్టుకొని మన కుటుంబాన్ని ఉద్ధరించటానికి ముసలి వంతకని కట్టుకోనక్కర్లేదు. ఆ దేవి దయవుంటే మనకుటుంబం తప్పకుండా పైకివస్తుంది. నీకు ఉజ్వల భవిష్యత్తు వుంటుంది." అన్నాడు అవధాని.

అన్నగారి వైపు విస్ఫారిత దృష్టితో ముగ్ధురాలిలా చూస్తూండి పోయింది సావిత్రి. తన అన్నగార్లకి తనంటే ఎంత ఆపేక్ష ఆత్మీయత! తను వాళ్ళకన్న చిన్నదయినా తనని తల్లి కంటె ఎక్కువ గౌరవంతో చూస్తున్నారు. అవధాని అంతబాగా ఆలోచించగలడని సావిత్రి తెలియదు. ఈ రోజు అవధాని మాటలకు ఆ పిల్ల చలించిపోయింది. అప్పట్నించీ ఆమె మనస్సులో నారాయణ మాటలకు చోటుఇచ్చింది. సావిత్రి తన అన్నల తర్వాత తన మనస్సులో ప్రథమస్థానం ఇచ్చింది. ఒక్క నారాయణ చిన్నప్పట్నించీ శారదమ్మ ఇంటికి వెళ్ళటం, రావటంనించి నారాయణ అప్పటికే ప్రక్కవూరికి వెళ్ళి చదువుకొని వస్తూవుండటంనించి నారాయణ అంటే ప్రీతి ఆపిల్లకి తెలియకుండానే కలిగింది. నారాయణ అనాలోచితంగా తల్లిముందు జారినమాట ఆమె మనస్సుకు నాటుకుంది. అప్పుడు సావిత్రికి ఎనిమిదేళ్లు లేక తొమ్మిదేళ్ళ వయస్సు వుంటుంది. దేవుళ్ళమ్మ, శారదమ్మ ఇంటికివెళ్ళి కాసినిపాలు తెచ్చిపెట్టమ్మా అంది. అవధాని శాస్త్రి అప్పుడు వేదపాఠాలు నేర్చుకునేందుకు పాఠం వెళ్లేవారు. "శారదమ్మ ఎవరమ్మ?" అంది. ఆ పిల్ల వూరిలోవున్న ఎలిమెంటరీ పాఠశాలకు వెళ్తూవుండేది. నాలుగు చదువుతూవుండేది.




తండ్రివద్ద శబ్దాలూ ఆలంకారాలు నేర్చుకొంటూ వుండేది. ఆ పాఠశాల చాలాదూరంగా వుండేది. వీళ్లుండేది వూరిచివర తోటలో "శారదమ్మ అని కాపుల వీధిలో చివరగా వుంటుంది. వాళ్ళ ఇల్లు మీపాఠశాల దగ్గరే. వాళ్ళ ఇంట్లో గేదెలున్నాయి. పాలు వాడుకగా పోస్తుంది. చాలా మంచి మనిషి అంది [దేవుళ్ళ]దమ్మ. మంచి మనిషి అన్నది ఆ పిల్ల మనస్సులో నాటుకు పోయింది. చిన్న గ్లాసు తీసుకుని శారదమ్మ ఇంటికి వెళ్ళింది. చిన్న పెంకుటిల్లు. వీధికి చివర గేటువుంది. చుట్టూ ముళ్ళకంప ప్రహరి గోడకు బదులుగా కంచెలా కట్టివుంది.

"ఎవరమ్మాయివి. ఎందుకిక్కడనించున్నావు?" అన్నాడు చామన ఛాయలో పొడుగ్గా వున్న నారాయణ- తెల్లటి మల్లెపూల రేకుల్లావున్న షర్టు. తెల్లటిపాంటూ కొత్తగాకొన్న సైకిలు గేటు కీవలకి తీసుకువచ్చేడు. శారదమ్మా సత్తుకారియర్ తీసుకుని ఇవతలికి వచ్చింది. ఆకారియర్ లో మధ్యాహ్నం భోజనం వుంటుంది. "అమ్మా చూడమ్మా ఈ పిల్లెవరో" అన్నాడు నారాయణ.


"దీక్షితులుగారి అమ్మాయిరా. పాపం వాళ్లమ్మ ఈమధ్య ఖాయిలాపడ్డది. కాసిని పాలు కావాలి- పిల్లల్ని పంపుతాను అంది నిన్న నేను అటు వెళ్లేను" అంది. దీక్షితులుగారి వద్ద తిథి నక్షత్రాలు అడిగిరావటం రివాజు ఆమెకి.

"ఎక్కడుంటున్నారు" అన్నాడు.

"చింతావారి తోటలో"

"అక్కడ్నించి నడుచుకుని వచ్చేవా ఇంత చిన్నపిల్లవి"

"ఏం చేస్తుందిలే. వాళ్ల అన్నయ్యలు ఉదయాన్నే చద్ది తిని పాలెం వెళ్ళిపోతారు. ఇంక వున్నవాళ్లల్లో ఈ పిల్లే కాస్త గడికట్టింది. మిగిలిన ఇద్దరూ నత్తానావాను." అంటు లోపలి



# ఇమిటేషన్

వెళ్లి సత్తుగ్లాసుతో గ్లాసుడు పాలుపోసి తెచ్చిఇచ్చింది. గ్లాసునిండా నురగగావున్న పాలను చూడగానే సావిత్రికి నోరువూరింది. కాని తల్లికి వంట్లో అనారోగ్యం మూలంగా సావిత్రికి ఆ పాలు త్రాగ బుద్ధి పుట్టలేదు.

"అంత దూరం నడవగలవా" అన్నాడు దయగా.

"నడవగలను పరవాలేదు" అంది.

"కాదు సైకిలు ఎక్కు. మీ తోటముందు దింపుతాను" అన్నాడు. సైకిలెక్కింది. తోట ముందర దించాడు.

"ఇదుగో నీ పేరేమిటి?" వెళ్లబోతుంటే అడిగింది. సావిత్రి.

"నారాయణ" అన్నాడు సైకిలు ఎక్కి. గుమ్మంలో మాటలు విన్పించి దేవుళ్లమ్మ బయటకు వచ్చింది. "ఎవరికోసం బాబూ" అంది.

"నేను శారదమ్మగారి అబ్బాయినండి. మీ పిల్ల నడవ లేదని సైకిలుమీద దింపేను."

"చదువుకొంటున్నావా."

"ఇంటరు చదువుతున్నానండి" అన్నాడు నారాయణ. అతను వెళ్లిపోయాక "పిల్లవాడు చక్కగా వున్నాడు. నలుపైనయి తేనేం గుణం మంచిది. బుద్ధిమంతుడు. చదువుకొంటున్నాడు" అనుకుంటూంది దేవుళ్ళమ్మ.

"ఎవరిమాటా నువ్వంటున్నది" అన్నాడు శ్రీ దీక్షితులు.

"ఆ కాపువీధి చివర పెంకుటిల్లు లేదూ. శారదమ్మ అని" …………

"ఓహ్హో. నిరంజనం భార్యా?"

"అవునండీ. ఆమె కొడుకు. చామనఛాయ అయినా చాకు లాగ వున్నాడు. ఇంటరు చదువుతున్నాడట. నిన్నటి మొన్నటి బొట్టిరేయివాడు నారాయణ. రేపిపాటికి పెద్ద ఉద్యోగస్థుడయి పోరాడు."

"నిరంజనం చాల మంచివాడు. శారదమ్మ మంచిఇల్లాలు దైవభక్తి, పాపభీతి కలది. వాళ్ళకి గుణవంతుడు అయిన కొడుకు వుండటంలో ఆశ్చర్యం లేదు" అన్నారు శ్రీరామ దీక్షితులు.

"మన మగపిల్లల్ని చదివించమంటే చదివించలేదు మీరు" అంది. సాధింపుగా దేవుళ్లమ్మ.

"మనకు అనువంశీకంగా పౌరోహిత్యమే వస్తోంది. అంద రం సంప్రదాయం వదలివేస్తే ఎల్లాగు. వేదపాఠాలు పూర్తి అయ్యీ అవగానే నావతను ఇళ్లు కొన్నిటిని వాళ్ళకి అప్పచెప్పే స్తాను. తృణమో పణమో సంపాదించుకుంటారు అన్నాడుధీమాగా. కాని రానురానూ దీక్షితులవారికి ఏటా వార్షికం ఇచ్చే కామందులు ఒక్కరొక్కరే గతించగా యువతరం వారికి పూజలు పునస్కా రాలమీద బ్రాహ్మణ సత్కారాలమీదనమ్మకం సన్నగిల్లటంనుంచి అవధాని శాస్త్రులకు ఇళ్లు అప్పగించటానికి మిగలలేదు దీక్షి తులు గారికి.

ఇప్పటికీ కొడుకులకి ఇంగ్లీషు చదువు చెప్పించితే ఏ స్కూల్ మాష్టరు గిరియో చేసుకొని సుఖంగా వుందురని దేవు ళ్ళమ్మ అనుకుంటూవుంది. దీక్షితులు అలా అనుకోరు. తర తరాల సాంప్రదాయం ప్రకారం తమ మగపిల్ల లిద్దరికీ ఉపనయ నాలు చేసి స్మార్తం వేదం చెప్పించాడు. మంచి స్ఫూర్తిగా వాళ్లు వేదోచ్ఛారణ చేస్తాడు. వాళ్లు ఆశీర్వచనం పనస చదువుతుంటె పెద్ద పెద్ద పండితులుకూడా అప్రతిభులై పోయే విరుపులతో స్పష్టమైన ఉచ్చారణతో ఎంతో శ్రావ్యంగా వుంటుంది. కాలం ఇలాగే వుండదు. మళ్ళీ ఈ వేద మంత్రాల అవసరం వస్తుంది. అప్పుడు తన కొడుకులకు మంచి కీర్తి వస్తుంది. కీర్తితోబాటు ధనదేవతా దాసోహమంటుంది. అనుకున్నాడు శ్రీరామదీక్షితులు.

వారం రోజులకి వచ్చేయ వచ్చును అనుకున్న శారదమ్మ నారాయణులు, రెండు నెలలకి ఇంటికి వచ్చేరు. ఇంట్లో ఒక గేదె చచ్చిపోయింది. ఇంకోగేదె ఒకపొద్దులో పడింది. యెలాగో అవధానీ సావిత్రి తంటాలుపడి గొల్ల కనకయ్యవద్ద పాలుకొని వాడుక ఇళ్ళవాళ్ళకు పోస్తూ శారదమ్మ రాకకోసం యెదురుచూస్తూ గడిపారు.

"శారదమ్మ. నీవు వెళ్లిన వారం రోజులకే ఎర్రగేదె పురుగు ముట్టి చనిపోయింది. చుక్క గేదె ఇరవయి రోజులాయి ఒక పొద్దే పొదుగులో చేయి పెట్టనిస్తోంది. ఎల్లాగో వాళ్లకు గొల్ల

కనకయ్య వద్ద పాలు పోసి వాడుకలు నిలిపాను" అంది సావిత్రి.

"ఇంక గేదెల్ని కొని పోషణ చేయలేదమ్మ. వట్టిపోతే దీన్ని కూడా అమ్మేస్తాను, ముసలపయితే పోలం వుండేది కనుక గడ్డీ, ధ్యానం వుండటంవల్ల చిన్నప్పుడు వచ్చేవి కనుక మేత వేయగలిగే వాళ్లం - ఇంక ఇప్పుడూ నా వల్లకాదు ఇంక" అంది శారదమ్మ బెంగగా.

వాడుక వాళ్లు ఇప్పటికే గోలుగుతున్నారు. ఎల్లాగో ఒక లాగ గేదెని కానే నేయి. నేను చూసి పెడతానుగా. మీకు మేత కావాలసి వస్తే ఏటిగట్టుకి కనకయ్య గేదెల తోటకు పొమ్మందామా.

"ఇంక నావల్ల కాదే సావిత్రి! నాకు గుండె దగా ఆయాసం ఎక్కువగా వున్నాయి. చిన్న పిల్లని నిన్ను ఏమీ బాధపెట్టను నేను. చిన్న పని కూడా నేయలేకుండా వున్నాను." అంది శారదమ్మ బెంగగా.

"ఏమీ బాధపడకు. శారదమ్మ. నేను నీకు అన్నీ చేస్తాను. దిగులుపడకు దిగులుపడితే శారీరక బాధ కన్న మానసిక బాధ మరి కాస్త ఎక్కువ అవుతుంది. అంది సావిత్రి.

"ఏం బాధలో తల్లి. గిరు చుట్టుమీద రోకలి పోటులా వున్నాయి. అన్నీ వాడికా ఉద్యోగం దొరకలేదు. వున్న పొలం అమ్ముకుని వైద్యం వైద్యం అంటూ వూళ్లు తిరిగాను. రోగం తగ్గటం లేదు. చేతిలో వున్నది ఖర్చు అయిపోతే ఎలాగా అని బాధగా వుంది. నేను చచ్చేదాన్నే నా కోసం డబ్బు ఖర్చు చేయకు, నీ భవిష్యత్తు చూసుకో ఏదన్నా వ్యాపారం చేసుకో. అని చెబుతున్నా వినిపించుకోవటం లేదు. ఆ డాక్టరనీ ఈ డాక్టరనీ అవూరనీ ఈవూరనీ తిప్పుతున్నాడు." అంది శారదమ్మ. ఆయాసంతో రొప్పుతూ.


"అన్నీ నారాయణ చూసుకుంటాడు. నీ కెందుకు శారదమ్మా. బెంగపెట్టుకోకు!" అంది సావిత్రి గుండెల మీద అమృతాంజనం రుద్ది. వేళ్లతో మృదువుగా రాస్తూ కూర్చుంది నారాయణ మందు సీసాలూ వళ్లూ కాగితం పట్టుకు వచ్చేడు.

"వచ్చేవా సావిత్రీ." అన్నాడు. అతని ముఖంలో గంభీరతతో చోటు చేసుకుంది.

"నారాయణా. నేను ఎంతో జాగ్రత్తగా చూసేను అయినా మీ గేదె ఒకటి పురుగుముట్టి చచ్చి పోయింది. మీ సొమ్ము అప్ప చెప్పలేకపోయేను." అంది సావిత్రి.

"ఆడపిల్లవు. అందులో చిన్నదానివి నీవేం చేయగలవులే. మాకు రోజులు బాగు లేవు సావిత్రీ." అన్నాడు నారాయణ.





XXX రమ్

సావిత్రి లోపలికి వచ్చి సోలెడు బియ్యం కడిగిపొయ్యి మీద పడేసి కూర తరగటానికి కూర్చుంది నారాయణ గుమ్మం ఆనుకుని నించున్నాడు.

"సావిత్రీ ఇల్లు కూడా బేరం పెట్టాను. కోటేశ్వరావు కొంటానన్నాడు. నాలుగువేలు రూపాయలు కిమ్మత్తు చేస్తుందని కరణం గారు చెప్పారు. ఆ లెఖ్ఖని ఇస్తానన్నాడు," అన్నాడు.

"వున్న ఇల్లు అమ్మేసుకుంటే ఎక్కడ వుంటారు నారాయణా." అంది సావిత్రి.

"అమ్మకు ఇక్కడ నయం కాదు అన్నారు. రాయవెల్లూరు తీసుకు వెళ్లాలి. ఖర్చుకి వుండొద్దా డబ్బు. ఇంక అటు ప్రక్కన వూళ్లలో ఏదో చిన్న నౌఖరీ చూసుకుంటాను. అమ్మ జబ్బు బాగవటం నాకు ముఖ్యం." అన్నాడు.

"తప్పకుండా నయం అవుతుంది. ఏమీ బాధపడకు అక్కడ నీకు మంచి వైద్యం జరుగుతుంది." అంది సావిత్రి. పెద్ద తెలుసున్న దానిలాగ.

"నీ నోటి వాక్యాన్న మా అమ్మకు నయం అయితే నీ వేది కావాలంటే అది ఇస్తాను సావిత్రీ." అన్నాడు నారాయణ. వాతావరణంలోని బరువుని భరించలేక పోతున్నాడు. అంచేత సరదాగా వుండటానికి ప్రయత్నించుతున్నాడు అతను.

"వాగ్దానమా? మొక్కుబడా." అంది సావిత్రి నవ్వుతూ.

"మొన్నవచ్చిన వాళ్లేవరో నీవు కనకదుర్గ అమ్మవారిలా వున్నావని పొగిడేరు కదా. నేను నీకు వాగ్దానము చేయ తగ్గ వాడిని కాను. మొక్కుబడే అనుకో." అన్నాడు.

సావిత్రి మారుమాట్లాడలేదు. సాయంకాలం మందాకినీ సెలయేరు గట్టున కూర్చుంది ఒంటరిగా. సూర్యుడు పరుగుడు చెట్ల నీడలి మాటున క్రిందకు దిగుతున్నాడు.

"ఇక్కడున్నవా సావిత్రి. నిన్న మొన్నా కనపడలేదేం అమ్మ చాలా అనుకుంది." అన్నాడు నారాయణ.

"రాలేదు నారాయణా." అంది పేలవంగా.

"కోపం వచ్చిందా సావిత్రీ నిన్ను తీసుకు వెళ్లటం లేదని."

"నా కెందుకు కోపం రావాలి. నేనెవర్ని. మీకు నాలాంటి ఏమి అవసరం వుంటుంది నారాయణా."

"సావిత్రి నిష్ఠూరం వేస్తున్నావా. దూరదేశం. వెంట వెంటనే ప్రయాణాలు చేయటానికి ఆర్థిక లోపం కారణం కూడా అవుతుంది. నువ్వా చిన్న పిల్లవి. నీ మాట పట్టుకుని నిన్ను తీసుకుపోతే తర్వాత నీ భవిష్యత్తు ఏమవుతుంది. పోనీ అమ్మకు ఆరోగ్యం బాగు అవగానే ఇక్కడకు వచ్చేవాళ్లము కూడాకాము. ఎక్కడో అక్కడ బ్రతుకు తెరువు వెదుక్కోవాలి, నేను అక్కడనే చిక్కడి పోతే నీకు ఏది దారి దొరుకుతుంది." సావిత్రి నవ్వింది మ్లానంగా.

"నీ వద్ద వుంటే దానికి వేరే దారి యెందుకు నారాయణా, నువ్వే నా దారివి. నీ అడుగులో అడుగు వేస్తాను. నన్ను కాదనకు నారాయణా,"

"సావిత్రి. నాకూ నిన్ను వదలి వెళ్లాలని పించటం లేదు. అమ్మకు బాగవగానే మళ్లీ వస్తాను. నాకు ఇక్కడ ఇల్లూ వాకిలీ భూమి పుట్రా ఏమీ లేకపోయిన నాకు నీవు అనేదానివి వున్నావు. నా కోసం యెదురు చూస్తావు. అనే బలంతో యెన్ని కష్టాలయినా చిరు నవ్వుతో యెదుర్కొంటాను." అన్నాడు నారాయణ. సావిత్రి నవ్వింది.

"సావిత్రి నువ్వు చిన్న దానివయిపోయేవు. పైగా బ్రాహ్మణుల పిల్లవి. లేకపోతే మనిద్దరం పెళ్లి చేసుకుందుము హాయిగా." "కులం మాట యెందుకు నారాయణా. నా బ్రాహ్మణత్వం నీకు భీరుత్వాన్ని కలిగించే మాటయితే ఆ బ్రాహ్మణత్వాన్ని నేను వదులు కొందుకు సిద్ధంగా వున్నాను," అంది.

నారాయణ అవాక్కయినాడు.

"నా మీద నువ్వు వుంచిన నమ్మకానికి ధన్యుణ్ని సావిత్రీ." అన్నాడు నారాయణ.

## 6

"మీ తల్లీ కొడుకులిద్దరూ వెళ్లండి. నేను కూడా ఎందుకు," అంటూ శ్యామల వసుగుతోన్నా బలవంతంగా ప్రయాణం చేయించింది శారదమ్మ.

రాయివెల్లూర్‌లో ఆమెకు నయమయింది ఉద్యోగాల వేటలో శ్యామాపురం వచ్చేడు నారాయణ. అక్కడొక ఎరువుల ఫ్యాక్టరీలో గుమస్తా ఉద్యోగం దొరికింది.

ఆ ఊరు లోనే వున్న ఎలిమెంటరీ స్కూలులో పని చేస్తున్నది శ్యామల. ఆమె ఆరాతీసింది శారదమ్మ. ఒక అన్నగారు వున్నాడు. పెళ్లి పేరంటం అయింది, అతని సంసారం అతనికుంది. ఆ పిల్లని మేనమామ చూస్తున్నాడు. అతని ద్వారా నారాయణకి ఈ సంబంధం సెటిల్ చేసింది.

అప్పుడే తొందర ఎందుకమ్మా. ఆడపిల్లనా నేను." అన్నాడు.

"ఆదేమిటిరా నాయనా. ఈ ఊళ్లో తిరగటం నించి ఆర్థిక బాధలలో నీ సుఖం గూర్చి ఆలోచించలేక పోయేను. నువ్వూ పట్టించుకోలేదు. ఇంక ఈ సంవత్సరం పొదలు నట్టింట్లో ఆరగాల్సింటే, ఏదోకుదురైన ఉద్యోగం దొరికింది." అంది శారదమ్మ.

"అమ్మ. సావిత్రి వాళ్లు ఎల్లావున్నరో. ఆ పిల్లని నేను పెళ్లిచేసుకుంటే బాగుండేది నీవంటే ఎంత అభిమానమో."

"అభిమానమే పాపం. కాని ఆ పిల్ల బాగా చిన్న పిల్ల పైగా బ్రాహ్మణుల, మనకి ఫరవాలేదు కాని వాళ్లల్లు వాళ్లకి తెలిసిందంటే వాళ్లకి ఉపనిగల్లు కూడా దొరకనీయరు. ఇంకా పిల్లజెల్లా వున్నవాళ్లు" అంది.

"సావిత్రి వాళ్ల నాన్నగారికన్న దేవుళ్ళమ్మగారికి, జవ దానికి ఆలోచన ఎక్కువ. నేను కోరి అడిగితే కాదనలేరు. ఒక పిల్ల అయినా సుఖపడుతుం . అని వూరుకుంటారు.

"ఈపాటికి ఆ పిల్లకి పెళ్లి అయిపోయే వుంటుంది. ఇంత కాలం వయసు మదిరేదాక ఆడపిల్లలను ఇంటబెట్టుకోరు బ్రాహ్మణులు. అలాంటి తలంపు మనస్సులోనికి రానీయటమే మహాపాపం." అంది శారదమ్మ.

శ్యామల బుద్ధిమంతురాలిగానే వుండేది. చేస్తున్నది పంతులమ్మ ఉద్యోగం అవటంతో ఇంటో అంతా టైం ప్రకారం జరిపించేది. శారదమ్మకి శ్యామలమ్మ పోలికరికం చాలా నచ్చింది. శారదమ్మ పొంగిన పాలమీద నీళ్లు జల్లకుండా చూస్తోంది. శ్యామల శారదమ్మ అత్తగారితనం శ్యామలకూ సరిపోయింది.

శ్యామలకు మూడేళ్ళ సంసారజీవితంలో పొన్పు రాకపోవటంతో శారదమ్మకు మనుమడ్ని ఎత్తుకోవాలనే తపన మొదలయింది. శనివారాలు చేయించింది. నాగపంచమి ఉపవాసము చేయించింది




కిస్

రెండుమూడు సార్లు తిరుపతి యాత్ర చేసేరు. రామేశ్వరం తీసుకువెళ్లి నాగప్రతిష్ఠ చేయించేరు. అశ్వత్థ ప్రదక్షిణాలు చేయించేరు. అయినా శ్యామలకు సంతానం కలగలేదు.

ఒక్కొక్క సంవత్సరమే జరిగిపోతుంది తప్ప శారదమ్మలకు మాతృమూర్తి అయ్యే అవకాశం మటుకు రాలేదు.

"పోనీ ఎవర్నన్నా పెంచుకుంటే. బోలెడుమంది అనాథ పిల్లలు తల్లిదండ్రుల ప్రేమకోసం కరువుపడి వున్నారు. ఒక పిల్లవాడిని దత్తు తీసుకుంటే సరిపోతుంది." అంది శ్యామల నారాయణతో.

"అమ్మ ఒప్పుకోవద్దు? నాలో ఏలోపం లేదు. అన్నారు డాక్టర్లు - నీకూ డిసి చేయాలన్నారు. చేసేరు ఇంకా ఎందుకు కలగలేదు. బోలెడు మందులు వాడుతున్నావు. నేనూ ఎవరేది చెబితే అది చేస్తున్నాను."

"నా ముఖం. నీకేమి ఏళ్లు మీరిపోయేయే దత్తు తీసుకుంటానంటావు ఇంకా నిండా ముప్పయ్ ఆరేళ్లు లేవు. దేవుడు కరుణిస్తే దయ్యంకూడా పిల్లల్ని కంటుంది అంటారు. దత్తుకి తొందరేం లేదులే. చల్లంగి తిరువళ్లూర్ అమవాస్యలు దీపారాధనలు చేస్తే మనప్రక్కింటి తాయారమ్మగారికి సంతానం కలిగిందట. అలా చేయిస్తాను." అంది శారదమ్మ.

అత్తగారి కళ్లకి తాను చిన్నపిల్లలా కనబడుతున్నందుకు తనలో తానే నవ్వుకుంది శ్యామల.

"నీకు రానురాను నాస్తికబుద్ధి అలవాటు అవుతోంది" అన్నాడు నారాయణ శ్యామలతో.

"తర్క బుద్ధిని నాస్తికత్వం అంటే నేనేంచేయను" ...




గంపెడు సంతానం ఇస్తాడు. గ[ట్టి]గా భార్యాభర్తా మాట్లాడుకుంటే చాలును వర[ప్రసాదుల్లా] పుట్టు[కొ]చ్చేస్తారు. మన[ం] ఇద్దరం కొంచెం సంపాదించుకుంటున్నా[ం]. ఒకళ్లనో ఇద్దరినో పిల్లలని ఇవ్వకూడదా? పిల్లలందర్ని దం[ప]తులందరికీ సమంగా పంచేస్తే ఏమవుతుంది? ఒకళ్ళకి పదిమ[ం]ది పిల్లలుంటారు. ఒకళ్ళకి అస్సలు వుండరు. అల్లా చేయ[కు]ండా పిల్లలును [పె]ళ్లై అయిన దంపతులందరికీ ఇద్దరేసి వుండే[ట్టు] చేయకూడదా."

"అది దేముడు చేయవ[ల]సిన పనికాదు. మనుష్యులే చేయాలి. ఎక్కువమంది సంతా[న]ం వున్నవాళ్ల పిల్లలని తీసుకుని పిల్లలు లేనివారికి పంచిపెట్టాలి. అల్లాగే ధాన్యం కాయగూరలు పళ్లు అన్ని ఏ కుటుంబానికీ అవ[స]రానికి మించి ఎక్కువ వుండ కూడదు. ఎక్కువ వుంటే అవి లేని కుటుంబానికి ఇచ్చేయా లని రూలు పెట్టేయాలి."

## 8

అనుకోకుండా శారదమ్మ[ని] నారాయణనీ చూసిన రంగా పురం వాళ్లు చాల ఆశ్చర్యపోయే[రు]. కోటేశ్వర్రావు నారాయణని కావలించుకున్నాడు. "ఎన్నాళ్లం[ది]దిరా చూసి. ఉత్తర[ం] ముక్క అయినా వ్రాయటంలేదు. ఈ [ప]ల్లెటూళ్ల వాళ్లతో ఇ[ం]కెందుకు స్నేహం అనుకున్నావేమో [అ]ని బాధపడ్డాను" అన్నాడు. వెంకటమ్మ శారదమ్మని లోపలికి సాదరంగా తీసుకువెళ్ళింది.

"ఆమె అదృష్టవంతురాల[ు] నీలాంటి కొడుకు[ను] కలిగి యుండటమే ఆమె చేసుకొన్న [పూ]ర్వజన్మ సుకృతం అన్నాడు కోటి. శ్యామల, వెంకటమ్మ శారదమ్మ మందాకి[ని] నదిలో స్నానం చేయటానికి బయలుదేరారు. వూరు అంతా ముచ్చటగా వుంది.

"ఈ వూరు ఎక్కడవుందో, ఇన్నాళ్లు ఎవరికీ అక్కర్లేక పోయింది. దేవి వెలసిన తర్వాత మొత్తం తెలుగు దేశానికే ఇది ముఖ్యపట్టణం అయినంత ప్రాముఖ్యం వచ్చింది.

"ఆకలేసిన వాడికి అన్నమే పరమాన్నంగా కనపడుతుంది. ఆ తల్లి ఎవరేమనుకుంటే అది జరిగేట్లు చూస్తోంది. కనుక అంతా ఆతల్లి దయకోసం అల్లల్లాడుతున్నారు. ఆపద మొక్కుల వాడ్ని మించిపోయింది తల్లీ" అంది వెంకటమ్మ. స్నానాలు చేసి ఇంటికి వచ్చేరు. శారదమ్మ రెండుశేర్లు నూకలు ఒక చిన్న సంచిలో పోసింది. శ్యామల పదిరూపాయలు ఐదేసి పైసలు నాణాలుగా మార్చింది. నారాయణకూడా పదేసి పైసల నాణాలు జేబునిండుగా వేసుకున్నాడు. దేవీస్తుతి మైకులో ఉచ్చైస్వరంతో విన్పించుతోంది. జనం త్రోసుకుంటూ ఒకళ్లనొకళ్లు త్రొక్కు కుంటూ నడుస్తున్నారు. భక్తిని వెదజల్లే ఆ దేవీస్తుతి ఉదయపు నీరెండలో పొడుగాటి సర్వీచెట్ల మధ్యన వున్న కాలి బాటలో నడుస్తూ వింటూంటె రోమాంచితమయి పోయింది నారాయణకు. మంటపంలో అక్కడక్కడ పెద్ద పెద్ద గాజుబుడ్లు వేలాడగట్టారు. చక్కగా అందంగా మలచబడ్డ చలువరాతి అరుగుమీద మహిషా సుర మర్దిని అయిన దేవి బంగారు విగ్రహం అమర్చారు. ఎర్రని గులాబీలు పచ్చని బంగారు చామంతులు ముద్దమందారాలతో ఆ నిలువెత్తు విగ్రహం అలంకరింపబడివుంది. వెలుగుతూ, ఆరుతూ వున్న ఆ విద్యుద్దీపమాలిక ఆ మండపానికి వింతశోభ నిస్తోంది. ఆ విగ్రహంముందు చిన్న నాలుగుకాళ్ళ పీటమీద కూర్చుని అర్థ నిమీలితంగా వుంది. దేవి, శ్రీదేవి. పొడుగ్గాటి జుట్టుని విరబోసు కుంది. నుదుట ఎర్రగా రూపాయికాసంత కుంకుమబొట్టు. చారడేసి కళ్లకి చింతాకంత వెడల్పు కాటుక రేఖలు. ఎత్తుగా నించున్న ముక్కుకి రవ్వలనత్తు. గడ్డంమీద మూడుసన్నటి అవ గింజ లంతేసి చుక్కలు త్రిభుజాకారంగా పచ్చబొట్టు. చేతులకి పగడాల రంగులో పండిన గోరింట. ఒకచేత జేగంట మ్రోగిం చుతూ ఒక చేత హారతి ఇస్తూంటె దేవి విగ్రహం కదలివచ్చి ఈ పీటమీద కూర్చుని వున్నదా, అన్నట్లు ఆ హారతి వెలుగులో శ్రీదేవి ముఖం మెరిసిపోతూంది.

నారాయణ చూపు శ్రీదేవి చూపుతో చిక్కుపడింది. క[ం]వర పడ్డాడు. నారాయణ గబగబా గుంపుని చీల్చుకుంటూ బయ టకు వచ్చేసాడు. శ్యామల భక్తిగా శ్రీదేవి పాదాలవద్ద పూల పళ్లు కొబ్బరికాయ వున్న పళ్లెం వుంచింది. కొబ్బరికాయ అడు గున అరచేయి వెడల్పు జరీవున్న పట్టురవికల గుడ్డ కూడా



మెరాజ్

వుంచింది శారదమ్మ. శ్యామల వైపు ఒకసారి చూసి పళ్లెరంలో వున్న కొబ్బరికాయ మీద ఒక చేయి వేసింది. శ్రీదేవి 'దేవి' విగ్రహంముందు రాసిలా వున్న పారజాతపు పూలలోంచి గుప్పెడు పూలు తీసి శ్యామల దోసిట్లో వుంచింది. శ్రీదేవి పక్కనున్న తను పళ్లెరం తీసుకుని పళ్లూ పూలూ కొన్ని తీసుకొని కొన్ని పళ్లెంలో వుంచింది. దేవి స్వయంగా శ్యామల పళ్లెరం తాకటం చుట్టు ప్రక్కలున్న భక్తులు చూసేరు. శ్రీదేవి శ్యామలని అనుగ్రహించిందని అందరూ శ్యామల పాదాలని భక్తిగా తాకి కళ్ల కద్దుకోవటం మొదలు పెట్టారు. ఈ సంగతి ఎంతో వెసకగా చూస్తూన్న శారదమ్మకి ఎవరో చెప్పారు. శారదమ్మకు నోట మాట రాలేదు, కళ్లు జలపూరితాలయినాయి. ఆనందంతో తల మునక లయిపోయింది. జనం శ్యామలని నడవ నీయలేదు. అర చేతులు పరిచి నడిపించుకుని వచ్చేరు. ఇవతలికిరాగానే కోడల్ని ఆనందంతో గుండెలకు హత్తుకుంది శారదమ్మ.

"నా కోరిక తీరుతుందే తల్లి." అంటూ కళ్ల నీళ్లు ఆర్పింది. "పూలు ఇచ్చేరు దేవి. తప్పక ఆడ బిడ్డ సంవత్సరం తిరిగి లోగా కలుగుతుంది." అన్నారు ఒకరు నమ్మకంగా.

"మా తోడికోడలుకు కొబ్బరికాయ ముట్టుకున్నారు. మగబిడ్డ కలిగాడు." అంది ఇంకొకావిడ.

"ఏపిల్ల అయితేనేం? ఏదో ఒకపిల్ల కలిగితే అదేచాల్ను." అంది శారదమ్మ. శ్యామల శారదమ్మ ఇంటికి వచ్చేరు. వెంకటమ్మ శ్యామలని వొక్క పని చేయనీయడం లేదు. ఆమె దేవి అయినట్లు భక్తి ప్రపత్తులతో మసులుకుంటున్నారు. కోటేశ్వరావు ఇల్లు కూడా బంధువులతో కిట కిట లాడుతూంది. అందరూ శ్యామల అదృష్టాన్ని పొగుడుతుంటే శ్యామలకి సిగ్గుగా వుంది. పెళ్లి అయినప్పుడు కూడా ఆమెకింత సిగ్గు కలగలేదు.

నారాయణ బాగ పొద్దుపోయేక ఇంటికి వచ్చేడు. శారదమ్మ ఆనందంగా ఎదురు వెళ్లింది.

"ఎక్కడికి వెళ్లేవురా అబ్బాయ్! ఇది విన్నావటరా: శ్యామలకు దేవి స్వయంగా పూలు ఇచ్చింది. అబ్బాయ్ రావా! రాము అన్నారు. మీరిద్దరూ! చూసేరా! ఇప్పటికి భగవంతుడు కరుణించేడు" అంది శారదమ్మ. శ్యామలకి అప్పుడే బిడ్డ కలిగి నంత సంబరంగా వుంది ఆమెకు. నారాయణ నవ్వి వూరుకున్నాడు. ఇరవయి ఏళ్ళనాటి పేద బ్రాహ్మణ పిల్లకి దేవి సాక్షాత్కారం కలగటం! ఆ దేవి దయవల్ల తమ సంసారంలో వున్న చిన్నలోటు తీరుతుందనుకోవటం! తల్లి నమ్మకానికి ఏమీ అన లేక వూరుకున్నాడు. కాని ఒకటి మటుకు నారాయణ త్రికరణ శుద్ధిగా నమ్మాడు. ఒకపూట కడుపునిండా తింటే రెండు రోజులు పస్తులు పడుకునుండే సంసారం వాళ్లది. ఏ దేవి మహిమ లేక పోతే ఇల్లా ఇంత వైభవంగా మందిరాలు కట్టించి పూజలూ, పునస్కారాలూ చేయగలుగుతారు?

సావిత్రి ఎక్కడ? తనెక్కడ? తనకేసి చూసిన చూపులో క్షణంలో సగం కూడ నిలవని ఆ దృష్టిలో తనని గుర్తించిందా లేదా? అన్న జిజ్ఞాసకు తావు లేనే లేదు. ఆమె ఆధ్యాత్మిక చింతనలో దేవతారాధనలో మునిగిపోయింది. ఇరవయి ఏళ్ళనాటి పసి మనస్సు కాదు ఆమెది. వేలాది భక్తుల తీవ్ర ఆవేదనలని క్షణంలో పటాపంచలు చేయగల స్తోమత ఆమె మనోభక్తివల్ల ఏకాగ్రతవల్ల సంతరించుకుంది. జనం మధ్యలో తిరుగుతూనే దేవతారాధన మానసికంగా ఏకాగ్రతా దృష్టితో సాధించింది. లౌక్యుల ముందు అలౌకిక శక్తుల ప్రదర్శనతో పేద మనస్సులని దైవ భక్తి వైపు మరల్చకలిగింది.

నారాయణకు కంటికి కునుకురావటం లేదు. రక రకాల ఆలోచనలతో మెదడులో నరాలు సుడులు సుడులు తిరుగుతున్నట్లు అనిపింపుతోంది.

ఎందరెందరో మహామంత్రులూ, జిల్లా కలెకర్లు, జడ్జీలు. పెద్దపెద్ద వ్యాపారస్థులూ వచ్చి 'శ్రీదేవి' ని సందర్శించి ఆమె దీవెన పొంది వెళ్లారు. దిన, వార, పక్ష, మాస పత్రికలన్ని 'శ్రీదేవి' మహిమలూ, తిరునాళ్లు జరిగిన తీరుతెన్నులతో ప్రత్యేక అనుబంధ సంచికలను ప్రచురించాయి. వారం రోజులూ నారాయణ దంపతులు, శారదమ్మ రెండు పూటలా 'దేవి' నామ సంకీర్తనంలో పాల్గొంటూనే వున్నారు. 'శ్రీదేవి' నారాయణ చూపుల్లో చూపుని నిలిపినప్పుడల్లా నారాయణ "క్షమార్హుడ" నన్నట్లు చూపులు దించుకుంటున్నాడు. వారం రోజులూ క్షణంలా గడిచి పోయాయి. శ్యామలకు శలవు అయిపోయింది. నారాయణకూ శలవు అయిపోయింది.

# 9

తెల్లవారుతూనే వెళ్లాలని నిర్ణయం అయింది. వూరిలో బాగా తెలుసున్న వాళ్లందరి ఇళ్ళకు వెళ్లి చెప్పివచ్చింది. శారదమ్మ సావిత్రిని తీసుకు "దేవి నిలయం" కు వెళ్లింది. భజన మందిరం వెనుకవెంపు పెద్దమేడ కట్టుకున్నారు శ్రీరామ దీక్షితులు గారు. పై అంతస్తులో శ్రీదేవి" వుంటుంది. ఆమె జపము తపము, స్నానపానములు అన్నీ అక్కడనే జరుపుకుంటుంది. భక్తులకు దర్శనం కోసం ఉదయం ఏడు గంటల నించి పదకొండు గంటల వరకు, సాయంకాలం ఆరు గంటల నించి రాత్రి పదకొండు గంటలవరకు దేవి నిలయనికి వచ్చి "శ్రీదేవి" మంటపంలో కూర్చుంటుంది. మామూలుగా రోజంతా ఆమె ఎవ్వరికి కనపడకుండా తన మేడలో తనకు కేటాయించిన రెండో అంతస్తులోనే గడుపుతూ వుంటుంది. ఆ మేడలో అవధాని, శాస్త్రుల్ల భార్యలు పిల్లలు త్రిపుర, బాలల భర్తలూ వాళ్ళ పిల్లలూ వున్నారు. శ్రీరామ దీక్షితులుగారు నిత్యమూ తనకై కేటాయించిన గదిలో భారతం, భాగవతం, రామాయణం మొదలయిన పురాణగ్రంధ పఠనం చేస్తూ పెద్దపెద్ద వేదపండితులకు ఆతిధ్యమిస్తూ వాళ్ళతో ధర్మ చర్చలు సాగిస్తూ సుఖంగా కాలం గడుపుతున్నారు. అవధాని, శాస్త్రీ దేవినిలయానికి ధర్మకర్తలుకా వ్యవహరిస్తూ, ఆదాయవ్యయాలని పరిచూస్తూ పండుగలు, ఉత్సవాలూ నిర్వహిస్తూ గడుపుతున్నారు.

దేవుళ్లమ్మకి నీరసం గుండె దడా తగ్గాయి. ఇంట్లో కోడళ్లూ, కూతుళ్లూ, అల్లుళ్లూ, కొడుకులూ మనుమలూ తిరుగుతూంటే ఆవిడకు తనమీద తనకే నమ్మకం కలగటం లేదు.

"రా శారదమ్మా! రా! ఎన్నాళ్ళకి దయ కలిగింది రంగాపురం మీద" అంటూ ఆహ్వానించింది శారదమ్మని.

"మీ వంట్లో నెమ్మదిగా వుందాండీ." అంది శారదమ్మ. కూర్చుంటూ. శ్యామల కుడా కూర్చుంది.

"నెమ్మదిగానే వుంది శారదమ్మా. నీ ప్రేమ ఆదరణ మేము మరువలేము. ముఖ్యంగా నా ఆడ పిల్లలంతా నీ పాలతోనే బ్రతికి బట్టకట్టారు. మనుష్యుల్లో దేవతవి శారదమ్మా నువ్వు! మా కష్టకాలంలో ఆదుకొన్నావు." అంది దేవుళ్లమ్మ.

"నేను చేసిందేముంది తల్లీ! మాకే ఆదరువు లేక వున్న వూరు వొదిలి వెళ్లి పోయేవాం. నా వంట్లో తగ్గింది. నారాయణకి ఉద్యోగం దొరికింది. ఇంక ఇటురావటానికి అవసరం లేదు. అవకాశం రాలేదు. అక్కడికి వెళ్ళినాక ఎన్నిసార్లో మీ గురించి విచారించే వాడు నారాయణ. సావిత్రి ఎల్లావుందో ఎల్లావుందో అని ఆరాట పడేవాడు కాని దేవి మూర్తి అయిన ఆ పిల్లకు మా




వల్ల అయ్యే ఉపకారం ఏమివుంటుంది? మా అమాయకం కొద్ది మేము దుఃఖపడేవాళ్లం!" అంది శారదమ్మ. దేవుళ్లమ్మ నవ్వింది దయగా!

"అంతా మేము నిత్యమూ కొలిచే రాజరాజేశ్వరి బాలా త్రిపుర సుందరీ దేవి దయ! మనదేమి వుంది. అంతా నిమిత్త మాత్రులము!" అంది దేవుళ్లమ్మ. శారదమ్మకు, శ్యామలకు పండ్లు తాంబూలం ఇచ్చేరు. కోడళ్లూ శారదమ్మకు సావిత్రిని చూడాలని వుంది. మున పట్లా తన ఒడలో కూర్చుని జడ అల్లించు కుంటుందా? శారదమ్మ శారదమ్మ అంటూండే సావిత్రి పిలుపు శారదమ్మ చెవిలో గుస గుస లాడుతున్నట్లు విన్పింపుతూంది. ఒక్కసారి దగ్గరగా దేవి పూజారిణిలా కాక మామూలు సావిత్రిలా తను చూడగలిగితే ఆ సామీప్యం తన మనస్సుకి ఎంత చల్లదనం కలిగించుతుందో! అంత కోరిక కోరగల అర్హత తనకేమి వుంది? ఒక్కసారి అడిగిచూద్దాము. అనుకుంది శారదమ్మ.

"శ్రీదేవిని ఇప్పుడు చూడటానికి వీలుపడదా." అంది శారదమ్మ.

"దేవి మంటపానికి వస్తూ వుంటుంది కదా. శారదమ్మ శ్రీదేవి కిప్పుడు పూర్వస్మృతి లేదు.

దేవి మూర్తి సాక్షాత్కారం అయినది మొదలు, ఆమె శ్రీదేవి" యేకాని సావిత్రికాదు. శారదమ్మ. కొత్తలో మేము ఎంత బెంగ పడ్డామో! కాని దేవి ఈ రూపంలో మా ఇంట వెలసి మాకు జన్మరాహిత్యం చేయగలదని ఊహించేందుకు అవకాశం లేదు శారదమ్మ. ఒకప్పుడు నాకు నేనే గిచ్చుకుని బ్రతికి వున్నానా. చనిపోయివున్నా- అన్న సంశయంతో పరీ లించుకుంటూ వుంటాను. ఈ కూతుళ్లూ అల్లుళ్లూ కోడళ్లూ కొడు



కులు మనుమలూ అంతా వున్నా[illegible] లేక కలగంటున్నానా! అని పించుతూ వుంటుంది. దేవి మంటపంలోకి వెళ్లి భజనలో కూర్చుంటే ఆ దేవీ మూర్తి ద[illegible]నంతో నా మనస్సా[illegible]ంచల్లారు తుంది. "అమ్మా సావిత్రీ! [illegible]న్నా పిలుపుకు చలి[illegible]చదు నా దేవీ! అమ్మా దేవీ అంటే ప[illegible]కుతుంది" అంది [illegible]వుళ్లమ్మ కన్నులు చమరింపగా చీర చెంగతో అద్దుకుంది. [illegible]దమ్మకికి సమంజసంగానే తోచింది. ఆ [illegible]న్యాసు భూతికి వశులయిన వాళ్ల కీపాశ విక సంబంధాలు జ్ఞాపకా[illegible]కి రావు. వస్తే ఇం[illegible] వాళ్లలో దివ్యత్వ మేముంటుంది? అనుకుంది శ్యామల. రాత్రి [illegible]దకొండు గంటలవరకూ దేవి మంటపంలో పురాణ కాలక్షేపం వి[illegible]వచ్చారు, వెంకటమ్మ శారదమ్మ శ్యామల[illegible] నారాయణకి ని[illegible] పట్టలేదు. ఏవేవో ఆలోచనలు చిక్కుపడి! దారాల్లా, ఏదో త[illegible]న. ఆరా టం. తెల్లవారి వెళ్లిపోతాడు త[illegible]. మళ్లీ రావాల్సిన అవసరం తనకేమీ లేదు, రాదు కూడా, ఇక్కడ్నించి వేగం వెళ్లాలనీ వుంది, వుండిపోవాలనీ వుంది, వుంటే ఆధారం ఏ[illegible]? చిన్న స్కూలు పెట్టి తనూ శ్యామలా నడపవచ్చును. [illegible]టకు తెరువు ముఖ్యంకాదు ఇప్పుడు తనకి. ఇక్కడవుంటే బాగ[illegible]ంటుందా. వుండకపోతే బాగుంటుందా. [illegible]ం చేయాలి. అరే! నారాయణ ఆశ్చర్య పోయేడు. అతను కోటీశ్వర్రావు ఇంటి వసారాలో మడత మంచం మీద పడుకు[illegible]ని లేడు. ఆలోచనల్లో నడుచు కుంటూ మందాకినీ సెలయేరు [illegible]క వచ్చేసాడు. దూరంగా సర్వీ చెట్ల కావల ఒంటరిపారి బాదం చెట్టువద్ద ఎవరో పలచని తెల్లని చీర మేలి ముసుగుతో నిలబడి[illegible]ట్లు కన్పించింది. మసక మసక వెన్నెల నీడల్లో విరబూసిన పా[illegible]జాత సుమసౌరభాల కెరటాలలో

ఆ మూర్తి ఎంతో నమ్రతగా వెన్నెల కిరణంలా వంపుగా నిల్చుని వున్నది, ఆ వెన్నెల కిరణం వెనకాతల పొడుగాటి సర్వీ చెట్లు నీడలు, చారలు చారలుగా వెన్నెల జాడలు, మందాకినీ [illegible]ల యేటి ఇసుక తిన్నెలు. దూర దూరంగా ఎక్కడో్న ఎవరో వింటూన్న గీతం. ఆ తోటలో నొకటి ఆరాధనా లయము, ఆ ఆలయములోని.......?

"ఎవరదీ.... అన్నాడు. ధైర్యంచేసి దగ్గిరగా వస్తూనా. నారాయణ. "నేనే నారాయణా." సావిత్రి గొంతు, మామూలు పిలుపు "మీరా?" ఒక్క అడుగు అసంకల్పితంగా వెనక్కు పడింది. నారాయణకు.

"ఆ మన్నింపు ఎందుకు నారాయణా. నేను సావిత్రిగానే వున్నాను. ఇప్పుడు శ్రీదేవి నికాను" అంది స్నిగ్ధ స్వరంతో.

"ఇల్లాగ.... ఇక్కడకు...." అన్నాడు నారాయణ.

"నిద్ర పట్టని రాత్రిళ్లు ఇల్లానోస్తూనే వుంటాను. నారా యణా. ఈ ప్రాంతం మనకి చిరపరిచితం కాదా. ఇన్నేళ్ళకు వచ్చేవు నువ్వు. నేను ప్రతిరోజూ ఎదురుచూసే రాత్రి ఇ[illegible] నాకు."

"అయితే? మరి...." సందేహంతో గర గరలాడింది అతని గొంతు.

"నీవు కనపడిన ప్రతిరోజు వోస్తూనే వున్నాను. [illegible] మాట్లాడాలనే నా ఆరాటం నీవు గుర్తించలేదు, మనమిద్దరి గంటలకి గంటలు ఇచ్చట కూర్చుని సూర్యాస్తమయం చూ[illegible] కబుర్లు చెప్పుకుంటూ కూర్చునే వాళ్లము."

"నన్ను. అప్పటి మాటలు.... మర్చిపోలేదా మీరు. బాధగా అన్నాడు నారాయణ,

"నువ్వు మర్చిపోయేవా. నన్ను." అంది సావిత్రి.

"లేదను-కోండి. కాని.... ఇప్పుడు.... ఇల్లాగ....

"మనస్సుని జో కొట్టటం తాత్కాలికం నారాయణా. అది ఎ[illegible]డో వొకప్పుడు లేచి మారాము పెడుతూనే వుంటుంది. అం[illegible] సులభం కాదు నారాయణా. మన మనస్సుని మనం అదు[illegible]లోకి తెచ్చుకోవటం...."

"మీరే అల్లా అంటే మామూలు మానవ మాత్రులు...

"నాలో ఏ ప్రత్యేకతా లేదు నారాయణా. నేనూ మామూ[illegible] మనిషినే. నాకీ దేవీ కవచం. ఉక్కుకవచంగా మారింది. మనస్సుని ఉక్కు పిడికిలితో పిండేస్తూంది. ఈ రక్షకవచం [illegible] ఆత్మని తినేస్తూంది నారాయణా. నేను నిస్సహాయిరాలను[illegible] వొక యువతిని మాత్రమే. నేనూ అతి సామాన్య మానవి[illegible] నన్ను నువ్వు నమ్ము నారాయణా అంది కాతర స్వరంతో సావిత్రి.


"నారాయణా! నారాయణా!" అతని చెవిలో ఆ గుస గుస పిలుపుతో చాలా చిన్నప్పటి ఆ పిలుపు! లేత లేత పెదవుల మీంచి నిర్మంగా నిర్మంకారంగా వెలువడే ఆ పిలుపు. నారాయణకు సావిత్రి మీద ఏంతో భక్తి భావం కలిగించింది.

"ఏం జరిగింది సావిత్రి! నీకే దేవత్వం ఎల్లా ఆవహించింది? నీకు ఆ దేవి సాక్షాత్కారం ఎల్లా కలిగింది? మేముండే రోజుల్లో నీవు పెద్దఉపవాసాలుండీ పూజా పునస్కారాలు చేసే వాళ్లు కారుకదా!"

"కూర్చో నారాయణా! స్థిమితంగా చెబుతాను. నా గురించి వివరంగా చెప్పుకోవాలనా, వినే హితులూ స్నేహితులూ ఎవ్వరూ లేరు. మహా సముద్రంలో ప్రయాణించే ఒంటరి పధికుడికి త్రాగటానికి నదీజలా లెక్కడ్నించి వొస్తాయి? చుట్టూ ఇంత మంది తల్లి తండ్రి అన్నలు వదినలు చెల్లెళ్ళు మరుదులు- వాళ్ళ పిల్లలు అందరూవున్నారు నా నోటి మాట శాసనంగా అమలు పరుస్తారు. నా కంటి చూపులోని దయకోసం తాపత్రయ పడుతారు. కాని, కాని, నేను చెప్పుకోగల విషయాలు విని అరాయించుకోగల శక్తి వాళ్ళల్లో లేదు. నారాయణా!" అంది సావిత్రి, నారాయణ విస్తుపోయాడు. ఇన్ని సంవత్సరాలుగా తన మనో పేటికలో భద్రపరచి ఆమె స్వగతాన్ని వినే అర్హత తనకే కల్పించిందా సావిత్రి? అంత కరుణ తన మీద? నారాయణా పులకించి పోయాడు. "సావిత్రి! నీవు ఇన్ని రోజులుగా నాకోసం ఎదురు చూచేవా? క్షమించు సావిత్రి. నీ పిలుపు అందుకునేటంత దగ్గిరలో లేను-" అన్నాడు నారాయణ కూర్చుంటూ.

"మనస్సులకి దూర భారాలుండవు నారాయణా 'గిరౌ మయూరో గగనే పయోదో లక్షేచభాను, జలేచపద్మాందిద్విలక్షసోమో, కుముదుత్పలావి, స్నేహేచబంధుర్న కదాపి దూరః' అన్నారు పండితులు, ఏ మనస్సు నిన్నిక్కడికి రప్పించింది. నా పిలుపు అందనంత దూరంలో ఉన్న నా మనస్సు పిలుపు నీ మనస్సుని తాకింది. శరీర ధర్మం వేరు మనో ధర్మం వేరు నారాయణా." అంది సావిత్రి ఆర్తిగా.

"సావిత్రి. నేను మరుడను. ప్రవాహ వేగంలో కొట్టుకుపోయె గడ్డిపోచను. నీ అంత విద్యావివేకం నాకు ఎక్కడ్నించి వస్తాయి. అమ్మ జబ్బుతో సతమత మయిపోయాను. భగవంతుని కృప వలన అమ్మని దక్కించుకో గలిగాను. ఇంక అక్కడ సంసార సాగరంలో మునిగి పోయెను. అప్పుడప్పుడు నీవు జ్ఞాపకానికి వచ్చేదానివి. పెద్దదానివయి వుంటావు. పిల్లలు జల్లలుతో పెద్ద సంసారివయి వుంటావు. అనుకునేవాడిని. శ్యామలకు పిల్లలు కలగలేదు. అమ్మ బలవంతం మీద దేవి కటాక్షం కోసరం బండలుదేరమంటె బయలు దేరాను. దేవి అనుగ్రహించిందని అమ్మ మురిసి పోతూంది." అన్నాడు.




"శారదమ్మని గుర్తు పట్టాను. నారాయణా. కానీ పలకరించటానికి తగ్గ ప్రాపంచికతలో లేను. అందువల్ల నేను ఆమెను పలకరించ లేదు. ఏమీ అనుకోకు నారాయణా."

"నీదయ కోసరం వచ్చిన వాళ్ళం. మేము ఏమీ అనుకోము. నీవు ఇంత దానివయినా పూర్వపు పరిచయంతో పలకరించడటమే నాకు చాలా సంతోషంగా వుంది. సావిత్రి "ఈ సంగతి నాకు జన్మంతా గుర్తు వుంటుంది. మా అమ్మ శ్యామల నిన్న సాయంత్రం మీ ఇంటికి వచ్చేరు. అమ్మగారు ఎంతో ఆదరంగా పలకరించేరుట సంబరపడి పోతూ చెప్పింది అమ్మ. ఇంతవాళ్ళయినా చిన్ననాటి స్నేహాను భవాన్ని గుర్తు పెట్టుకున్నారు. అందుకే మాకు ఆనందంగావుంది సావిత్రి," అన్నాడు.

"అసలు నేను దేవిని ఎల్లా అయినానో విను, ముందు. తర్వాత మాకుటుంబాన్ని పొగుడుదువు కానీ" అంది సావిత్రి. నవ్వుతూ "చెప్పు." అన్నాడు నారాయణ.

"నీకు మా సంసారం సంగతి తెలుసు కదా. మా నాన్న అయావారం చేసి తెచ్చిన సంబారాలతో ఆరుగురం తినాలి. మా అన్నలకి చదువులు రావు. పౌరోహిత్యాలు చేసేవారు. పౌరోహిత్యాలులేనప్పుడు ఎవళ్ళ కయినా నీళ్ళ కావిళ్ళు మోసేవారు.

"పట్నంపోదాము. అక్కడయితే రిక్షా బాడుగకి తీసుకుని త్రొక్కినా నాలుగు డబ్బులు కళ్ళ పడుతాయి. ఇక్కడ బ్రాహ్మణులం కూలిపనులుకి వెళ్ళదామన్నా ఎవరూ కూలికి పిలవరు. బ్రాహ్మణీకం మనకెందుకూ పనికిరావటం లేదు." అనేవాడు అవధాని అన్నయ్య. శాస్త్రి అన్నయ్య కూడా పట్నం పోదామనే అనేవాడు. "ఇక్కడ అయితే వుండటానికింత చోటు అయినా ఇచ్చేరు. చింతావారు గ్రాసం ఎవరిదయినా వాసం స్వంతం వుండాలన్నారు పెద్ద వాళ్ళు. మీరంతా సత్తానామా పిల్లలు పట్నం



# క్వీన్

కాపురం అయిదుగురు పిల్లలతో ఎల్లా కుదురుతుందిరా. దూరపు కొండలునునుపు అనుకుంటున్నారు. ఇక్కడ పళ్ళు అవీ కూరలనీ, పాలనీ, నీళ్ళనీ అన్ని ఎవరో ఒకరు ఇస్తూవుంటారు. అక్కడ అన్ని డబ్బుకీ మార్చుకుంటారు తప్ప దాన గుణం వుండదు వాళ్ళల్లో." అనేవారునాన్న. ఇల్లా నాన్నగారు అన్నయ్యలు స్థలం మార్పులో మల్లా పిల్లాలు పడు తూండగానే నేను బాలకూడ పెద్దవాళ్ళ మయినాము అప్పన్న దీక్షితులు గారని పట్నంలో మా నాన్నగారికి తెలుసున్న ఆయినవున్నారు. ఆయనకి అన్నగారి భార్య పోయినాదిట. నన్ను ఇస్తే అన్నగారికి ఇచ్చిపెళ్ళి చేయిస్తాను అంటూ వొచ్చేరు. న లు గు రు పిల్లలున్నారట ఆయనకి."

"అయితే, నీకు పెళ్ళి ప్ర యత్నలు చేసే వారన్నా మాట." అన్నాడు నారాయణ. నిర్వేదంగా నవ్వింది సావిత్రి.

"మా అన్నయ్యలు ఒప్పుకోలేదు. మా అమ్మ గారికీ ఇష్టంలేదు. నేను ఇష్టపడ్డాను."

"ఇష్టపడ్డావా?"

"అవును. ఏమంటె ఇష్ట పడక పోవటా'కి నాకు కారణం కన్పించ లేదు. ఇక్కడ నించి బయట పడటానికినాకు వివాహం చేసు కోవటం ఓకటే ఉపాయం. నలుగురు పిల్లలున్నారన్నారు. ఇక్కడ నలుగురికీ వంటావార్పు చూడటంలేదా? ఇంత తినటానికి వుంది. నలుగురు పిల్లల తండ్రి కట్టుకున్న ఆడదానిని తిండికి మాడ్చలేడు కదా. కాని మా నాన్న గారికి ఆయన రెండు వేలు ఇవ్వ జూపాడట. అది మా నాన్న గారికి కోపం తెప్పించింది. నేను పిల్లను సాలంకృత కన్యాదానం చేయలేక పోయినా డబ్బుకి అమ్ముకుంటానను కున్నారా. నా లేమిని ఎత్తి చూపే మీరు నా పిల్లకి ఏమి రక్షణ కల్పిస్తారు. డబ్బుతో నా పిల్ల సుఖ పడుతుందనుకోను. "అంటూ వచ్చేసారు. ఆ సంబంధం తప్పి పోయినందుకు మా ఇంట్లో అందరూ సంతోషించారు. ఆడ పిల్లని కాళ్లు కడిగి కన్యాదానాం చేయాలి. కాని ఎంత లేని వాడయినా డబ్బు పుచ్చుకోకూడదు. అని మా నాన్నగారు అన్నారు. అయిన అభిజాత్యం అల్లాంటిది."

"పూర్వం బ్రాహ్మణులు అలానేవుండే వారు. "సీతా రామాభ్యాంనమః" అంటూ పరమ శివునిలా నుదుట విభూతి రేఖలతో గుమ్మం ముకదు నిలబడిన సద్బ్రాహ్మణుని ముందు మోకరించి వారి స్వయంపాకం సమర్పించుకునేవారు. వొక జాతిని ఒక జాతి హెచ్చుగా చూడటం కాని కించపరచటం కాని జరిగేది కాదు. సంఘంలో ప్రతివృత్తికీ గౌరవం వుంది. వృత్తినీ వృత్తి పరంగా ఏర్పడిన జాతినీ గౌరవంగా చూడాలి. అనే దృక్పధం రోజు రోజుకీ క్షీణించిపోతున్నది. బ్రాహ్మణులు అంటే బోడి బాపనవాళ్లు అనీ తద్దినాలు పెట్టటానికీ పెట్టించుకోటానికి బ్రాహ్మణత్వం అనీ మరి దేనేకీ పనికిరారనీ నిష్కారణంగా మాట్లాడుతున్నారు ఇప్పుడు."

"ఇంకో చిత్రం ఏమిటంటే బ్రాహ్మణులం అని చెప్పుకుందుకు సిగ్గుపడుతున్నారు చాలమంది. ఎందుకంటే ఆ కులం వాళ్ళ కాళ్ళకి బందాలు పడుతున్నది, ఏ రంగంలోనూ ముందుకు నడవనీయటం లేదు. అన్నం నీళ్లు పుట్టటం లేదు ఆ కులం వాళ్ళకి." అంది సావిత్రి.

"అంతే కాదు. వాళ్లు కూడా తమ ప్రత్యేకతని నిలుపుకోవటానికి ప్రయత్నించరు. కాస్త నాలుగు వేళ్లూ తడుముకోకుండా నోట్లోకి వెళ్తున్నాయంటే త్రాగుడుకో,వ్యభిచారానికో బానిసలై పోతున్నారు. వాళ్లల్లో వాళ్లకు కట్టుబాటు వుండటం లేదు." అన్నాడు నారాయణ.

"సరే అల్లా ఆ సంబంధం వీగిపోయిన కొత్తలోనే నాకీ దేవి పీఠం వచ్చింది."

"అవును. అసలు విషయం మరిచి పోయేను. జపం విడచి లోట్టల్లో పడ్డట్లు. ఇంతకీ ఎల్లా నీకీ నిష్ఠ నియమాలు అలవాటు అయినాయి?" అన్నాడు.

"ఇప్పుడే నువ్వు అన్నావు. బ్రాహ్మణులు బ్రాహ్మణత్వం నిలుపుకోవటం లేదని. నాకూ మా కులం మీద గౌరవం లేదు నారాయణా. కనీస సుఖసంతోషాలులేని జీవితం ఎందుకు? గొప్పలు ఎందుకు? ఆధ్యాత్మికత యెందుకు? ఇహంలో ప్రాణాన్ని శుష్కింప చేసుకుని, ఎక్కడో కంటికి కానరాని పరంలో మనకోసం అపార సుఖ నిధులున్నాయని భ్రమచెందటం వెర్రికాదా. ఇక్కడ ఈ లోకంలో ఈ జీవసంలో చకచక కాలం




గు[ర]ంలా పరిగెడుతూంది. ఇందులో మనం ఏమి సాధించాము? ఏమి ఆనందించాము? అని తల్చుకుంటూంటే మనకి ఏమీ కనపడదు. అంతా శూన్యం."

"మనం చాలా సాధారణ మనుష్యులం. అంతంత ఆలోచనలు మనికెందుకు వస్తాయి. సాధారణ మనుష్యుల కోవలోంచి అసాధారణతకు ఎదగాలంటే ఒక నిర్ణీత కాలం వ్యయం కాక తప్పదు." అన్నాడు నారాయణ.

## 10

చాలా అందమయిన ప్రభాత సమయం అది. మందాకినీ సెలయేరులోంచి సూర్యుడు అరుణారుణ వర్ణంతో పైకి లేస్తున్నాడు. ఆకాశంలో అక్కడక్కడ చిన్నచిన్న మబ్బు తునకలు దూదిపింజలల్లా దూర దూరంగా పరుగులు తీస్తున్నాయి. రాత్రంతా కొట్టికురిసిన మేఘరాజు అలసట తీర్చుకుంటున్నాడు. గాలిరాజు మేఘరాజుని ఆకాసం నలుమూలలకూ పరుగులు పెట్టించుచున్నాడు. చింతావారి మామిడితోట వెనక వైపున సావిత్రి వడిపోయిన కూరపాదులని పందిళ్లకు చుట్టబెట్టుతో, ఆది త్రిపుర బాల సాయం చేస్తున్నారు. అవధానీ, శాస్త్రీ స్తోత్రాలు చదువుకుంటూ కదురు మీద జంధ్యాలకు దారం వడుకుతూ తోటలో అటూ ఇటూ తిరుగుతున్నారు. రయ్యిమంటూ రెండు ఫియట్ కార్లు వచ్చి తోట ముందర వెదుళ్ళ గేటువద్ద ఆగి "బయ్యి బయ్యి" మంటూ హారన్లు కొట్టాయి. అవధానీ, శాస్త్రీ పరుగుపరుగున గేటువద్దకు వెళ్లారు. తోట యజమాని చింతా వెంకట లక్ష్మీనృసింహరాయడు ఆయన తోడల్లుడూ ఇంకా ఇతర ముఖ్య బంధువులూ వచ్చేరు. అందరూ ఆడంబరంగా అట్టహాసంగా వున్నారు. "అయ్యో అయ్యో! తమరే స్వయంగా దయచేసారేమిటి. కాకిచేత కబురంపితే మేమే వద్దుము కదా!" అంటూ అవధానీ, శాస్త్రీ నూతి వద్దకు వెళ్లి నీళ్ళుచేది తెచ్చి ఇచ్చారు. అందరూ పెద్ద అలిసిపోయినట్లు ఉస్సురుమంటూ కాళ్ళూచేతులూ, ముఖాలూ కడుగుకొని లోనించి తెచ్చివేసిన బల్లమంచం మీద కూర్చున్నారు. శాస్త్రి లేత కొబ్బరికాయలు కోసి తెచ్చిచ్చాడు? అందరూ కొబ్బరినీళ్ల తీసుకున్నారు.

"మామిడి చెట్లు బాగా ముదిరాయి. సంవత్సరానికి అయిదారు వేల కాయలు వస్తాయి. జీడిమామిడి చెట్లు ఇప్పుడిప్పుడే కాపుకి వచ్చేయి. నిరుడు పది కుంచాల జీడిపిక్కలు అయినాయి ఇంకా సపోటా, జామ, రేగు, కాశీరేగు అన్నీ వున్నాయి. రెండు గజనిమ్మచెట్లు, దానిమ్మ, బత్తాయి, నారింజ, కమలా ఫలము అన్నీ వున్నాయి. మీకు ఏసీజన్‌లో ఆపళ్ల సమృద్ధిగా కాస్తాయి" అన్నాడు లక్ష్మీనృసింహ రాయుడు.

"ఏమిటి అన్ని వివరాలు దయచేస్తున్నారు!" అన్నాడు అవధాని.

"వీరు మా తోడల్లుడిగారి మేనల్లుడు. ఈయనకు ఒక తోట కొనాలని ఉబలాటంగా ఉన్నదంటేను మనతోట చూపింతు తున్నాను. నాయనగారు లేరా ఇంటిలో" అన్నాడు. "లేరండి! అయితే తోట మార్చివేసే ఉద్దేశ్యం వున్నదా? తమరికి" అన్నాడు అవధాని.

"అయినవాళ్లు కావాలంటున్నారు కదా అని ఇద్దామనుకుంటున్నాను. నాకుదానిని వదులుకోదగిన అవసరం లేదు." "మీరిక డ్నే వుంటారా?" అన్నాడు తోట కొనదలచిన కోటగిరి. నడివయస్సు మనిషి. దృఢంగా వున్నాడు. ఖద్దరులాల్చీ, కండువా సన్నటి పొందూరు ఖద్దరు జరీపంచె ధరించాడు. చేతులకి పది వేళ్లకీ ఉంగరాలున్నాయి. నల్లగా ఎత్తుగా వున్నాడు. వదనంలో మృదుత్వం లేదు. ధన గర్వంతో కరకుగా వుంటుంది చూపు.

"అవునండి. ఈ తోటని కనిపెట్టుకుని వుంటున్నాము" అన్నాడు నమ్రతగా శాస్త్రి.

"ఏదో బ్రాహ్మణ సంసారం గుట్టుగా వుంటున్నారు. వీళ్ల వుంటున్నారు కనుకనే వూరిలోని రాలుగాయి పిల్లలు కాయకసరూ చెల్లాచెదరు చేయకుండా ఫలితానికి వస్తున్నాయి" అన్నాడు నృసింహరాయుడు.

"వీళ్ళకి పిల్లా జెల్లా బాగానే వున్నారు. పళ్లూఫలాలు దొరుకుతుంటే కాపలా ఎవరికోసం కాస్తారు. అయిదుగురు పిల్లలు బ్రతకాలంటె ఎంత సంపాదన వుండాలి" అన్నాడు కోటగిరి. శాస్త్రి గుండెల్లో ముల్లు గుచ్చుకున్నట్లు అయింది. కాని అవధాని చేయి అసంకల్పితంగా శాస్త్రి భుజంమీద వడింది. ప్రేమగా నిమిరింది ఆ చేయి భుజాన్ని. శాస్త్రి నిగ్రహించుకున్నాడు. తోటంతా కొబ్బరి కాయలూ, పునాసమామిడి కాయలూ, బత్తాయి పళ్లూ, జామపళ్లూ కోసి కారుల్లో పెట్టారు పిల్లలు. వెళ్ళబోతూ వసున్నట్లు లోపలికి మళ్లి వచ్చాడు నృసింహరాయుడు. "ఏమిటి" అన్నట్లు చూసేరు మగపిల్లలు. నృసింహరాయుడు తాపీగా "అవధానీ. ఆ అమ్మాయి ఎవరు?" అన్నాడు.

"మా పెద్ద చెల్లాం : సావిత్రి" అన్నాడు అవధాని.

"ఏమూరు ఇచ్చేరు" అన్నాడు. సావిత్రి లోపలికి తప్పుకుంది.

"ఇంకా ఏమీ నిశ్చయం చేయలేదండి. మా నాన్నగారు అదే ఆలోచించుతున్నారు"

బాగా తయారయిందే. అవధానీ, మనలో మనమాట. మీరు చాల ఇబ్బందుల్లో వున్నట్టున్నారు. ఈ తోట అమ్మకం జరిగిందంటే మీకు ఈ మాత్రం ఉండేచోటు కూడా వుండదు. తెలుసునా?"

అయ్యా. అదే నాకు భయంగా వుందండి. మీకు తోట అమ్మకం అవసరం లేదు కదాండి. ఒకవేళ అమ్మినా ఆ బాబు గారికి చెప్పండి. మీకు లాగే ఆయనకీ నమ్మకంగా తోటలోంచి ఒక్క పిందె అయినా కంచె దాటకుండా అప్పచెబుతాము."

"కోటగిరి తోటలో బంగళా వేసుకుని కాపురం వుందామనుకుంటున్నాడయ్యా. కాదు. కోటగిరి కళ్లు మంచివి కావు. మీకా ఆడపిల్లలున్నారు. అరటి దువ్వల్లా ఇట్టె ఎదిగి కూర్చుంటారు.

"అయ్యా." అన్నాడు అవధాని.

"అందుచేత మీరు మకాము పట్నంలో పెట్టెయటం మంచిది. అక్కడ పిచ్చుకల్ని ఎలా ప్రవర్తింటుతున్నా పట్టించుకునే నాధుడుండడు."

"అక్కడ మాకు ఏమి ఆధారం వుందండి." "ఇక్కడ మటుకు ఈ తాటాకుకొంప తప్ప వేరు ఆధారపు ఏముంది? మీ నాన్నగారు ఇప్పుడు చేస్తున్నపనే అప్పుడూ చేస్తారు."

"మరి వుండటాని తావు ఎవరిస్తారు?" "నేను అదేకదా చెప్పవస్తు: వుండటానికి నేను ఏర్పాటుచేస్తాను. మీ సంసారం గుట్టుగా వదుపుకోండి."

"అలాగే నండి! ముందునించి మీరే మాకు ఇంత నీడ నిస్తున్నారు...." వినయంగా అన్నాడు అవధాని.

"మీరు దేనికీ ఇబ్బంది పడనక్కర్లేదు. కోదండరామస్వామి ఆలయానికి ట్రస్టీ మాపెద తాతయ్యగారి కూతురు మరిది. నేను నించోమంటె నిలబడతాడు. కూర్చోమంటే కూర్చుంటాడు. అతనితో చెప్పి మీకు అర్చకత్వం ఏర్పాటు చేయిస్తాను."

"సుబ్బరామావధాని వున్నారు కదండి?"

"అతనికి ఎనభయి నిండుతున్నాయి. పుట్టెడు చెముడు అతనికి. కొడుకు కిరస్తానంలోకి మారి వూరువదిలి పోయాడు. కూతురు పిల్లల్ని పోషిస్తున్నాడు. మనుమలు దేనికీ పనికిరారు. పొట్టకోస్తే అక్షరం లేదు. కూతురు పగలు మడిమడి అంటుంది. రాత్రిళ్లు దడిదడి రమ్మంటుంది. అలాంటి వాళ్లని పోషించుతున్నాడు. అతన్ని యెలా అర్చకత్వంలో వుంచగలం. తప్పించేస్తాను. ఇన్నాళ్లూ ఏదో వృద్ధబ్రాహ్మణుడు అని వూరుకున్నాను అనుకో."


"సరేలెండి." అన్నాడు అవధాని. సుబ్బరామావధాని అవస్థలు వీళ్లకి తెలియనివి కావు. తోటి బ్రాహ్మణుడి కూటిలో మన్ను పడవేయటం వీళ్ళకి అభిమతం కాకపోయినా తమకీ ఏదో ఒక ఆధారం దొరుకుతుంది కదా అని తలాడించాడు అవధాని. శాస్త్రికిదంతా తికమకగా అన్పించుతోంది. వున్నట్లుండి ఈయనకి తమ కుటుంబంమీద ఇంత దయ యెందుకు కలిగిందా! అన్న సందేహంతో శాస్త్రి మనస్సు చెరువులోపడ్డ ఎలుకపిల్లలా గిజగిజ తన్నుకుంటోంది.


"రేపాదివారం నాకు పనుంది. వచ్చే ఆదివారం వస్తాను మళ్లీ!"

"అలాగే నండి." అన్నాడు అవధాని.

"చాల దాహమేస్తున్నదయ్యా. మజ్జిగ తేట ఏమన్నా వుంటే నిమ్మకాయ రసంపిండి తెమ్మను" అన్నాడు. శాస్త్రి కిదంతా కట్టుకథలా తోస్తూంది. అంతటి లక్షాధికారి తమతో ఇంత సేపు నిలబడి మాట్లాడటమే కాకుండా ఎంతో ఆప్యాయతగా బంధువులా కలిసిపోదామను కోవటం వింత అన్పించింది. శాస్త్రి లోనికి వెళ్లాడు. మజ్జిగ తేటలో నిమ్మరసం పిండించి తేవటానికి.

"అవధానీ! నీతో నా మనస్సు విప్పి ఒక్కమాట చెబుతాను. మనిద్దరికీ తప్ప మూడో మనిషికి ఈమాట తెలియనివ్వకూడదు." ఆ సన్నిహిత్యానికి అచ్చెరువు పొందాడు అవధాని.





"సెలవివ్వండి. మీరెక్కడ నేనెక్కడ." అన్నాడు.

"నాకు నిజంగా దాపరంవేసి కాదు. మజ్జిగ తెమ్మంట. శాస్త్రిని లోపలికి పంపాల్సిన సాకు కోసరం."

"అయ్యా" అదేమిటో ఈ రహస్యం తనకొక్కడికే చెప్పాల్సిన అతిరహస్యం విందామని తహతహ లాడాడు అవధాని.

"మీ పెద్ద చెల్లాయి అపరంజి బొమ్మలావుంది. మీలాంటి పేద బ్రాహ్మణుల ఇంటిలో పుట్టవలసిన పిల్లకాదు. చాలా మంచి పిల్ల."


"అయ్య."

"ఆ పిల్లకు తేటు గావాలంటే మంచిఅండ రావాలి. సుఖపడాలంటె మంచి భర్త కావాలి. మీ అండన వుంటే ఆ పిల్లకి సరయిన వయసు వారితో పెళ్ళికావటం కలలోని వార్త. మూడోపెళ్ళి బ్రాహ్మణుని కట్టుకుని మడిబట్టలతో పూజా పునస్కారాలతో వ్రతాలతో వంట ఇంటిలో పడి మగ్గిపోయి వయస్సుని బలవంతంగా తొక్కిపెట్టటం తప్ప ఆపిల్లకి లభించే సుఖసౌఖ్యాలేమీ వుండవు. మీరు ఆ పిల్లకోసరం ఏమీ చెయ్యలేరు"

"అయ్య. నిజమేనండి." అన్నాడే మనసులో తోచక.

"నెలకింత అని ఏర్పాటు చేస్తాను. దేశంలోవున్న అందమయిన ప్రదేశాలన్ని తిప్పి జీవితం అనుభవించటం నేర్పుతాను. ఆ పిల్లని నాకు వదిలెయ్యండి. నీకు కోవెల్లో అర్చకత్వం ఏర్పాటు చేస్తాను. పట్నంలో మీసంసారం గురించి ఎవరికీ అక్కర్లేదు. తల్లి నలుగురుపిల్లలు సుఖంగా వుంటారు. ఆ అమ్మాయిని చూడగానే నాకు ఆఅమ్మాయిని ఏదో విధంగ సుఖపెట్టాలి అన్న తాపత్రయం కలిగింది. నిజంగా ఆపిల్ల పూర్వజన్మ సుకృతం. కాబట్టే నాకింత అవ్యాజానురాగం కలిగింది. ఆపిల్ల వేరుగాదు నాకు. నా శరీరంలో ఒక భాగంగా అన్పించుతోంది. మీ కుటుంబానికి దీనావస్థ తొలగిపోయే రోజు వచ్చింది. ఇవ్వేళ మీ చెల్లాయి లేచినవేళ మంచిది. నేను బయలుదేరిన వేళ మంచిది. నాకిలాంటి అభిమానం కలిగింది. నేను చెప్పినమాట మననం చేసుకో. మూడో మనిషికి మన నిర్ణయం తెలియాల్సిన అవసరం లేదు. అలాంటి అవకాశం కలగకుండా నేను జాగ్రత్త పడుతాను. వివేకంగా ఆలోచించు, నీకూ కోవెల్లో అర్చకత్వం వస్తుంది. సదాచారులయిన కుటుంబంలోని అమ్మాయిని పెళ్లి చేసుకుని సంసారం గడుపుకోవచ్చును. అమ్మా నాన్నగార్లని పెద్దవయస్సులో ఆదుకోవచ్చును. చెల్లెళ్లకీ తమ్ముడికీ వున్నంతలో చక్కని విద్యాబుద్ధులు చెప్పించి ఒక ఇంటి వాళ్ళని చేయవచ్చును. నాకేమిటో ఆ పిల్లమీద అనురాగం పరిశక్యంగా వుంది. అందుచేత మొత్తం మీకుటుంబానికంతటికీ సాయపడాలన్న ఉద్దేశ్యం కలిగింది." అంటూ అవధాని భుజం మీద చేయివేసి నొక్కాడు. ఉక్కు పిడికిలిగా వుంది. యాభయి నాలుగేళ్ల ఆయన చేయి. అరచేతిలో వెన్నముద్ద వుంచి కుంపటి మీద పెట్టినట్లు వుంది. అవధానికి తాటాకుల ఇళ్లు అంటుకుంటుంటే ఉద్ధరిస్తాడు నీళ్లు అభికరించినట్లు వుంది. చిన్నకుండే పిల్లకి అన్నంపెట్టి గరిక చిగుళ్లమేపి కుక్కముందు వుంచినట్లు అయింది. పేదరికం అనేది ఒక రూపమా? శాపమా? లేక వరమా. అలాగే అందంగా జన్మించటం ఒక పాపమా? శాపమా? లేకవరమా? సావిత్రి అందమయిన ఆడపిల్ల అవటం ఆమెపట్ల యెలా పరిణమించుతుంది? ఏది మంచి? ఏది చెడు? ఏది నీతి? ఏది అవినీతి?!

"పంతులూ. ఏమిటలా బిగుసుకుపోయావు? అదృష్టదేవత జీవితంలో యెవరికయినా ఒకసారే తలుపు తడుతుంది. అప్పుడే తలుపు తెరిచి ఆ దేవతని నాదరంగా ఆహ్వానించాలి. సిరిరాపైన కాలు అడ్డం పెట్టటం విజ్ఞతకాదు. మిన్ను విరిగి మీద పడినట్లు బేలపడకు. కోటికి పడగెత్తిన వాడ్ని. మిమ్మల్ని పైకిలేవనెత్తటం నాకు కష్టంకాదు. నా అండన మీరు సుఖంగా బ్రతకటం మీకు నీచకం కాదు. ఏది ఏమయినా మీకు కావాలంటే పదిహేను రోజులూ ఆలోచించుకొందుకు అవకాశం ఇస్తున్నాను. నాకు ఆ అమ్మాయి కావాలనిపించుతోంది. బలవంతం ఏమీ లేదు. నాకు కావాలంటే ఇంతకంటె అందెగత్తెలు, విద్యావంతులు, ధనవంతులుకూడా కాళ్లమీద పడతారు. కాని ఆ అమ్మాయి అదృష్టం కొద్ది నాచూపు ఆమెమీద లగ్నం అయింది. వస్తాను." శాస్త్రి మజ్జిగతేట తయారించి తెచ్చేలోగానే ఆయన వడివడిగా కారు వద్దకు నడిచాడు. నిశ్చేష్టుడై నిలిచిన అవధానిని నా




# యు సర్టిఫికేట్

గ్లాసులో మజ్జిగతేట తెచ్చిన శాస్త్రి చురుగ్గా చూసేడు. వెళ్ళిపోతున్న వేంకటలక్ష్మి నృసింహరాయుడు గారినీ చూసేడు.

"వెడుతున్నాడా! దాహం అక్కర్లేదా!" అన్నాడు శాస్త్రి.

"ఆయన దాహం తీరేదికాదురా!" అన్నాడు అవధాని.

"అన్నయ్యా! ఆయన తో, అమ్ముతున్నాడని దిగులు పడుతున్నావా! ఏలుబడికి ఊళ్లలేశ కాని ఆయవారానికి ఊళ్లలేవా! కుంతీదేవి అయిదుగురు పిల్లలతో ఊళ్లు తిరగలేదా! నీకేం భయం లేదు. రేపే పట్నం వెళ్ళి చిన్న దూడలపాక అయినా చూసివస్తాను. రిక్షా తొక్కి అయినా మనల్ని మనం పోషించుకో వచ్చును. మిథ్యా గౌరవాన్ని మందాకినీ ఏరులో తర్పణంగా వది లేద్దాం!" అన్నాడు శాస్త్రి.

"నాకాభయం ఏమీ లేదు పద లోపలికి." అన్నాడు అవధాని, సావిత్రి ఎక్కడా కనబడ లేదు. ఇంటిలో అంతటా తిరిగేడు.

"సావిత్రి ఏదే అమ్మా!" అన్నాడు. ఆడపిల్లలిద్దరూ చావ మీద పడి నిద్రపోతున్నారు.

"పెరట్లో వున్నట్లుంది చూడు," అన్నదావిడ. అవధాని పెరటివెంపు వెళ్లాడు. సావిత్రి నూతిచప్టా మీద బట్టలుతుక్కునే బండమీద కూర్చుంది. సూర్యుడు నడినెత్తి మీదకు వచ్చేడు. అపర్ణాహం తిరుగుతూంది.

"ఒంటరిగా ఇక్కడేం చేస్తున్నావ్" అన్నాడు అవధాని.

"బయటపడే దారి వెతుకుతున్నాను."

"సావిత్రి!" అన్నాడు అవధాని.

"అన్నయ్యా! నేనంతా విన్నాను. ఆయన దృష్టి నామీద పడటం ఒక విధంగా మన అదృష్టమే అన్నయ్యా. నాకేం కష్టం కాదు! అంత అనురాగం ఒలకబోసేవాడు నన్ను పువ్వులా చూస్తాడని నమ్మకం నాకుంది. ఆయన నిర్ణయం మూడోమనిషికి తెలియనవసరం లేదన్నాడు. కాని ఆ మూడోమనిషికి అంగీకారం అవుతుందో అవదో తెలుసుకోవలసిన అవసరం ఆయనకి అక్కర్లేదనుకున్నప్పుడు, ఆయన నిర్ణయం వెనకాతల ఆయన బలమైన నిశ్చయం కూడా దృఢంగా నిలబడే వుంటుంది!"

"అమ్మా! సావిత్రి!" అన్నాడు అవధాని కంపరంగా.

"భయపడకు, త్రికాలాలూ సంధ్యవారుస్తావు! నేను పెళ్లి అయితే అత్తవారింటికి వెళ్లాల్సినదానినే కదా! ఇదే పెళ్లి అనుకుంటాను. అగ్ర కులంలో పుట్టినందుకు లేకిపనులేమీ చేయను, ఆయన చెప్పినట్లు నడుచుకోవటంలో నా సహకారం నీకు వుంటుంది అన్నయ్యా" అంది సావిత్రి. అవధాని సావిత్రి కళ్ళలోని వెలుగును చూసాడు! ఈ పిల్ల తన చెల్లాయేనా? చందమామని చూపించి గోరుముద్దలు తినిపించి తోటంతా ఎత్తుకుని తిరిగే ఆ బుల్లి బుల్లి అమ్మాయేనా! కుటుంబం కోసం అగ్నిని చీర చెంగుకు కట్టుకుని ఒడిని నిలుపుకుంటానంటోంది. ఈ విపత్తు నించి ఈ పిల్లని తాము రక్షించుకోలేరా! దారి ఏది? ఏంచేయాలి? తాము నిరుపేద బ్రాహ్మణులు. వాళ్లు కరకుదనం, మొరటుదనంతో ధనమదంతో ఉయ్యాలలూగుతున్నవారు. అమ్మా; భగవతీ! నిన్ను నమ్ముకున్నాము. మా మనస్సుకి నచ్చని పనినుంచి తేలిగ్గా తప్పించుకునే ఉపాయానికి స్ఫూర్తినివ్వు తల్లీ! మౌనంగా సావిత్రి తలని గుండెలకదుముకుని ఆక్రోశించాడు అవధాని!

"నాకేమీ భయం వేయటంలేదు అన్నయ్యా నీవేమీ దిగులు పడకు" అంది సావిత్రి బింకంగా. కాని ఏదో దిగులు ఆమెని తినివేయసాగింది.

అమ్మా! సావిత్రి, యమధర్మరాజునే నీ యుక్తితో పరాజితుడ్ని చేయగలిగావు. నీఅంశ ఒకటి మా చిట్టిసావిత్రికి ఇయ్యి. ఆ పిల్లకు ఉపాయంతో అపాయం దాటకలిగే మనో నిబ్బరం ఇయ్యి" అన్నాడు అవధాని. మర్నాటినించీ వారంరోజులవరకూ అవధానీ, శాస్త్రి, శ్రీరామదీక్షితులూ బాలా త్రిపురా అందరూ రంగాపురం ఇంటింటికీ గంటకీ, రెండు గంటలకీ మా సావిత్రి వచ్చిందా, మా అక్కయ్య వచ్చిందా, మా అమ్మాయి కనబడిందా, అంటూ అడగటం మొదలుపెట్టారు. మొదట్లో ఆ పిల్ల ఎవళ్ళ ఇంటిలోనో ఒకళ్ళ ఇంటిలో వుండే వుంటుందని వూళ్లో వాళ్లు అంత పట్టించుకోలేదు. తర్వాత్తర్వాత అందరూ కలిసి వెదకటం మొదలు పెట్టారు. మందాకినీ సెలయేరు ఒడ్డున సరుగుడు చట్లమధ్య ఉన్న జువ్విచెట్టు వద్ద జుట్టు విరబోసుకుని కళ్లు మూసుకుని వున్నది సావిత్రి. గొడ్లని తనే కుర్రాళ్లు ఆనందంతో పరుగులు పెట్టి వూళ్లోవాళ్లకి చెప్పారు. వాళ్ళంతా దీక్షితులవారికి కబురు చేసారు, అందరూ సావిత్రి కోసరం వూరిబయట వున

సర్విలోటలోకి వెళ్లారు. "అమ్మాయ్. సావిత్రీ." అంటూ దేవుళ్ళమ్మ సావిత్రిని తన గుండెలకు పొదువుకోబోయింది. దూరంగా నెట్టేసింది,


"అక్కా ఇంటికి రా అక్కా. నువ్వు అన్నం తిని ఎన్ని రోజులయింది. రా అక్కా.' అంటూ చెల్లెళ్ళిద్దరూ సావిత్రి చేయి పుచ్చుకుని లాగారు. సావిత్రి వాళ్లనీ దూరంగా నెట్టేసింది. బావురుమని ఏడ్చేసారు చిన్న పిల్లలు.


"సావిత్రి. నేనమ్మా. నీ నిర్భాగ్యపు తండ్రిని. కాస్త కన్నువిప్పి చూడు తల్లి, ప్రేమగా, ఆర్తిగా అన్నాడు శ్రీరామ దీక్షితులు: "ఊ. నన్ను విసిగించకండి. నా తపస్సుకి భంగం కలిగించకండి." అంది సావిత్రి. జనం వింటున్నారు.

"నీకీవయస్సులో తపస్సేమిటే వెర్రిపిల్లా. ఇంటికి రామ్మా ఇంటిలోనే చేసుకో ఆ తపస్సేదో" అన్నాడు తండ్రి. సావిత్రికి వెర్రికోపం వచ్చింది. జాకెట్టు, చీర పరపరమని చింపేసుకుంది, కోపంతో గుడ్లెర్రచేసింది.

"నాకు ఇల్లా, ఇల్లుకూడా వుందానాకు. నాకు ఇల్లు చూపించండి. అందులోనే వుండి తపస్సు చేసుకుంటాను. చూపించండి, ఈ భూగోళంలో నాకు వుండటానికి చోటే లేదు. నన్ను సమాధి చేస్తారా. మూర్ఖుల్లారా చిన్న రామమందిరమున్నా లేని వూరువూరా, శ్మశానంతో సమానం. వెర్రిపీరులు మీరు. నాకు ఇల్లు చూపించుతారా. ముందు మీ ఆత్మలు మీ శరీరం అనే ఇంటిలో నవనాడులనే గుమ్మాలతో తలుపులు బంధించబడి వున్నాయి. ఆ తలుపులని బార్లా తెరవండి. మీ ఆత్మలని భగవచ్చింతన వెంపు పరుగులెట్టనీయండి. మీ ఆలోచనల తలుపులు తెరుచుకోండి. వచ్చింతన సదనం చేసుకోండి." అంటూ గట్టిగా మాట్లాడసాగింది సావిత్రి. ఆమె ముఖంలో ఉగ్రతని చూసి భయపడ్డారు జనం.

"మా అమ్మాయికేదో గాలి పట్టింది" అంటూ దేవుళ్లమ్మ భయపడి ఏడవసాగింది.




"నేనిక్కడనే వున్నాను. పైకి తీయండి. మీకే మంచి జరుగుతుంది. ఎన్నేళ్లు నన్ను మట్టిలో పూడ్చిపెడతారు! పైకి తీయండి!" కళ్లు మూసుకునే అవరసాగింది సావిత్రి. వూరి వాళ్ళంతా సావిత్రి కూర్చున్న జువ్విచెట్టు ప్రక్కన గునపాలతో త్రవ్వటం మొదలు పెట్టారు. రెండు మూడు అడుగులైనా పూర్తి కాకుండానే గునపానికి ఠంగు మంటూ తగిలింది దెబ్బ! అందరూ భయాందోళనలతో చూస్తూండగా రెండు అడుగుల ఎత్తు గల మహిషాసుర మర్దని విగ్రహం పైకి తీసారు, చాకలి పోలయ్యా అవధానీనూ. పెద్ద పెద్ద జువ్విరెమ్మలు విరిగి క్రింద పడ్డాయి. పెద్ద పెట్టున గాలీవానా వచ్చేయి, అందరూ ఆ విగ్రహాన్ని తీసుకు వచ్చి దీక్షితుల వారింట్లో ప్రతిష్ఠించారు. సావిత్రి మామూలుగా మాట్లాడడం మానివేసింది. ఉదయం సాయంకాలం స్నానం చేయటం, దేవి విగ్రహం ముందు కూర్చోవటం. తనకి వచ్చిన కనకధారా స్తవం. మహాలక్ష్మి అష్టకం చదువుకుంటూ కూర్చోవటం! అవధాని, శాస్త్రి వూరిలో పెద్ద మనుషుల్ని కలిసి దేవి పూజలకు ఏర్పాట్లు చేసారు. చింతా వెంకటలక్ష్మీనరసింహ రాయుడుగారు తమ తోటలో దేవి విగ్రహం దొరికిందన్న వార్త విన్నారు. సావిత్రి వంటి మీదకు త్రిపురసుందరీ దేవి ఆవహించిందనీ ఆ పిల్లే పూజాదికాలు నిర్వర్తించుతూందనీ తెలుసుకున్నారు. చూడటానికి కారులో వచ్చేరు. వూరి మొగలోనే ఆయన చుట్టూ జనం మూగారు. ఆయన కారు దిగినదుస్తూంటే ఊరులో యావన్మందీ ఆయన చుట్టూ గుమిగూడారు.

"అయ్యా! భాగ్యమంటే తమదేనండి! అనాలోచితంగా నయినా ఆ పేదవాళ్లకి ఆశ్రయం ఇచ్చేరు. ఆ నిలయం ఇప్పుడు దేవాలయం అయిపోతుంది! మీ పేరు చిరస్థాయిగా ఈ కలియుగంలో నిలబడి పోతుంది. మీరదృష్టవంతులు." అంటూ ఆయన కాళ్లు కడిగి ఆనీళ్లు నెత్తిమీదకు జల్లుకున్నాడు. ఆయన


ఆయన కాళ్లు గజ గజ వణికేయి, సావిత్రి భక్తి ధ్యానంలో వున్నది. నిర్నిమేషంగా దేవి విగ్రహం వేపే ఆమె చూపు ఎక్కుపెట్టివుంది. తాను కామించిన పాలరాతి బొమ్మ కాదు ఆమె! ఆవే చారెడేసి కళ్లల్లో ఏదో నిగూఢత. అవే చూపులు మనుష్యుల్ని పట్టించుకోనటం లేదు. కానరాని వింతలేవో కనపడుతున్నట్లుగా చూస్తుంది. చిరునవ్వు నవ్వుతుంది. అది మగవాళ్లని కవ్వించే మన్మథ బాణంలాంటి చిరునవ్వు కాదు! జనంలోని మూర్ఖతని అపహసించే చిరునవ్వు! అప్రయత్నంగా నృసింహరాయుడు గారు రెండు చేతులూ జోడించారు! కడుపులో ఏదో పెద్ద బాధ సుడులు తిరిగింది.

జనం దారి ఇచ్చారు. అవధాని శాస్త్రి ఆయనని ఇంటిలోకి తీసుకు వెళ్లి మంచం మీద పడుకోబెట్టారు. ఉపచారాలు చేసేరు, అదే పనిగా వాంతులూ విరోచనాలూ పట్టుకున్నాయి. సావిత్రి మంత్రించి ఇచ్చిన మరియాలు నేతిలో వేయించి వేడి వేడి అన్నంలో పొడివి రెండు ముద్దలు తినిపించారు. సాయంకాలనికి తగ్గిపోయేయి. సావిత్రి పాదాలకు సాష్టాంగపడ్డాడు. ఆయన కళ్లంబడి నీళ్లు ఊరాయి.

శ్రీరామ దీక్షితులు తపస్సు, వేద వేదాంగాల మీద అతని నమ్మకము, అతని జీవితం, ఏడడి దుడుకులలోను కానక్కర్లేకుండా గడిచిపోతూంది. కాని శ్రీదేవికి?

## 11

"సావిత్రి! నిన్ను ఆ దేవి కరుణించి ఆవహించింది కనుకనే ఆ మూర్ఖపు సింహరాయుడు చేతిలోంచి బయటపడ్డావు. నిన్ను నీవు రక్షించుకోగలగావు. చిన్ననాడే నీ చారెడు కళ్ళల్లోని మెరుపు నన్ను భయపెట్టేది. సావిత్రి!" అన్నాడు. నారాయణ.




"నన్ను ఏదేవి ఆవహించలేదు. నారాయణా. నేను మా పెద్దన్నయ్యా కలిసి ఆలోచించుకుని ఈ పథకం వేసాము. గాలి బుడగలాంటిది ఈ ఆధ్యాత్మిక జీవితం. ఎప్పుడు టప్ మని పేలిపోతుందో అప్పుడు జనం మమ్మల్ని నడి వీధిలోనికి లాగుతారు."

"మరి ఆ విగ్రహం ఎల్లా దొరికింది! అక్కడ విగ్రహం వున్నట్లు నీకేలా తెలిసింది? అదేచోటులో నీవు ఒక్కర్తివీ వారం రోజుల పాటు ఎల్లా కూర్చున్నావు?"

"ఆగాగుఒక్కొక్కప్రశ్నకు ఒక్కొక్కజవాబు. ఆవిగ్రహం మాకున్న ఒకే ఒక ఇత్తడి బిందె ఇచ్చి, బతిమాలుకుని శ్రీకాళహస్తిలో ఆ విగ్రహంపోయించి తెచ్చాడు మా అన్నయ్యా! ఒక రాత్రి వేళ మా ఇద్దరన్నయ్యలు కలిసి జువ్విచెట్టు క్రింద పెద్ద గొయ్యి తీసి అందులో ఆ విగ్రహాన్ని పాతి పెట్టారు. వారం రోజులు నేను రాత్రి పదకొండు గంటల దాక కూర్చునే దాని . రాత్రిళ్లు మాచిన్నన్నయ్య సాయం వాచ్చేవాడు. ఇంటికి వెళ్లి పడుక్కొని వేకువనే తిరిగి వచ్చి అక్కడనే కూర్చునే దానినీ." అంది సావిత్రి,

నీయొక్క త్యాగంవల్ల మీ ఇంట్లో నాలుగు సంసారాలు చల్లగా సాగు తున్నాయి. వాళ్ళ తృప్తిలోనే నీ జీవిత కాంతి వుంది, మోహాగ్ని శాశ్వతంకాదు. జీవితానికి స్థిరత్వం ఇచ్చేది ప్రశాంత ఏకాగ్రత మాత్రమే. సావిత్రి.

"సావిత్రి నివ్వు దేవతావి. నిన్ను నేను మనస్ఫూర్తిగా ఆశీర్వదించు తున్నాను. నాకా అర్హతని నీవే కలిగించావు, నీవు నించున్న చోటు చాలా పవిత్ర మయింది. నీవు మాకు కులదేవతవి!" అన్నాడు. సావిత్రి గొంతు మూగబోయింది. నారాయణకి తన మీదవున్న భక్తికి.

సావిత్రి! నీవు దేవిని కాను, కాలేను. అన్నావు. కాని నాకు మటుకు దేవివే. నా కళ్ళకు నీ వెప్పుడూ కనబడు తూనే వుంటావు. నక్షత్రంలా." అన్నాడు నారాయణ. సావిత్రి నిర్వేదంగా నరుగుడు చెట్లల్లోకి నడిచి వెళ్ళి పోయింది.

"శ్యామల శారదమ్మ చాలా రోజులు రంగాపురం విశేషాలు చెప్పుకునేవారు. సంవత్సరం గడిచింది, రెండో సంవత్సరానికి ఎవ్వరూ ఊహించనట్లుగా శ్యామల నెలతప్పింది, నారాయణ, శ్యామల, శారదమ్మల ఆనందానికి అవధులు లేవు. పది నెలలూ నిండి శ్యామల కవల పిల్లలని కన్నది.

సావిత్రి మటుకు మండపంలోనికి రావటం లేదుట. వెనుక వెంపు మేడలోనే వుంటూన్నదిట, ఎవ్వరు చూడటానికి వెళ్ళినా మాట్లాడుట లేదుట, తల్లితండ్రులు కూడా సావిత్రి వుంటున్న మేడలోనే వుంటున్నారాట. అవధాని, శాస్త్రి సంసా

రాలు మేడ క్రింద ఇంటిలోవుంటున్నారు. వివరాలన్ని కోటేశ్వర రావు చెప్పాడు.

"దేవి ఎందుకు ఇవతలకి రావటం లేదు," అన్నాడు. నారాయణ ఆదుర్దాగా,

"ఏమో! అప్పుడే రెండు సంవత్సరాలనించి ఆమె మంటపంలోకి రావటం మానుకుంది. అవధాని శాస్త్రి అంటాం ఎక్కువ కాలం. ఆమె మౌన మందిరంలోనే వుంటూంది, మూగ సమాధి అవుతుందేమో మరీ." నారాయణ మనస్సు కరేల్ మంది బాధతో.

"ఎవ్వరూ చూడకూడదా." అన్నాడు నారాయణ. ఇంత వరకూ వాళ్ళింటికి వెళ్ళి ఆవిడను చూసిన వాళ్ళేలేరు. అందరకూ భయమే."

"అమ్మ మరి ఇంత దూరం ఎల్లానూ వొచ్చేమూ దేవుళ్ళమ్మగారికయినా పిల్లల్ని చూపెట్టకూడదా!" అన్నాడు నారాయణ

"నాకు దేవిగారికి చూపించాలని వుంది." అంది శ్యామల. సాయంకాలం దేవి మేడలోకి వెళ్లారు బాలత్రిపురలు వీళ్ళని ఆనవాలు కట్టలేదు.

"అమ్మగారిని దర్శించుకుందామని వొచ్చేము" అన్నారు శారదమ్మ, శ్యామల.

"అమ్మగారు అక్కడే కనిపెట్టుకుని వుంటున్నారు." బాల త్రిపుర.

"శారదమ్మ వచ్చిందని చెప్పుతల్లి. అమ్మగారికి నామీద చాల దయ." అన్నది. శారదమ్మ త్రిపుర మేడ మీదకి వెళ్ళింది దేవుళ్ళమ్మ వాళ్ళని పైకి తీసుకురమ్మంది, శారదమ్మ శ్యామల పసి బిడ్డలని తీసుకుని వెళ్లారు

"రా. శారదమ్మ. రారో. బాగున్నావా." అంటూ సాదరంగా పలకరించింది. దేవుళ్ళమ్మ.




ఈ కొత్త అడల్ట్ ఎడ్యుకేషన్‌లో ఇలాటి గమ్మత్తు వరసలు కలుస్తాయ్ మరి!

"బాగున్నాము తల్లీ, మీ ఆశీర్వాదంవల్ల. మనుమలు ... గారు. దేవికి చూపించుదామని తీసుకు వచ్చేము." అన్నది. శారదమ్మ దేవుళ్ళమ్మ కళ్ళ నీళ్ల పెట్టుకుంది.

"శారదమ్మ. సావిత్రి మనలో లేదు. మిమ్మల్ని చూసి గుర్తు పట్టగలస్థితిలో లేదు," అంది.

శ్యామల గది గుమ్మంలో నిలబడింది. భయం చూస్తూనూ.

"ఎవరు మీరు? ఎందుకు వచ్చారు! పొండి పొండి నేను దేవిని కాను. అంటె ఎవ్వరూ నమ్మరేం! పొండి! ఇక్కడ దేవుడు లేడు దయ్యం లేదు నామాట నమ్మండి! మనమే దేవుళ్ళం! మనలో నేదయ్యలు రాక్షసులు వున్నారు. పొండి, ఇక్కడకు రాకండి! నేను దేవిని కాను. నాలో మహిమ లేదు. వెళ్ళండి! వేధించకండి!" అంది విసుగుగా సావిత్రి,


"వారం రోజులుగా చూస్తున్నాను. ఎందుకు నారాయణా! ఇక్కడికి వస్తున్నావు? చీకటిలో రాత్రిలో ఎందుకు వొస్తున్నావు?"

"నీకేమయిందో తెలుసు కోవాలని! నీవు పూజలు ఎందుకు చేయటం లేదో తెలుసు కోవాలని!"

"తెలుసుకుని ఏమి ప్రయోజనం! నాకేమన్న సాయపడ గలవా! ఏ విధంగా సాయపడ గలవు?" అంది సావిత్రి.

"నిజమే! నీకూ నాకూ చాలా భేదం వుంది సావిత్రి!" ఒప్పుకున్నాడు.

"నారాయణా! నీకు నామీద వాత్సల్యము వుంది. కాని సాయపడగలమను ధైర్యము లేదు. పిరికివాళ్ళకి ప్రేమ వుండ కూడదు. నీలాంటి పిరికి వాడికి మనస్సుఇచ్చి నేను చాల నష్ట పోయేను. భగవంతుని స్మరించుకుందుకుకూడా ఓపిక లేనంతగా అలసిపోయేను. నారాయణా. నన్ను గురించి ఆలోచించకు. తల్లి తండ్రి అన్నలు చెల్లాయిళ్ల ఎవ్వరూ నన్ను గురించి ఆలోచించటం లేదు. నీకెందుకు నారాయణా ఆలోచన. ఆలోచనలు



వద్దు. ఆలోచనల వల్ల మనస్సు బలహీనమవుతుంది. పిల్లాజెల్లా కలిగారు. తల్లిని బ్రతికించుకున్నావు. నీ ధ్యేయం నీకు నెరవేరింది. నన్ను చూడాలనుకున్నావు, చూడగలిగావు." అంది సావిత్రి.

"సావిత్రి. నీవన్నట్లు నేను పిరికివాడినే కావచ్చును. పిరికివాళ్ళకి సానుభూతి చూపగల ఔదార్యం వుండకూడదా. చెప్పు." అన్నాడు సావిత్రి చాలా చిక్కిపోయింది. పొడుగ్గా వుంది. అసలే పెద్దవయిన కళ్లు ఇంకా విశాలంగా వున్నాయి. జుట్టుదువ్వి ఎన్ని రోజులయిందో అట్టలట్టలుగా వుంది. ఒక పూట పాలుమటుకు త్రాగుతుంది విన్నాడు. "శరీరం" మీద ఇంత నిర్మమకారం ఎలా కలిగిందో.

"తిండీ తిప్పలు మానుకున్నావుట." అన్నాడు ప్రేమగా.

"ఎందుకి శరీరం పోషించుకోవటం. నీ సానుభూతి నాకెందుకు? పనికిమాలిన సానుభూతి ఎందుకు నారాయణా. జీవితంలో చాలా దూరం ప్రయాణించాను. ఈ జీవనయానం నాకు విసుగు పుట్టింది. ఆత్మహత్య మహాపాపం అన్నారు. ఆత్మత్యాగం ఉన్నతమయినదే. ఒక్కసారి యెందులోనైనా దూకి ప్రాణం తీసుకోగల ధైర్యం నాకు లేదు. అందుచేతనే నిరాహారంతో శరీర ధర్మాన్ని కొంచెం కొంచెం నీరసపెడుతున్నాను." అంది సావిత్రి.

"నీవు చాలా ఉన్నతురాలివి సావిత్రి. చిన్నప్పట్నించీ యెవరిలో లేని ప్రత్యేకత నీలో గమనించాను. నీ మనోబలం గొప్పది. నీ పుట్టుక గొప్పది. పవిత్రమయినది. నీ నిరామయ స్థితికి కారణభూతుడను కావటం నా పరంగా శాపమయినా నీ వరకు అది వరమే అయింది. నా బలహీనత పిరికితనం నీ పవిత్రతని కాపాడాయి. శరీరధర్మాన్ని మనోబలం జయించింది. నైతిక విలువకి ఎప్పుడూ ఉన్నతమయిన స్థానంఉంది. సావిత్రి నిన్ను చూసేను. నీతో మాట్లాడెను. ఈజన్మకి సరిపడ ఆధ్యాత్మిక తృప్తిని సంపాదించుకున్నాను. సావిత్రి చిన్ననాటి నించీ యెందువలనో నీకు సాయపడాలన్న ప్రేమ వుండేది నాకు. ఆది ఎలా విశదపరచాలో తెలియక పెళ్ళి చేసుకుంటే సరిపోతుంది. అనుకునేవాణ్ని. నన్ను ఈమాత్రం నైతికంగా నిలబెట్టింది మా అమ్మ. ఆమే లేకపోతే నేను క్షుద్రమయిన హేయమయిన పనులు చేసి సంఘంలో ఒక నేరస్థుడిగా నిలబడివుంటే వాడిని. వొక తల్లివి నీవు. వొక తల్లి మాఅమ్మ. ఇద్దరూ నాకు ఆరాధ్య దైవాలు." అంటూనే వస్తాను సావిత్రి"

"వస్తావా సావిత్రి!" లేచాడు.

"నారాయణా! మళ్లీరానవసరం లేదు. నీకు అంతా తృప్తిగా వున్నది కదా! కోరిక లేమన్న వుంటేనే దేవి నిలయంకు రావాలి భక్తులు. ఏ కోరిక లేనివాళ్లు రానక్కర లేదు. ఇక నీవు వచ్చినా నీ కోసం ఎవ్వరూ ఎదురు చూడరు ఇక్కడ." అంది సావిత్రి. నారాయణ రెండు చేతులు జోడించాడు.

"నీవు సుఖంగా వుండు నారాయణా." అంది. నారాయణ ఆవేదన కన్నీళ్లతో నిండిన కళ్లతో చూసి

"వస్తాను. సావిత్రి నీవు వద్దన్న వస్తాను రాకుండా వుండలేను." అన్నాడు.

"నేను దేవిని కాను, అని గ్రహించావు. చాలు నారాయణా. నీవు రాకపోయిన ఫరవాలేదు." అంటూ వడివడిగా వెళ్లిపోయింది. "దేవి" కాని సావిత్రి.


*With best compliments from :*

Phone : 51458

# DAMODER VENKATESH

Wholesale, Retail Stationers & Paper Merchants

5 - 1 - 1068/1, Gowliguda, Adjacent to Fire Station
HYDERABAD - 500 012